అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

గురువారం 19-01-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 18 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

గిల్ ద్వి శతక గర్జన



- హైదరాబాద్ వన్డేలో భారత్ గెలుపు
- సిరీస్‌లో 1-0 ఆధిక్యం

నవతెలంగాణ, హైదరాబాద్ :

ఉప్పల్‌లో ఊచకోత. శుభ్‌మన్ గిల్ (208, 149 బంతుల్లో 19 ఫోర్లు, 9 సిక్స్‌లు) కివీస్ బౌలర్లపై విశ్వరూపం చూపించాడు. పుల్‌షాట్లు, సిక్సర్ల మోతతో ఉప్పల్‌లో చిరస్మరణీయ ఇన్నింగ్స్ నమోదు చేశాడు. 145 బంతుల్లోనే 200 పరుగులు బాదిన గిల్ వన్డే క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కుడిగా ఇషాన్ కిషన్ రికార్డును బద్దలుకొట్టాడు. శుభ్‌మన్ గిల్ ద్వి శతకానికి తోడు హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ (4/46) మెరవటంతో భారత్ 12 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై గెలుపొందింది. 350 పరుగుల ఛేదనలో బ్రాస్‌వెల్ (140) శతకంతో న్యూజిలాండ్ 337 పరుగులు చేసింది.





మోడీ ఇంటికే...

2024లో కేంద్రంలో విపక్షాల ప్రభుత్వం

- బీజేపీది ప్రయివేటైజేషన్.. మాది నేషనలైజేషన్ విధానం
- అధికారంలోకి వస్తే అగ్నిపథ్ రద్దు
- దేశమంతా ఉచిత విద్యుత్, రైతుబంధు, దళితబంధు అమలు చేస్తాం : ఖమ్మం బహిరంగసభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్
- మతతత్వం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకం : విజయన్
- గవర్నర్లను ఆడిస్తున్నది మోడీనే : కేజ్రీవాల్
- ప్రజాస్వామ్యంపై బీజేపీకి విశ్వాసం లేదు : భగవంత్‌సింగ్ మాన్
- బీజేపీని ఓడించడమే అందరి కర్తవ్యం : డి రాజా
- మోడీకి కౌంట్‌డౌన్ షురూ : అఖిలేష్‌యాదవ్

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) తొలి బహిరంగ సభ ఖమ్మంలో అట్టహాసంగా జరిగింది. భారీ సంఖ్యలో ప్రజలు ఈ సభకు హాజరయ్యారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు అధ్యక్షతన జరిగిన సభలో కేరళ, ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పినరయి విజయన్, అరవింద్ కేజ్రీవాల్, భగవంత్‌సింగ్ మాన్, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డీ రాజా ప్రధాన వక్తలుగా మాట్లాడారు. 2024 ఎన్నికల్లో బీజేపీని గద్దె దింపడమే లక్ష్యమని నేతలంతా ప్రకటించారు. 8 ఏండ్ల మోడీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు, విజృంభిస్తున్న మతోన్మాదం, అధికారం కోసం బీజేపీ తొక్కుతున్న అడ్డదారులు సహా పలు అంశాలను ప్రస్తావించారు. మతోన్మాద బీజేపీని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశానికి దశా, దిశా తాము అందిస్తామని స్పష్టం చేశారు.

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో 2024లో పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాని మోడీ ఇంటికే వెళ్తారని భారత రాష్ట్ర సమితి (అధినేత), ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు అన్నారు. వచ్చే ఎన్నికల తర్వాత కేంద్రంలో విపక్షాల ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత ఖమ్మంలో బుధవారం భారీ బహిరంగసభను నిర్వహించారు. ఆ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలొచ్చారు. కేరళ సీఎం పినరయి విజయన్, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా, ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, భగవంత్‌సింగ్ మాన్, యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్, సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు, బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేతలు కె కేశవరావు, నామా నాగేశ్వరరావు, మంత్రులు టి హరీశ్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్, ఇతర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మెన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. 'బీజేపీ చెప్పే నీతి సోషలైజ్ ది లాసెస్.. ప్రయివేటైజ్‌ది ప్రాఫిట్. ఇది దుర్మార్గమైన దోపిడీదారుల ప్రభుత్వం. పెట్టుబడిదారుల కోసమే పనిచేస్తున్నది. బీజేపీది ప్రయివేటైజేషన్... మాది నేషనలైజేషన్ విధానం. మోడీ ఎల్ఐసీని ప్రయివేటుపరం చేస్తా అంటున్నారు. అమ్మేయ్ పర్వాలేదు. 2024 తర్వాత నువ్వు ఇంటికి.. మేం ఢిల్లీకి. గ్యారంటీగా ఎల్ఐసీని ప్రభుత్వరంగంలోకి తిరిగి తీసుకొస్తాం. ఎల్ఐసీకి ...5లో





కార్మికుల్ని ఐక్యం చేద్దాం

మోడీని మార్చాల్సిందే

- వర్గ దృక్పథంతో ప్రభుత్వ విధానాలను చూడాలి : సీఐటీయూ అఖిల భారత 17వ మహాసభలో ట్రేడ్ యూనియన్ల నేతలు

బెంగుళూరు నుంచి అచ్చిన ప్రశాంత్

'దేశంలోని కార్మికుల్ని ఐక్యం చేద్దాం.. కలిసికట్టుగా ముందుకెళ్దాం.. వర్గ దృక్పథంతో ప్రభుత్వ విధానాలపై పోరాడుదాం. కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని మోడీ సర్కారును మార్చుదాం' అని కార్మిక సంఘాల నేతలు ముక్తకంఠంతో చెప్పారు. అలా చేయని పక్షంలో దేశానికే ప్రమాదకరమనీ, కార్మికులు, కర్షకులు, ప్రజలపై దాడులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. కర్నాటక రాజధాని బెంగుళూరులో ప్యాలెస్ గ్రౌండ్‌లోని కామ్రేడ్ రంజనా నిరులా, రఘునాథ్‌సింగ్ వేదికపై సీఐటీయూ అఖిల భారత 17వ మహాసభ బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పలు ట్రేడ్ యూనియన్ల అగ్రనాయకులు తమ సంఘాల తరపున సౌహార్ధ సందేశాలిచ్చారు.

ఇది పరీక్షా సమయం..ఎదురొడ్డి పోరాడాలి : అమర్‌జీత్ కౌర్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి

దేశంలో నేడు కార్మిక సంఘాలకు పెద్ద పరీక్షా సమయం. మోడీ సర్కారు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడాల్సిన ఆవశ్యకత ఉంది. ఈ రోజు ఏం జరుగుతున్నది? రేపు ఏం జరుగబోతున్నది? రానున్న సవాళ్లేంటి? అనే వాటిని బేరీజు వేసుకుంటూ పెట్టుబడిదారీ విధానంపై పోరాడేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొదించుకోవాలి.

దేశంలో జీవించే హక్కును, మాట్లాడే స్వేచ్ఛను మోడీ సర్కారు అణచివేస్తున్నది. జాబులు లేవు. జీతాలు తగ్గాయి. కార్మికవర్గంపై దాడి తీవ్రత పెరిగింది. వాటికి సంబంధించి ఆక్స్‌ఫామ్, తదితర సంస్థల నివేదికలు నిజాలను వెల్లడిస్తున్నాయి. ఇదీ గ్రౌండ్ రియాల్టీ. ఇలాంటి పరిస్థితులుంటే రైతులు బాగున్నారు.. కార్మికులు బాగున్నారు.. దేశం బాగుంది.. అని మోడీ సర్కారు గొప్పలకు పోతున్నది. ఇలాంటి ...10లో



లైంగిక వేధింపులు, చంపుతామని బెదిరింపులు!

డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్‌పై రెజ్లర్ల ఆరోపణ



- జంతర్ మంతర్ వద్ద భజరంగ్, వినేశ్, సాక్షి సహా రెజ్లర్ల ధర్నా

వివరాలు ఆటలుతో..

ఈశాన్య ఎన్నికల నగారా

త్రిపురలో ఫిబ్రవరి 16న పోలింగ్

- మేఘాలయ, నాగాలాండ్‌లో ఫిబ్రవరి 27న పోలింగ్
- మూడు రాష్ట్రాలకు షెడ్యూల్ విడుదల చేసిన ఈసి



న్యూఢిల్లీ : మూడు ఈశాన్య రాష్ట్రాలకు సంబంధించిన ఎన్నికల నగారా మోగింది. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ శాసనసభల ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ బుధవారం ప్రకటించారు. నాగాలాండ్ శాసనసభ పదవీ కాలం మార్చి 12తోనూ, మేఘాలయ అసెంబ్లీ మార్చి 15తోనూ, ...5లో



ఉత్కంఠకు తెరతీసిన ఉప్పల్ వన్డే ధమాకాలో భారత్ 12 పరుగుల తేడాతో గెలుపొందింది. 350 పరుగుల ఛేదనలో బ్రాస్‌వెల్ (140) శతక పోరాటం వృథా అయ్యింది. శుభ్‌మన్ గిల్ (208) ద్వి శతక విశ్వ రూపంతో తొలుత భారత్ 349 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. హైదరాబాద్ వన్డే విజయంతో సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యం సాధించింది. రెండో వన్డే శనివారం రాయ్‌పూర్‌లో జరుగనుంది.

గిల్ 208



- ఉప్పల్‌లో శుభ్‌మన్ ద్వి శతక గర్జన
- తొలి వన్డేలో కివీస్‌పై భారత్ గెలుపు

ఛేదనలో బ్రాస్‌వెల్ శతక పోరాటం వృథా

నవతెలంగాణ-హైదరాబాద్

శుభ్‌మన్ గిల్ (208, 149 బంతుల్లో 19 ఫోర్లు, 9 సిక్స్‌లు) ద్వి శతక గర్జనతో హైదరాబాద్ వన్డేలో న్యూజిలాండ్‌పై భారత్ మెరుపు విజయం సాధించింది. 350 పరుగుల రికార్డు ఛేదనలో బ్రాస్‌వెల్ (140, 78 బంతుల్లో 12 ఫోర్లు, 10 సిక్స్‌లు) శతక పోరాటం కివీస్‌ను ఓటమి నుంచి తప్పించలేదు. 131/6తో ఓటమి ఖాయమైన దశలో శాంట్నర్ (57)తో కలిసి ఏడో వికెట్‌కు 162 పరుగులు జోడించిన బ్రాస్‌వెల్ ఏకపక్ష మ్యాచ్‌ను ఉత్కంఠ స్థాయికి తీసుకెళ్లాడు. థ్రిల్లర్‌లో పైచేయి సాధించిన భారత్ 12 పరుగుల తేడాతో గెలుపొందింది. శుభ్‌మన్ గిల్ ద్వి శతకానికి తోడు రోహిత్ (34), సూర్య (31), పాండ్య (28) రాణించారు. లోకల్ హీరో మహ్మద్ సిరాజ్ (4/46) కెరీర్ ఉత్తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. డబుల్ సెంచరీ బాదిన గిల్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు.

గిల్ గర్జన : టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌ను శుభ్‌మన్ గిల్ (208) ముందుండి నడిపించాడు. పవర్‌ప్లేలో కెప్టెన్ రోహిత్ శర్మ (34)తో, ఆ తర్వాత సూర్యకుమార్ యాదవ్ (31), హార్దిక్ పాండ్య (28) జతగా గిల్ గర్జించాడు. పిచ్ ఫ్లాట్‌గా లేదు, కాస్త టర్న్ లభించింది, ఆగుతూ బ్యాట్ పైకి వస్తుంది. అయినా, గిల్ ఒక్కడే భారత ఇన్నింగ్స్‌ను పరుగులు పెట్టించాడు. ఫుల్ షాట్లతో విజృంభించిన గిల్ ఉప్పల్‌లో స్పెషల్ ఇన్నింగ్స్ నమోదు చేశాడు. భారత బ్యాటర్లలో ఎవరూ 35 పైచిలుకు పరుగులు చేయలేదు. అయినా, భారత్ 349 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఆ భారీ స్కోరు వెనుక ఉన్నది ఒకే ఒక్కడు. మైలురాళ్లు అందుకుంటూ సాగిన గిల్ విధ్వంసం ఆసాంతం కళాత్మకం. తొలి 50 పరుగులను 9 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 52 బంతుల్లో అందుకున్నాడు. మిడిల్ ఓవర్లలో వేగం పెంచిన గిల్ 87 బంతుల్లోనే శతకం పూర్తి చేశాడు. మూడెంకల స్కోరు చేరుకున్నాక గిల్ దూకుడు ఆగలేదు. కివీస్ బౌలర్లను ఊచకోత కోశాడు. 100-150 పరుగుల మార్క్‌ను 35 బంతుల్లో అందుకున్న గిల్.. ద్వి శతకానికి మరో 23 బంతులే తీసుకున్నాడు. లాకీ ఫెర్గుసన్ ఓవర్లో కండ్లుచెదిరే హ్యాట్రిక్ సిక్సర్లు కొట్టిన గిల్ 145 బంతుల్లోనే డబుల్ సెంచరీ కొట్టాడు. డెత్ ఓవర్లలో ఓ వైపు సహచర బ్యాటర్ల సహకారం కొరవడిన తరుణంలో గిల్ టాప్ గేర్‌లో బాదిన సిక్సర్లు అమోఘం. సహచర బ్యాటర్లు తడబడిన వేళ అద్వితీయ ఇన్నింగ్స్‌తో చెలరేగిన గిల్ ఒంటిచేత్తో భారత్‌కు భారీ స్కోరు అందించాడు. విరాట్ కోహ్లి (8), ఇషాన్ కిషన్ (5), వాషింగ్టన్ సుందర్ (12) నిరాశపరిచారు. సూర్యకుమార్ (31), హార్దిక్ పాండ్య (28)లు గిల్‌తో కలిసి కీలక భాగస్వామ్యాలు నిర్మించారు.

బ్రాస్‌వెల్ పోరాటం వృథా : 349 పరుగుల ఛేదనలో న్యూజిలాండ్ వేట చప్పగా మొదలైంది. భారత బౌలర్లు వరుస వికెట్లతో బ్రేక్ సాధించారు. కాన్వే (10), నికోల్స్ (18), డార్లీ (9), ఫిలిప్స్ (11), అలెన్ (40), లేథమ్ (24) పెవిలియన్‌కు త్వరగా చేరుకున్నారు. 131/6తో భారత్ గెలుపు లాంఛనంగా కనిపించింది. ఈ దశలో మొదలైంది బ్రాస్‌వెల్ (00), శాంట్నర్ (57) పోరాటం. ఎదురుదాడికి దిగిన జోడీ ఎడాపెడా బౌండరీలు బాదింది. బ్రాస్‌వెల్ 11 ఫోర్లు, ఆరు సిక్సర్లతో 57 బంతుల్లోనే శతకం సాధించగా, శాంట్నర్ ఏడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 38 బంతుల్లోనే అర్ధ సెంచరీ అందుకున్నాడు. ఏడో వికెట్‌కు 162 పరుగులు జోడించి కివీస్‌ను రేసులోకి తీసుకొచ్చారు. హైదరాబాదీ పేసర్ సిరాజ్ వరుసగా శాంట్నర్, సిప్లే (0) వికెట్లతో కివీస్‌ను దెబ్బకొట్టాడు. కానీ ఓ ఎండ్‌లో బ్రాస్‌వెల్ దూకుడు ఆగలేదు. 12 బంతుల్లో 24 పరుగులు చేయాల్సిన దశలో పాండ్య ఆరు బంతుల్లో 4 పరుగులిచ్చి ఓ వికెట్ తీశాడు. 6 బంతుల్లో 20 పరుగులు అవసరం కాగా తొలి బంతిని సిక్సర్‌గా మలిచి బ్రాస్‌వెల్ ఉత్కంఠకు తెరతీశాడు. కానీ యార్కర్‌తో బ్రాస్‌వెల్‌ను బోల్తాకొట్టించిన ఠాకూర్.. భారత్‌కు 12 పరుగుల తేడాతో విజయాన్ని అందించాడు.



> **1** వన్డే క్రికెట్‌లో ద్వి శతకం బాదిన యువ క్రికెటర్‌గా నిలిచాడు శుభ్‌మన్ గిల్. 24 ఏండ్ల ఇషాన్ కిషన్ ద్వి శతక రికార్డును 23 ఏండ్ల గిల్ తిరగరాశాడు.

> **1** వన్డేల్లో వేగంగా 1000 పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు గిల్. కోహ్లి, ధావన్ (24 ఇన్నింగ్స్‌లు) సంయుక్తంగా అగ్రస్థానంలో కొనసాగగా 19వ ఇన్నింగ్స్‌లోనే వెయ్యి బాదేసి గిల్ అగ్రస్థానంలోకి వచ్చాడు.

స్కోరు వివరాలు :

భారత్ ఇన్నింగ్స్ : రోహిత్ (సి) డార్లీ (బి) టిక్‌నర్ 34, గిల్ (సి) ఫిలిప్స్ (బి) సిప్లే 208, కోహ్లి (బి) శాంట్నర్ 8, కిషన్ (సి) లేథమ్ (బి) ఫెర్గుసన్ 5, సూర్య (సి) శాంట్నర్ (బి) డార్లీ 31, పాండ్య (బి) డార్లీ 28, వాషింగ్టన్ (ఎల్బీ) సిప్లే 12, ఠాకూర్ (రనౌట్) 3, కుల్దీప్ నాటౌట్ 5, షమి నాటౌట్ 2, ఎక్స్‌ట్రాలు : 13, **మొత్తం : (50 ఓవర్లలో 8 వికెట్లకు) 349.**

వికెట్ల పతనం : 1-60, 2-88, 3-110, 4-175, 5-249, 6-292, 7-302, 8-345.

బౌలింగ్ : సిప్లే 9-0-74-2, ఫెర్గుసన్ 10-0-77-1, టిక్‌నర్ 10-0-69-1, శాంట్నర్ 10-0-56-1, బ్రాస్‌వెల్ 6-0-43-0, డార్లీ మిచెల్ 5-0-30-2.

న్యూజిలాండ్ ఇన్నింగ్స్ : అలెన్ (సి) షాబాజ్ (బి) ఠాకూర్ 40, కాన్వే (సి) కుల్దీప్ (బి) సిరాజ్ 10, నికోల్స్ (బి) కుల్దీప్ 18, డార్లీ (ఎల్బీ) కుల్దీప్ 9, లేథమ్ (సి) సుందర్ (బి) సిరాజ్ 24, ఫిలిప్స్ (బి) షమి 11, బ్రాస్‌వెల్ (ఎల్బీ) ఠాకూర్ 140, శాంట్నర్ (సి) సూర్య (బి) సిరాజ్ 57, సిప్లే (బి) సిరాజ్ 0, ఫెర్గుసన్ (సి) గిల్ (బి) పాండ్య 8, టిక్‌నర్ నాటౌట్ 1, ఎక్స్‌ట్రాలు : 19, **మొత్తం : (49.2 ఓవర్లలో ఆలౌట్) 337.**

వికెట్ల పతనం : 1-28, 2-70, 3-78, 4-89, 5-110, 6-131, 7-293, 8-294, 9-328, 10-337.

బౌలింగ్ : షమి 10-1-69-1, సిరాజ్ 10-0-46-4, పాండ్య 7-0-70-1, కుల్దీప్ 8-1-43-2, ఠాకూర్ 7.2-0-54-2, సుందర్ 7-0-50-0.

లైంగిక వేధింపులు, చంపుతామని బెదిరింపులు!

- డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్‌పై రెజ్లర్ల ఆరోపణ
- జంతర్ మంతర్ వద్ద భజరంగ్, వినేశ్, సాక్షి సహా రెజ్లర్ల ధర్నా

నవతెలంగాణ-న్యూఢిల్లీ



న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నాకు దిగిన భారత స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫోగట్, సాక్షి మాలిక్, అన్షు మాలిక్, బజరంగ్ పూనియా సహా ఇతర రెజ్లింగ్ క్రీడాకారులు

'టాటా స్పోర్ట్స్ నుంచి వస్తున్న నిధులు క్రీడాకారులకు చేరటం లేదు. ఫెడరేషన్ విధానాలపై ప్రశ్నిస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారు. మహిళా రెజ్లర్లను శిక్షణ శిబిరంలో లైంగికంగా వేధింపులకు గురి చేస్తున్నారు. ఫెడరేషన్ అధ్యక్షుడే స్వయంగా రెజ్లర్లను పరుషంగా దూషిస్తున్నాడు. ఈ విషయంపై గతంలో ప్రధాని మోడికి ఫిర్యాదు చేసినా పరిస్థితిలో ఎటువంటి మార్పు రాలేదు'.. భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) తీరు పట్ల ఇదీ భారత రెజ్లర్ల ఆవేదన. రెజ్లర్లను ఇబ్బందులకు గురిచేస్తూ, ఇష్టారాజ్యంగా ప్రయివేటు స్పాన్సర్‌షిప్ నిధులను వాడుకుంటున్న భారత రెజ్లింగ్ సమాఖ్య పాలకవర్గంపై రెజ్లర్లు గళమెత్తారు. ప్రస్తుత అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ పదవీ నుంచి తప్పుకునే వరకు దీక్షకు కూర్చుంటామని హెచ్చరించారు. భారత స్టార్ రెజ్లర్లు బజరంగ్ పూనియా, సాక్షి మాలిక్, వినేశ్ ఫోగట్, అన్షు మాలిక్ సహా పలువురు రెజ్లర్లు బుధవారం జంతర్ మంతర్ వద్ద ధర్నాకు దిగారు.

అధ్యక్షుడి బూతు పురాణం : ' ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ రెజ్లర్లను దూషిస్తున్నాడు. ఆటగాళ్లకు ఆత్మ గౌరవం అవసరం. టాటా స్పోర్ట్స్ నుంచి వస్తున్న స్పాన్సర్‌షిప్ నిధులు రెజ్లర్లకు చేరటం లేదు. ప్రయివేటు స్పాన్సర్లు సైతం ఫెడరేషన్ ద్వారానే రూల్ పెట్టారు. యువ రెజ్లర్లు స్పాన్సర్‌షిప్ కోసం ఎక్కడికెళ్లాలని అడుగుతున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వెంటనే క్రమశిక్షణ చర్యల పేరుతో నిషేధం విధిస్తున్నారు. ఏకంగా చంపేస్తామని బెదిరింపులు రావటంతో అప్పట్నుంచి ఎవరినీ సమస్యల పట్ల సంప్రదించటం లేదు. టోక్యో ఒలింపిక్స్ అనంతరం ప్రధాని నరెంద్ర మోదితో ఈ విషయంపై ఫిర్యాదు చేశాను. ఆ తర్వాత అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ నాతో మాట్లాడేందుకు నిరాకరించాడు. అధ్యక్షుడు నేరుగా బెదిరించకపోయినా, అతడి అనుచరులు ఆ పని చేస్తున్నారు. రెజ్లింగ్ సమాఖ్యలో, పనితీరులో స్పష్టమైన మార్పు కోసం ఈ ధర్నాకు దిగుతున్నామని' అని స్టార్ రెజ్లర్ బజరంగ్ పూనియా పేర్కొన్నాడు. ప్రభుత్వ ఉద్యోగిగా కొనసాగుతున్న వినోద్ తోమర్ రూ 20-30 కోట్ల ఆస్తిని కూడబెట్టాడు. అందుకు కారణంగా ఆటగాళ్లకు చెందాల్సిన డబ్బును సొంత ఖాతాలోకి వేసుకోవటమేనని పూనియా ఆరోపించాడు.

లైంగికంగా వేధించాడు : ప్రపంచ చాంపియన్‌షిప్స్ అంటే ఫెడరేషన్ పెద్దలకు జాతీయ చాంపియన్‌షిప్స్ మాదిరి కనిపిస్తాయి. ట్రయల్స్‌లో పోటీపడే నేను కామన్‌వెల్త్ క్రీడలకు వెళ్లాను. వరల్డ్ చాంపియన్‌షిప్‌కు ముందు ట్రయల్స్ నుంచి మినహాయించాలని కోరాను. కానీ ఫెడరేషన్ పెద్దలు వినలేదు, పైగా ట్రయల్స్‌లో పోటీపడేందుకు భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. దీంతో నేను గాయానికి గురయ్యాను. గాయం గురించి ఫెడరేషన్ తరవున ఎవరూ నన్ను సంప్రదించలేదు. ఫెడరేషన్ బాధ్యతగా వ్యవహరిస్తే వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో పసిడి పతకం సాధించేందుకు అవకాశం ఉండేది. నేషనల్స్‌లో పోటీపడకపోతే, వరల్డ్ చాంపియన్‌షిప్స్‌కు పంపమని చెప్పారు. నన్ను ఓ చెల్లని రూపాయిగా అభివర్ణించారు. రెజ్లర్లకు ఎటువంటి హాని జరిగినా అది పూర్తిగా ఫెడరేషన్ బాధ్యత' అని వినేశ్ ఫోగట్ తెలిపింది. ' శిక్షణ శిబిరంలో ఉన్న కోచ్‌లు మహిళా రెజ్లర్లను, మహిళా కోచ్‌లను లైంగిక వేధింపులకు గురి చేస్తారు. రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ స్వయంగా ఎంతోమంది మహిళా రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురి చేశాడు. లైంగిక వేధింపులకు గురైన ఎంతో మంది రెజ్లర్లు నాతో ఆ బాధను పంచుకున్నారు. ఆ విషయలు అన్నీ నాకు తెలుసు. లైంగిక వేధింపులను బహిరంగ పరిచాను, రేపటికి నేను సజీవంగా ఉంటానో లేదో తెలియదు!' అని వినేశ్ ఫోగట్ భావోద్వేగానికి లోనైంది.

ఎవరికీ ఆటపై అవగాహన లేదు : రెజ్లింగ్ ఫెడరేషన్‌లో ఉన్న పాలక వర్గంలో ఎవరికీ ఆటపై అవగాహన లేదని స్టార్ రెజ్లర్ సాక్షి మాలిక్ ఆరోపించారు. 'నిషేధం విధిస్తే రెజ్లర్లు ఏ టోర్నీలో పాల్గొనేందుకు వెళ్లలేరు. ఫెడరేషన్‌లో ఉన్న వారికి ఎవరీ ఆటపై అవగాహన లేదు. ఒలింపిక్స్ అనంతరం నేను జాతీయ చాంపియన్‌షిప్స్‌లో పోటీపడ్డాను. నేషనల్ క్యాంప్‌లో మా పేర్లను చేర్చరు. ఫెడరేషన్ అధికారులతో పోరాటం తర్వాతే మా పేర్లను శిక్షణ శిబిరం జాబితాలో చేర్చుతారు. నీరజ్ చోప్రా, పి.వి సింధులకు ఇటువంటి పరిస్థితి ఉందా?' అని సాక్షి మాలిక్ ఆవేదన వ్యక్తం చేసింది.

ఎవరీ బ్రిజ్ భూషణ్? : కామన్‌వెల్త్ క్రీడలు మొదలుకుని ఒలింపిక్స్ వరకు భారత్‌కు పతకాలు తీసుకొచ్చే క్రీడాంశం రెజ్లింగ్. భారత రెజ్లింగ్ సమాఖ్య పగ్గాలు దశాబ్దకాలంగా భారతీయ జనతా పార్టీ (బిజెపి) నాయకుడు, లోక్‌సభ సభ్యుడు (ఉత్తరప్రదేశ్‌లోని కైసర్‌గంజ్ నియోజక వర్గం) బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ చేతుల్లో ఉన్నాయి. మూడు దఫాలుగా భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్ష పదవి దక్కించుకున్న బ్రిజ్‌భూషణ్.. ఆటగాళ్లకు నేరుగా ప్రయోజనాలు అందిస్తున్న టాప్ ప్రోగ్రామ్ (టార్గెట్ ఒలింపిక్ పోడియం), శాయ్ యంత్రాంగంపై సైతం విరుచుకుపడ్డాడు. బ్రిజ్‌భూషణ్ వ్యవహార శైలిపై నేరుగా ప్రధానికి ఫిర్యాదు చేసినా పరిస్థితిలో మార్పు రాలేదు. రెజ్లర్లను లైంగికంగా, మానసికంగా వేధిస్తున్న బ్రిజ్‌భూషణ్‌పై కేంద్ర ప్రభుత్వం, క్రీడా మంత్రిత్వ శాఖ ఎటువంటి నిర్ణయం తీసుకుంటాయో చూడాలి.



భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్

నవచిత్రం

డబ్బు, గౌరవాన్ని తెచ్చిన సినిమా



వంశీ పైడిపల్లి

విజయ్ నటించిన 'వారసుడు' ఈనెల 14న తెలుగులో విడుదలైంది. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, పివిపి సినిమా పతాకాలపై దిల్ రాజు, శిరీష్, పరమ్ వి పొట్లూరి, పెరల్ వి పొట్లూరి నిర్మించారు.

ఈ సినిమా గురించి దర్శకుడు వంశీ పైడిపల్లి మాట్లాడుతూ, 'ఈ చిత్రం త్వరలోనే 'మాస్టర్'ని మించి తెలుగు రాష్ట్రాల్లో విజయ్‌కి అతిపెద్ద హిట్‌గా నిలవబోతుంది. నేను తమిళంలో తీసిన మొదటి సినిమానే పెద్ద హిట్ అయింది. మా నిర్మాత దిల్ రాజుకి ఈ సినిమా డబ్బుతో పాటు గౌరవం తెచ్చి పెట్టింది. తెలుగు, తమిళం.. భాష ఏదైనా ఇందులోని ఎమోషన్స్ అందరికీ బాగా కనెక్ట్ అవుతున్నాయి. ఈ సినిమాలో తండ్రీకొడుకుల సెంటిమెంట్‌తో టచ్ చేశారంటూ ప్రతి రోజూ నాకు కాల్స్ వస్తున్నాయి. మా నాన్నగారు కూడా నన్ను హత్తుకుని భావోద్వేగానికి గురయ్యారు. ఈ సినిమా మౌత్ టాక్ సూపర్బ్. మనవళ్ళు తాతయ్యలతో సహా తమ కుటుంబ సభ్యులకు ఈ చిత్రాన్ని చూడమని చెప్తున్నారు. హిందీలో కూడా మా సినిమాకి ఆదరణ రోజురోజుకూ పెరుగుతోంది. తమిళంలో మా సినిమా రిపీట్ ఆడియన్స్‌తో దూసుకుపోతోంది. ఇదొక బెంచ్ మార్క్ సెట్ చేయబోతోంది. తమిళంలో చాలా కాలం తర్వాత విజయ్ చేసిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది' అని చెప్పారు.

తప్పు చేస్తే ఊరుకునేది లేదు



సి.కళ్యాణ్

తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి తీసుకున్న నిర్ణయాలను అధ్యక్షుడు సి.కళ్యాణ్ బుధవారం ఎఫ్.ఎన్.సి.సి.లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు.

గత కొద్దిరోజులుగా తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలిపై వస్తున్న అనేక ఆరోపణలకు సమాధానంగా సి.కళ్యాణ్ మాట్లాడుతూ, "ఆర్గనైజేషన్‌కి ఎవరు చెడ్డ పేరు తెచ్చినా ఊరుకోము. అలాంటి వారిపై కఠినమైన నిర్ణయాలు తీసుకున్నాం. అందులో ప్రొడ్యూసర్ కె.సురేష్ కుమార్‌ని మూడేళ్ళ సస్పెండ్ చేశాం. అలాగే యలమంచి రవికుమార్‌ని ఈరోజు నుంచి మా సంస్థ నుంచి శాశ్వతంగా బహిష్కరిస్తున్నాం. ఈ సంస్థ ఒక్కటే.. దీనిని కాపాడుకునే బాధ్యత అందరిపై ఉంది. ఫిబ్రవరి 19న తెలుగు చలన చిత్ర మండలి ఎన్నికలను నిర్వహిస్తున్నాం. దీనికోసం ఫిబ్రవరి 1 నుంచి 6వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. కె. దుర్గా ప్రసాద్ ఎన్నికల అధికారిగా కొనసాగుతారు. మా కౌన్సిల్‌లో ప్రస్తుతం 9 కోట్ల ఫండ్ ఉంది. అలాగే మాకు తిరుపతిలో ఒక బిల్డింగ్ ఉంది. మూవీ టవర్స్‌లో రెండు కోట్ల 40 లక్షలు పెట్టుబడి పెట్టాం. ఇప్పుడు అది 10 కోట్లకు చేరింది. డిసెంబర్ 31వ తేదీ వరకు అకౌంట్స్ అన్ని ఈసీలో పాస్ అయినవే. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా సినీ పరిశ్రమకు ఒరిగేదేమీ లేదు. గతంలో అందాల్సిన సబ్సిడీలే ఇంకా రాలేదు. పైగా గతంలో ఇచ్చిన నంది, ఇక్కడ సింహ అవార్డుల గురించి ఇద్దరు ముఖ్యమంత్రులతో మాట్లాడి మా సినిమారంగంపై రాజకీయరంగు పులమకండి అని ప్రాధేయపడతాం' అని తెలిపారు.

సరికొత్త అనుభూతినిస్తుంది



అర్జున్ దాస్

సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి నిర్మిస్తున్న ఫీల్ గుడ్ రూరల్ డ్రామా 'బుట్ట బొమ్మ'. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలు.

అనిక సురేంద్రన్, సూర్య వశిష్ఠ, అర్జున్ దాస్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రంతో శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈనెల 26న భారీస్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో నటుడు అర్జున్ దాస్ మీడియాతో మాట్లాడుతూ, "ఖైదీ, అంధఘారం, మాస్టర్' సినిమాల నుంచి కెరీర్ ఊపందుకుంది. ముఖ్యంగా లోకేష్ కనగరాజ్ సినిమాలలో భాగం కావడం, అలాగే సితార వంటి ప్రముఖ నిర్మాణ సంస్థలో ఈ సినిమా చేసే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా మాతృక ఓటీటీలో అందుబాటులో ఉంది. అయినా రీమేక్ ఎందుకు చేస్తున్నారని నిర్మాత వంశీని అడిగాను. ఇది తెలుగు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందనే నమ్మకం ఉందన్నారు. దర్శకుడు రమేష్ ఈ చిత్రాన్ని ఎంతో చక్కగా తెరకెక్కించారు. ఇందులో నా పాత్ర పేరు ఆర్.కె. నా పాత్ర గురించి సినిమా చూశాక మీకే అర్థమవుతుంది. తెలుగు ప్రేక్షకుల నుంచి నాకు లభిస్తున్న ఆదరణ అసలు ఊహించలేదు. నేను అన్ని రకాల పాత్రలు చేయడానికి రెడీ' అని అన్నారు.

ఆనందరావు అడ్వెంచర్స్ షురూ

భిన్న పాత్రలు, సినిమాలతో అలరిస్తున్న నటుడు సుహాస్ నటించబోయే కొత్త సినిమా బుధవారం రామానాయుడు స్టూడియోలో పూజతో ప్రారంభమైంది. ఈ వేడుకకి ముఖ్య అతిథిగా రానా దగ్గుబాటి, ఆనంద్ దేవరకొండ, క్రిష్, నందిని రెడ్డి, బివిఎస్ రవి హాజరయ్యారు. రానా ఫస్ట్‌లుక్‌ని విడుదల చేయగా, క్రిష్ స్క్రిప్ట్‌ను టీమ్‌కి అందజేశారు.

'ఆనందరావు అడ్వెంచర్స్' పేరుతో తెరకెక్కుతున్న ఈ చిత్రంతో నూతన దర్శకుడు రామ్ పసుపులేటి మెగాఫోన్ పట్టనున్నారు. ఈ ఫెయిరీ టేల్ ఫాంటసీ చిత్రాన్ని గ్లెపీ స్టూడియోస్ ప్రొడక్షన్ నెం.4గా నిర్మించబోతోంది. ఉదయ్ కోలా, విజయ్ శేఖర్ అన్న, సురేష్ కోతింటి నిర్మాతలు, సుహాసిని రాహుల్, మురళీ జంపన సహ నిర్మాతలు.

ఈ సందర్భంగా సుహాస్ మాట్లాడుతూ, 'పోస్టర్‌లోనే కంటెంట్ తెలిసిపోయింది. దర్శకుడు నాకు మంచి స్నేహితుడు. తను చెప్పిన కథ నాకెంతో బాగా నచ్చింది' అని తెలిపారు. మంచి కథతో మీముందుకు వస్తున్నాం అని సహ నిర్మాత సుహాసిని చెప్పగా, చిల్డ్రన్ ఫాంటసీ కథతో ఈ సినిమా అందర్నీ అలరించడం ఖాయమని దర్శకుడు రామ్ పసుపులేటి చెప్పారు.



దర్శకుడు క్రిష్, హీరో రానాతో 'ఆనందరావు అడ్వెంచర్స్' చిత్ర బృందం

కేసీఆర్‌కు మోడీతో వైరం ఉన్నట్టు డ్రామా

- గుజరాత్‌తో బీఆర్ఎస్ ఎందుకు పోటీ చేయలేదో చెప్పాలి
- కాంగ్రెస్ చేసిన అభివృద్ధిపై చర్చకు బీఆర్ఎస్ సిద్ధమా? : టీపీసీసీ చీఫ్ రేవంత్ వ్యాఖ్యలు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మోడీతో సీఎం కేసీఆర్‌కు వైరం ఉన్నట్టు బీఆర్ఎస్ బహిరంగ సభ వేదిక మీది నుంచి నమ్మించే ప్రయత్నం చేశారని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆయన ఉపన్యాసం వింటే అది అనిపిస్తున్నదని విమర్శించారు. మోడీని ఓడించాలనుకుంటే గుజరాత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎందుకు పోటీ చేయలేదో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. యూపీలో అఖిలేష్‌ను గెలిపించేందుకు ఏం చేశారనీ, ఢిల్లీలో మీ వ్యాపార భాగస్వామి కేజ్రీవాల్ పార్టీని గెలిపించేందుకు ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై సీఎం కేసీఆర్ చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. 'కాంగ్రెస్ ఏం చేసిందో...బీజేపీ ఏం చేసిందో...కేసీఆర్ ఏం చేశారో తేల్చుకుందాం. ప్రజల ముందు నిలబడదాం' రావాలని కోరారు. బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో పార్టీ నేతలు జి. చిన్నారెడ్డి, మల్లు రవి, బలరాం నాయక్, గడ్డం ప్రసాద్ కుమార్, సురేష్ షెట్కర్, వేం నరేందర్‌రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, వెంకట్, రంగారెడ్డి, సిరిసిల్ల రాజయ్యలతో కలిసి రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. బహిరంగ సభకు హాజరైన వారంతా ఒక బృహత్ ప్రణాళికతో ముందుకు వస్తారని ఆశించామనీ, చివరకు కాంగ్రెస్, బీజేపీలను కలిపి విమర్శించే ప్రయత్నం చేశారని ఎద్దేవా చేశారు. దేశంలో రైతుల కోసం ప్రాజెక్టులు నిర్మించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50శాతం, బీసీలకు 30శాతం రిజర్వేషన్లు కల్పించింది కూడా కాంగ్రెస్సేనన్నారు. మోడీ అమ్ముకుంటున్న సంస్థలను స్థాపించింది ఎవరో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థలను అమ్ముకుంటున్న మోడీకి పార్లమెంట్‌లో ఎందుకు మద్దతిచ్చారని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయంపై నిజ నిర్ధారణ కమిటీ వేయడానికి సిద్ధమా? అని సవాల్ విసిరారు. ఇప్పటికీ సీఎం సొంత నియోజకవర్గం గజ్వేల్‌లో మంచి నీళ్లు అందని గ్రామాలెన్నో ఉన్నాయని తెలిపారు. కాలువల ద్వారా నిజంగా నీళ్లిస్తే...ఎనిమిదేండ్లలో రైతులు 25 లక్షల పంపుసెట్లు ఎందుకు ఉపయోగిస్తున్నారని ప్రశ్నించారు. గత ప్రధానులందరూ కలిపి రూ. 50 లక్షల కోట్ల అప్పులు చేస్తే, మోడీ అధికారంలోకి వచ్చాక రూ. 100 లక్షల కోట్లు అప్పు చేశారని గుర్తు చేశారు. అలాంటి మోడీతో కాంగ్రెస్‌ను పోల్చడం కేసీఆర్ దుర్మార్గానికి పరాకాష్ట అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ 130 సీట్లు గెలుస్తుందని నివేదికలు చెబుతున్నాయనీ, కాంగ్రెస్ పార్టీలో ఒక కీలక నేతను లొంగ దీసుకునేందుకు రూ 500 కోట్ల ఆఫర్ ఇచ్చింది నిజం కాదా? అని ప్రశ్నించారు. ఆ రాష్ట్రంలో 25 నుంచి 30 స్థానాల్లో కాంగ్రెస్‌ను ఓడించేందుకు ఆయనతో బేరసారాలు చేసింది నిజం కాదా? అని నిలదీశారు. సీఎం కేసీఆర్ నిజ స్వరూపం తెలిసే కుమారస్వామి సభకు హాజరు కాలేదన్నారు. కేసీఆర్ వ్యూహాత్మకంగానే డిసెంబర్‌లో జరపాల్సిన శీతాకాల అసెంబ్లీ సమావేశాలను నిర్వహించలేదనీ, ఫిబ్రవరి చివరిలో ప్రభుత్వాన్ని రద్దు చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

ప్రముఖ బిల్డర్స్ ఇండ్లు, కార్యాలయాలపై ఐటీ దాడులు

- పెద్ద ఎత్తున బ్లాక్ మనీ కలిగి ఉన్నట్టు ఆధారాలు
- పొద్దుపోయేంత వరకు కొనసాగుతూనే ఉన్న సోదాలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి : నగరంలో పేరు మోసిన ప్రముఖ బిల్డర్స్ ఇండ్లు, కార్యాలయాల్లో ఆదాయపు పన్ను (ఐటీ) శాఖాధికారులు బుధవారం ఆకస్మిక సోదాలు జరిపారు. ఆదాయపు పన్ను చెల్లింపుల్లో భారీ ఎత్తున అవకతవకలకు పాల్పడినట్టు ఆరోపణలు రావడంతో నగరంలోని ఆదిత్య, సీఎస్‌కే, ఊర్జిత బిల్డర్స్ యాజమాన్యాల ఇండ్లతో పాటు కార్యాలయాల్లో సోదాలను ప్రారంభించారు. ఐటీకి చెందిన 30కి పైగా ప్రత్యేక బృందాలు జూబ్లీహిల్స్, బంజారా హిల్స్ ప్రాంతాల్లోని సదరు బిల్డర్స్ కార్యాలయాల్లో ఉదయం ఆరు గంటల నుంచే సోదాలను ప్రారంభించారు. ముఖ్యంగా, ఆదిత్య, సీఎస్‌కే బిల్డర్స్‌కు చెందిన ప్రధాన కార్యాలయాలతో పాటు వాటి అనుబంధ సంస్థలకు చెందిన కార్యాలయాల్లోనూ ఏకకాలంలో ఐటీ అధికారులు సోదాలు జరుపుతున్నారు. అంతేగాక, ఆదిత్య హోమ్స్‌కు చెందిన ఎండీ కోటారెడ్డి, ఆయన కుమారుడు ఆదిత్యకు చెందిన కార్యాలయాలు, నివాసాల్లోనూ ఐటీ అధికారులు సోదాలు జరుపుతున్నారు. ఈ సందర్భంగా వారి కార్యాలయాల్లోని అకౌంట్స్ అధికారులను దగ్గరుంచుకొని మరీ ఆదాయపు పన్ను చెల్లింపుల వివరాలను, వాటికి సంబంధించిన ఫైళ్లను ఐటీ అధికారులు పరిశీలించారు. ముఖ్యంగా, ఇండ్ల నిర్మాణాల సందర్భంగా వాటిని ఖరీదు చేసినవారి నుంచి భారీ మొత్తంలో నల్లధనాన్ని కూడా బిల్డర్స్ స్వీకరించినట్టు ఐటీ అధికారులు ఆధారాలను సేకరించినట్టు సమాచారం.

తెలంగాణ ప్రభుత్వం
నగరపాలక సంస్థ కార్యాలయము మీర్‌పేట్, రంగారెడ్డి జిల్లా
నెం.1ఇ/ఎమ్.ఎమ్.సి./నోటీసు/2022-23 **నోటీసు** తేది:18-01-2023
విషయం: మీర్‌పేట్ నగరపాలక సంస్థ కార్యాలయము-మీర్‌పేట్ నగరపాలక సంస్థ నందు గల మీర్‌పేట్ మరియు జిల్లెలగూడ ఏరియాలలో మెయిన్ రోడ్లపైన గల బస్‌స్టాపులను తొలగించుటకు-ఎవరికైనను అభ్యంతరాలు/ఆక్షేపణలు ఉన్నచో (7) రోజులలో ఈ కార్యాలయము నందు తెలియపర్చుట-గురించి.
కావున ఇట్టి బస్టాపులను తొలగించు విషయములో ఎవరికైనను అభ్యంతరాలు/ఆక్షేపణలు ఉన్నచో మీర్‌పేట్ నగరపాలక సంస్థ కార్యాలయము నందు (7) రోజులలో సమర్పించవలెను. లేని యెడల (7)రోజుల తరువాత మీర్‌పేట్ నగరపాలక సంస్థ ద్వారా తొలగించి రోడ్డు పనులకు జాప్యం ఏర్పడకుండా చేయబడునని ఇట్టి నోటీసు ద్వారా తెలియపర్చనైనది.
సం/- కమీషనర్
నగరపాలక సంస్థ మీర్‌పేట్, రంగారెడ్డి జిల్లా.
DIPR R.O.No. 11516-PP/CL/ADVT/1/2022-23

తెలంగాణ ప్రభుత్వం
దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ)
ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు (పత్రికా ప్రచురణ)
www.tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో సందర్శించగలరు.
సం/- చీఫ్ జనరల్ మేనేజర్, ఆపరేషన్స్, రంగారెడ్డి జోన్, హైదరాబాద్.
DIPR R.O.No.11512-DP/CL/ADVT/1/2022-23

హైదరాబాద్‌లో యూరోఫిన్స్ క్యాంపస్

- కేటీఆర్ సమక్షంలో ప్రభుత్వంతో ఒప్పందం



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

ఆహారం, పర్యావరణం, ఫార్మాస్యూటికల్, కాస్మెటిక్ ఉత్పత్తుల పరీక్షల్లో, బయో అనలిటికల్ టెస్టింగ్‌లో ఫ్రాన్స్‌కు చెందిన యూరోఫిన్స్ సంస్థ హైదరాబాద్‌లో అత్యాధునిక క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నది. ఈ మేరకు దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆహారం, పర్యావరణం, ఔషధాలు, కాస్మెటిక్ ఉత్పత్తుల పరీక్షల్లో యూరోఫిన్స్ గ్లోబల్ లీడర్‌గా పేరుగాంచింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావుతో సమావేశమైన యూరోఫిన్స్ ప్రతినిధి బృందం తమ విస్తరణ ప్రణాళికలను చర్చించింది. 90,000 అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటయ్యే ఈ అత్యాధునిక ప్రయోగశాలలో సింథటిక్ ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎనలిటికల్ ఆర్ అండ్ డీ, బయో అనలిటికల్ సర్వీసెస్, ఇన్–వివో ఫార్మాకాలజీ, సేఫ్టీ టాక్సికాలజీ రంగాలకు చెందిన అంతర్జాతీయ స్థాయి దేశ,విదేశ ఫార్మాస్యూటికల్ కంపెనీలతో పాటు చిన్న బయోటెక్ కంపెనీలకు అవసరమైన సేవలు అందనున్నాయి. తన అనుబంధ సంస్థ యూరోఫిన్స్ అడ్వినస్ ద్వారా హైదరాబాద్‌లో ప్రయోగశాలను యూరోఫిన్స్ ఏర్పాటు చేస్తున్నది. ప్రస్తుతం మన దేశంలో యూరోఫిన్స్ కొనసాగిస్తున్న కార్యకలాపాలతో పాటు డిస్కవరీ కెమిస్ట్రీ, ఎనలిటికల్ కెమిస్ట్రీ, బయో అనలిటికల్ సర్వీస్‌లను ఈ ల్యాబ్ ద్వారా మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చు. ఫార్ములేషన్ డెవలప్‌మెంట్‌తో పాటు ఇన్–విట్రో,ఇన్–వివో బయాలజీ విభాగాల్లో తన సేవలను విస్తరించేందుకు 2023వ సంవత్సరం ప్రారంభం నుంచే యూరోఫిన్స్ అడ్వినస్‌కు ఈ ల్యాబ్‌తో అవకాశం కలుగుతుంది. ఔషధాల పరిశోధన, తయారీలో ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్ స్థానాన్ని యూరోఫిన్స్ అడ్వినస్ తాజా పెట్టుబడి మరింత బలోపేతం చేసింది. యూరోఫిన్స్ సీఈఓ డాక్టర్ గిల్లెస్ మార్టిన్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్యకలాపాలను విస్తరించడంతో పాటు లేబోరేటరీ నెట్‌వర్క్‌ను మరింత సుస్థిరం చేసుకునే దీర్ఘకాలిక పెట్టుబడి ప్రణాళికలు తమ దగ్గర ఉన్నాయని తెలిపారు. కేటీఆర్ మాట్లాడుతూ జీనోమ్ వ్యాలీలో యూరోఫిన్స్ ప్రవేశిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. తాజా పెట్టుబడితో జీనోమ్ వ్యాలీలోని గ్లోబల్ కంపెనీల జాబితాలో చేరిన యూరోఫిన్స్‌కు తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతిస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో పరిశ్రమలు, వాణిజ్య శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్‌తో పాటు తెలంగాణ ప్రభుత్వ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి ఎం.నాగప్పన్ పాల్గొన్నారు.

అధికారిక లాంఛనాలతో 8వ నిజాం అంత్యక్రియలు



నవతెలంగాణ – ధూల్‌పేట్

టర్కీ ఇస్తాంబుల్‌లో మరణించిన 8వ నిజాం నవాబ్ మీర్ బర్కత్ అలీఖాన్ ముఖరం జా అంత్యక్రియ లు అధికారిక లాంఛనాలతో బుధవారం మక్కా మసీదులో జరిగాయి. చౌమహల్లా ప్యాలెస్‌లో భారీ బందోబస్తు మధ్య గౌరవ వందనం అనంతరం మక్కా మసీదు వరకు అంతిమయాత్ర కొనసాగింది. దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య పర్యవేక్షణలో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. పలువురు నివాళులర్పించారు. మక్కా మసీదులో ప్రత్యేక ప్రార్థన అనంతరం మృతదేహాన్ని సమాధి చేశారు. తండ్రి సమాధి పక్కనే తన సమాధిని పెట్టాలన్న ఆయన కోరిక మేరకు చేశారు. అంతిమయాత్రలో హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యే లు భాషా ఖాద్రి, ముంతాజ్ అహమద్ ఖాన్, మేరాజ్ హుస్సేన్, ఎమ్మెల్సీ రియాజ్ హసన్, కార్పొరేటర్లు, నిజాం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మొదటి, ఏడో నిజాం మినహా మిగతా ఐదుగురు నిజాం నవాబుల సమాధులు మక్కా మసీద్ లోనే ఉన్నాయి. మొదటి నిజాం మీర్ కమర్ ఉద్ దిన్ ఖాన్ సమాధి ఔరంగా బాద్‌లో, 7వ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ సమాధి కింగ్ కోఠి మజీద్‌లో ఉంది. ఎనిమిదో నిజం అంత్యక్రియల సందర్భంగా చార్మినార్ పరిసర ప్రాంతాల్లో, ప్రత్యేక వ్యాపార కూడళ్లలో దుకాణాలు బంద్ చేశారు. చార్మినార్ మీదుగా వెళ్లాల్సి న ఆర్టీసీ బస్సులను, వాహనాలను అఫ్జల్‌గంజ్, మదిన, శాలిబండ జహనుమ మీదుగా మళ్లించారు.

రెట్టింపైన బిఓఎం లాభాలు

హైదరాబాద్ : బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర నికర లాభాలు రెట్టింపు అయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో ఈ ప్రభుత్వ రంగ బ్యాంక్ లాభాలు 139 శాతం పెరిగి రూ.775 కోట్లకు చేరాయి. ముఖ్యంగా నికర వడ్డీ ఆదాయం, మొండి బాకీల కేటాయింపులు తగ్గడం బ్యాంక్ ఆకర్షణీయ ఫలితాలకు కారణమని పేర్కొంది. పూణె కేంద్రంగా పని చేస్తున్న ఈ బ్యాంక్ 2021–22 క్యూ3లో రూ.325 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన క్యూ3లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 30 శాతం పెరిగి రూ.1,980 కోట్లుగా నమోదయ్యింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.1,527 కోట్ల ఎన్ఐఐ చోటు చేసుకుంది.

అందరికీ బదిలీ అవకాశమివ్వాలి

విద్యాశాఖ అధికారులకు యూఎస్‌పీసీ డిమాండ్



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

ఉపాధ్యాయులందరికీ బదిలీ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేనను బుధవారం హైదరాబాద్‌లో యూఎస్‌పీసీ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు కె లింగయ్య, యూఎస్‌పీసీ నాయకులు కె జంగయ్య, చావ రవి, వై అశోక్ కుమార్, ఎం రవీందర్, టి లింగారెడ్డి, షౌకత్ అలీ, మసూద్ అహ్మద్, ఎస్ యాదగిరి, మోయిన్, లక్ష్మారెడ్డి, వినోద్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు. బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేయటానికి 34/35 రోజులు సమయం పడుతుందంటూ అంశాల వారీగా వారు చర్చించారు. సోమవారం/ మంగళవారం షెడ్యూల్ అధికారికంగా విడుదల చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు.

13 జిల్లాల స్పౌజ్ బదిలీలను షెడ్యూల్ విడుదలకు ముందే పూర్తి చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని ఖాళీలనూ బదిలీలకు చూపించాలని తెలిపారు. బదిలీలకు కటాఫ్ తేదీ డిసెంబర్ 31 లేదా జనవరి 31 గా నిర్ణయించాలని పేర్కొన్నారు. బదిలీ అనంతరం అందరినీ కొత్త పాఠశాలల్లో రిపోర్ట్ చేసి తిరిగి డెప్యుటేషన్‌పై ప్రస్తుత పాఠశాలలో రిలీవర్ వచ్చేవరకు కొనసాగేలా ఉత్తర్వులివ్వాలని తెలిపారు. 2018 బదిలీల్లో అధికారుల పొరపాటు కారణంగా బైపోస్ట్/ లీన్ పోస్ట్‌లో కొనసాగుతున్న ఉపాధ్యాయులను బదిలీలకు ముందుగానే ఒరిజినల్ పోస్టుల్లో సర్దుబాటు చేయాలని సూచించారు. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న డయాలసిస్ పేషెంట్లను, మస్క్యులర్ డిస్ట్రోఫీ తదితర అరుదైన జబ్బులను ప్రిఫరెన్షియల్ కేటగిరీలో చేర్చాలని తెలిపారు. బదిలీలు, పదోన్నతుల సీనియార్టీ జాబితాల్లో లోపాలు లేకుండా తయారు చేయించాలని పేర్కొన్నారు. అప్పీళ్లకు తగిన సమయమివ్వాలని తెలిపారు. వాటన్నింటినీ పరిష్కారం చేసి తుది జాబితా ప్రకటించాలని సూచించారు. రెండు, మూడు జిల్లాల్లోని మండలాల తో ఏర్పడిన నూతన జిల్లాల్లో ఇంటర్ – సే – సీనియారిటీ జాబితాలు తయారు చేయటానికి డీఈఓలకు స్పష్టమైన మార్గదర్శకాలివ్వాలని కోరారు. ప్రభుత్వ అనుమతితో విదేశాల కు వెళ్లిన ఉపాధ్యాయుల ఆన్‌లైన్ దరఖాస్తులను హార్డ్ కాపీ లేకున్నా అనుమతించాలనీ, లేదంటే ఆథరైజేషన్‌ను అంగీకరించాలని కోరారు. 2018 బదిలీల్లో స్వల్ప పొరపాట్లకు కారణమైన సాఫ్ట్‌వేర్‌ను తాజా పరచాలని వివరించారు. ఎన్‌సీసీ, స్పౌజ్ తదితర కేటగిరీ ఉపాధ్యాయులు ఎదుర్కొన్న ఇబ్బందులు ఈసారి బదిలీల్లో ఎదురు కాకుండా చూడాలని తెలిపారు.

మాన్యువల్‌గా కౌన్సెలింగ్ జరపాలి : పీఆర్టీయూటీఎస్

బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా స్వీకరించి సీనియార్టీ, మెరిట్ జాబితాలు రూపొందించిన తర్వాత మాన్యువల్‌గా కౌన్సెలింగ్ నిర్వహించాలని పీఆర్టీయూటీఎస్ కోరింది. ఈ మేరకు శ్రీదేవసేనను ఆ సంఘం అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. బదిలీకోసం రెండేండ్ల నిబంధనను తొలగించి అందరికీ అవకాశం కల్పించాలని కోరారు. బదిలీలు, పదోన్నతులకు అన్ని ఖాళీలనూ పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.

బదిలీకి జీరో సర్వీసు ఉన్నా అవకాశమివ్వాలి : జాక్టో

బదిలీ కోసం కనీస సర్వీసు రెండేండ్ల నుంచి జీరో సర్వీసుకు తగ్గించి అవకాశం కల్పించాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) డిమాండ్ చేసింది. ఈ మేరకు శ్రీదేవసేనను జాక్టో ప్రతినిధులు జి సదానందంగౌడ్, ఎం పర్వత్‌రెడ్డి, ఎం రాధాకృష్ణ, కె కృష్ణుడు, ఎమ్మెల్సీ అభ్యర్థి బి భుజంగరావు కలిసి వినతిపత్రం సమర్పించారు. 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు బదిలీల్లో ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి స్థానిక జిల్లాలకు వచ్చేలా అవకాశం కల్పించేలా మార్గాలను చూపాలని కోరారు.

రాష్ట్రపతి ఉత్తర్వులు–1975 ప్రకారం జరగాలి : ఎల్‌సీజీటీఏ

రాష్ట్రపతి ఉత్తర్వులు–2018పైన హైకోర్టులో స్టే ఉన్న కారణంగా రాష్ట్రపతి ఉత్తర్వులు–1975 ప్రకారం పదోన్నతులు, బదిలీలు జరిగితే ఎటువంటి న్యాయ సంబంధమైన ఇబ్బందులు రావని లోకల్ క్యాడర్ గవర్నమెంట్ టీచర్ అసోసియేషన్ (ఎల్‌సీజీటీఏ) ప్రభుత్వానికి సూచించింది. ఈమేరకు విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేనను ఎల్‌సీజీటీఏ అధ్యక్షులు ఎం వీరాచారి, న్యాయ సలహాదారులు సానా సురేందర్, ఎమ్మెల్సీ అభ్యర్థి ఎస్ రవీందర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. 317 జీవో అమలులో భాగంగా హైదరాబాద్ జిల్లాకు వచ్చిన గెజిటెడ్ హెచ్ఎం గ్రేడ్–2 వారిని వారి జోన్లకు పంపించాలని కోరారు.

ఆర్టీసీ కార్మికులకు హయ్యర్ పెన్షన్ ఆప్షన్ ఇవ్వాలి

- పోలీస్ చలాన్లు నిలువరించండి
- తిరుపతికి ఎంప్లాయిా పాస్ అనుమతించాలి :

టీఎస్‌ఆర్టీసీ ఎమ్‌డీ సజ్జనార్‌కు ఎస్‌డబ్ల్యూఎఫ్ వినతి

నవతెలంగాణ–హైదరాబాద్ బ్యూరో

టీఎస్‌ఆర్టీసీలో అర్హత కలిగిన ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్ ఆప్షన్‌ను అనుమతించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) డిమాండ్ చేసింది. ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు ఇటీవలికాలంలో ట్రాఫిక్ పోలీసుల చలాన్లు వస్తున్నాయనీ, వాటిని నిలువరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్‌కు ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు మూడు ప్రధాన అంశాలపై వేర్వేరుగా వినతిపత్రాలు సమర్పించారు. ఉమ్మడి ఏపీఎస్‌ఆర్టీసీలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగుల్లో అనేకమందికి హయ్యర్ పెన్షన్ ఆప్షన్ ఇచ్చారనీ, 16,307 మందికి 2006 నుంచి 2014 వరకు వారి జీతాల్లో ఆ పెన్షన్ల కోసం రికవరీలు చేశారని తెలిపారు. 2014 ఆగస్టు 31న వారందరికీ హయ్యర్ పెన్షన్‌ను తిరస్కరిస్తున్నట్టు ఉత్తర్వులు ఇచ్చారనీ, ఈ ఉద్యోగుల్లో టీఎస్‌ఆర్టీసీకి చెందిన 7,373 మంది ఉన్నారని వివరించారు. రికవరీ చేసిన సొమ్మును తిరిగి చెల్లించలేదనీ, కోర్టు ఉత్తర్వుల ప్రకారం వారందరికీ ఆప్షన్ ఇచ్చుకునే అవకాశం ఇవ్వాలని కోరారు. కార్మికులు చెల్లించాల్సిన సొమ్ము ఏదైనా ఉంటే వారికి సమాచారం ఇవ్వాలనీ, దీనివల్ల వారు ఆ సౌకర్యాన్ని నష్టపోకుండా ఉంటారని విజ్ఞప్తి చేశారు.

అలాగే తిరుపతికి వెళ్లే బస్సుల్లో ఎంప్లాయిా బస్‌పాస్‌ను అనుమతించట్లేదనీ, ఆ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆర్టీసీ బస్సుల్లో రోజుకు వెయ్యి మంది ప్రయాణీకులకు శ్రీఘ్రదర్శనం టిక్కెట్లు ఇస్తున్నారనీ, దీనికి మంచి స్పందన వస్తున్నదని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు కూడా బస్‌పాస్ ప్రయాణానికి అనుమతి ఇచ్చి, కుటుంబసభ్యులకు కూడా దర్శనం టిక్కెట్లు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ ఉల్లంఘనల పేరుతో ఆర్టీసీ డ్రైవర్లకు భారీ సంఖ్యలో చలాన్లు వస్తున్నాయనీ, పోలీసులతో మాట్లాడి వీటిని నిలువరించే చర్యలు తీసుకోవాలని మరో లేఖలో కోరారు. రాంగ్ పార్కింగ్, ఓవర్‌టేక్, సిగ్నల్ జంపింగ్ వంటి పేర్లతో ఈ చలాన్లు వస్తున్నాయని తెలిపారు. మెజారిటీ చలాన్లు హైదరాబాద్ సిటీలోనే ఉన్నాయని చెప్పారు. సిటీలో బస్సులు నడపడం డ్రైవర్లకు కత్తిమీద సాముగా ఉంటుందనీ, తొలగించిన బస్టాపుల్ని పునరుద్ధరించి, రద్దీకి అనుగుణంగా రన్నింగ్ టైం నిర్ధారించాలని కోరారు.

ఖాళీచేయుటకు నోటీసు

ICICI Bank | బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, ఆఫీస్ నెం. 201–బి, రెండోవ అంతస్తు, రోడ్‌నెం. 01, ప్లాట్ నెం.బి3, వైఫై ఐటి పార్క్, థానే వెస్ట్, ముంబాయి –400604

ప్రకటన

ఇందుమూలంగా ఆఫీసు నెం.205, 2వ అంతస్తు, ఏ-వింగ్, టెక్నాసిటీ, ప్లాట్ నెం × 4/1, × 4/2, టిటిసి ఇండస్ట్రియల్ ఏరియా, ఎంఐడిసి మహాపే, మహారాష్ట్ర వని ముంబయి–400705 వద్దగల ఆస్తిలోని చరాస్తులను ఖాళీ చేయాల్సిందిగా దరఖాస్తు దారులు/ హామీదారులు/ తాకట్టుదారులు సీతాపతి చావలి & అనురాధ చావలి & గ్రీన్‌రేస్ ఎనర్సోల్ ప్రైవేట్ లిమిటెడ్ & అనురాధ సీతాపతి చావలి–డైరెక్టర్ ఆఫ్ గ్రీన్‌రేస్ ఎనర్సోల్ ప్రైవేట్ లిమిటెడ్ & అభిషేక్ చావలి–డైరెక్టర్ ఆఫ్ గ్రీన్‌రేస్ ఎనర్సోల్ ప్రైవేట్ లిమిటెడ్ & ట్రేడ్ టెలిసాఫ్ట్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ & అనురాధ సీతాపతి చావలి–డైరెక్టర్ ఆఫ్ గ్రీన్‌రేస్ ఎనర్సోల్ ప్రైవేట్ లిమిటెడ్ & అభిషేక్ చావలి–డైరెక్టర్ ఆఫ్ ట్రేడ్ టెలిసాఫ్ట్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ వారికి ప్రకటన ఇవ్వబడినది.

ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి 7 రోజుల కాలవ్యవధిలోపు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002లోని సెక్షన్ 13(4) క్రింద డిసెంబర్ 23, 2022న ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్‌చే స్వాధీనంలోకి తీసుకోబడినది.

మీరు చరాస్తులను ఖాళీ చేయుటలో విఫలం చెందితే, మీ స్వంతఖర్చు మరియు పరిణామాలకు లోబడి ఆస్తిలోని చరాస్తులతోసహా ఆస్తిని వేలంను ఐసిఐసిఐ బ్యాంక్‌లిమిటెడ్ నిర్వహిస్తుందని దయచేసి గమనించగలరు మరియు దానికి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ బాధ్యత వహించదు.

తేది: జనవరి 19, 2023
ప్రదేశం: సికింద్రాబాద్

సం/- అధీకృత అధికారి,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

सेन्ट्रल बैंक ऑफ इंडिया
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బెంజిసర్కిల్ బ్రాంచి, విజయవాడ - 520010, విజయవాడ రీజియన్

(రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, (2002 యొక్క యాక్ట్ 54) నందలి సెక్షన్ 13(12) కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : 1) శ్రీ విజయకుమార్ శెట్టి**, తండ్రి : శ్రీ వెంగన్న, డి.నెం. 6–3–347/13 మరియు 14, ఫ్లాట్ నెం. 202, తేజశ్విని అపార్ట్‌మెంట్స్, ద్వారకాపురికాలనీ, సోమాజీగూడ, ఎర్రమంజిల్, పంజాగుట్ట, హైదరాబాద్–500082, తెలంగాణ. 2) శ్రీ విజయకుమార్ శెట్టి, తండ్రి : శ్రీ వెంగన్న, ఫ్లాట్ నెం. 501, హార్దిక్ కాంప్లెక్స్, ప్లాట్ నెం. 8, దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ కాలనీ, అంబర్‌పేట, హైదరాబాద్–500013, తెలంగాణ. 3) శ్రీ విజయకుమార్ శెట్టి, మేనేజింగ్ డైరెక్టర్, మెస్సర్స్ యూరో కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్, డి.నెం. 2–4–175, ప్లాట్ నెం. 33, రోడ్డు నెం. 12, స్నేహపురి కాలనీ, సరూర్‌నగర్ పోస్టు, హైదరాబాద్–500035, తెలంగాణ. 4) శ్రీ విజయకుమార్ శెట్టి, తండ్రి : శ్రీ వెంగన్న, ఫ్లాట్ నెం. 1014, గ్రౌండ్ ఫ్లోర్, దివీస్ ప్యాలెస్, శ్రీ రామచంద్రనగర్, ఆయుష్ హాస్పిటల్ వెనుక, విజయవాడ – 520005 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. **1,09,24,331/- (అక్షరాలా ఒక కోటి తొమ్మిది లక్షల ఇరవై నాలుగు వేల మూడు వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే)** (నోటీసు 13 (2) ప్రకారం వడ్డీ వసూలు చేయబడును) మరియు వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 31–10–2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 8 ప్రకారము **తేది. 13–01–2023**న దిగువ పేర్కొన్న ఆస్తులను **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు / హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలనముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా ది. 31–10–2022 వరకు చెల్లించవలసిన **బకాయి మొత్తం రూ. 1,09,24,331/- (అక్షరాలా ఒక కోటి తొమ్మిది లక్షల ఇరవై నాలుగు వేల మూడు వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే)** (నోటీసు 13 (2) ప్రకారం వడ్డీ వసూలు చేయబడును) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఛార్జీలకు లోబడి ఉండునని ఇందు మూలముగా ప్రత్యేకముగా ఋణగ్రహీతలు / హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాలవ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగి యుండురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తుల వివరములు

ఎ–షెడ్యూలు : కృష్ణా జిల్లా, విజయవాడ టౌన్, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, విజయవాడ తూర్పు జిల్లా రిజిస్ట్రార్ పరిధి, శ్రీ రామచంద్రనగర్, దగ్గరి డోర్ నెం. 48–19–2/1, ఆర్.ఎస్.నెం. 365/1బి & 364/6ఎ అవిభక్త వాటా 76.32 చ॥గ॥లు లేదా 63.811 చ॥మీ॥ లవిస్తీర్ణంలోని భూమితో కలిపి మొత్తం 4509.40 చ॥గ॥లు లేదా 3770.30 చ॥మీ॥ల విస్తీర్ణంలోని భూమి కి **హద్దులు : తూర్పు** : కోనేరు రామబ్రహ్మం గారి భూమి, **దక్షిణం** : నందూరి ఇందిరామాధవి మొ॥ వారి స్థలము, **పడమర** : మున్సిపల్ కార్పోరేషన్ రోడ్డు మరియు రాఘవ ఎస్టేట్స్ ఆస్తి, **ఉత్తరం** : ఇతరుల ఆస్తి.

బి–షెడ్యూలు : పైన పేర్కొన్న ఆస్తికి దగ్గరి డోర్ నెం. 48–19–2/1 వద్ద ప్లింత్ ఏరియా 1375.77 చ॥అ॥లు , కామన్ ఏరియా 291 చ॥అ॥లు, కార్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లతో దివీస్ ప్యాలెస్ నందు గ్రౌండ్ ఫ్లోర్ లో ఫ్లాట్ నెం. 1014 మరియు దానికి చెందిన అన్ని సౌలభ్య హక్కులతో సమా. **హద్దులు : తూర్పు** : కారిడార్, మెట్లు, లిఫ్ట్, **దక్షిణం** : శూన్యాకాశము, **పడమర** : శూన్యాకాశము, **ఉత్తరం** : శూన్యాకాశము.

తేది : 13/01/2023
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బహిరంగ ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హొసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూర్–560068.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు బ్యాంక్ నుంచి పొందిన రుణాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా వారి యొక్క రుణాలను నాన్ పెర్ఫామింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించడం జరిగింది. సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసులు పంపడం జరిగింది. అయితే, అవి బట్వాడా కాకుండా తిరుగు రశీదు లేకుండా వచ్చిన కారణంగా బహిరంగ ప్రకటన ద్వారా ఇందుమూలంగా తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ–రుణగ్రహీత/ హామీదారుడు పేరు/ (లోన్ అకౌంట్ నెంబర్) & చిరునామా	సెక్యూర్డ్ అస్సెట్ యొక్క ఆస్తి చిరునామా/ ఎన్‌ఫోర్స్ చేయాల్సిన ఆస్తి	నోటీసు పంపిన తేది/ నోటీసు తేదీ నాటికి బకాయి ఉన్న మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	సుబ్రహ్మణ్యం చెంగమనాయుడు బత్తిని/ ఝాన్సీ రాణీ బత్తిని, ఫ్లాట్ నెం.201, గ్రీన్ స్క్వేర్ అపార్ట్‌మెంట్, సాయి లక్ష్మి నగర్, ప్రగతి నగర్, కూకట్‌పల్లి, కూకట్‌పల్లి–500 072/ LBHYD00001743937	షెడ్యూల్"ఏ" ఆస్తి: (సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు) ఆస్తికి సంబంధించి పాక్షికంగా నిర్మితమైన ఫ్లాట్ నెం.103, మొదటి అంతస్తు, ప్లింత్ ఏరియా 1065చ.అ. (కామన్ ఏరియాతో కలుపుకొని) మరియు 100 చ.అ. కారు పార్కింగ్, దీనితో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 27చ.గ. పూర్తి విస్తీర్ణం 400 చ.గ. "జితేంద్ర సాయి నిలయం" అపార్ట్‌మెంట్స్, ప్లాట్ నెంబర్లు 21& 22, సర్వే నెం.295, శ్రీ సాయి ఎన్‌క్లేవ్, నిజాంపేట్ గ్రామం& గ్రామ పంచాయతీ, కుతుబుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా మరియు దీని యొక్క హద్దులు: స్థలం యొక్క హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.23, దక్షిణం: 40' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెంబర్లు 19 & 20, పడమర: 40' వెడల్పు రోడ్డు, ఫ్లాట్ నెం.103 యొక్క హద్దులు: ఉత్తరం: మెట్లు & కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఫ్లాట్ నెం.102, పడమర: ఓపెన్ టు స్కై	08/11/2022 Rs. 15,63,691.00/-	07/03/2022

సబ్‌స్టిట్యూటెడ్ విధానాల ద్వారా నోటీసులు పంపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. పైన పేర్కొన్న రుణగ్రహీత/లు/ మరియు/లేదా వారి యొక్క హామీదారులకు (వర్తింపదగినట్టయితే) ఇందుమూలంగా కోరడమేమనగా నోటీసు ప్రకటన తేదీ నుంచి బకాయి ఉన్న మొత్తాన్ని 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలి, ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనట్టయితే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయనైనది.

తేది:19, జనవరి,2023
ప్రదేశం: కూకట్‌పల్లి

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

ADROIT INFOTECH LIMITED
(CIN:L72300TG1990PLC011129)
REGISTERED OFFICE: Plot No.7A, Road No.12, MLA Colony, Banjara Hills, Hyderabad -500034, Tel:+91-40-2355 2284/85/86 ,Fax:+91-40-2355 2283, E-Mail: cs@adroitinfotech.com, website: www.adroitinfotech.com

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా సవరించిన సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్& డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదువగల రెగ్యులేషన్ 29ను అనుసరించి 31 డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు, రికార్డుపైకి తీసుకొనుటకు మరియు ఆమోదించుటకు సంబంధించి కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు వద్ద మంగళవారం 24 జనవరి, 2023న సా.5.00గం.లకు కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.

ఈ సమాచారం కంపెనీ వెబ్‌సైట్: www.adroitinfotech.com వద్ద మరియు స్టాక్ ఎక్చేంజిల యొక్క వెబ్‌సైట్ నందు కూడా అందుబాటులో ఉంటుంది.

బోర్డు ఉత్తర్వుల మేరకు
for Adroit Infotech Limited
సం/-
సుధాకిరణ్ సుంకేర్నేని రెడ్డి
డైరెక్టర్(DIN: 01436242)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 18-01-2023

COSYN LIMITED

CIN:L72200TG1994PLC017415
Plot No.15, TP House, 3rd Floor, Jaihind Enclave, Madhapur, Hyderabad, TG - 500 081-India.
Ph. No : +91 733 066 6517 - 20 Fax: +91 (40) 4000 9888,
E-mail id: comsec@cosyn.in. web: www. cosyn.in

31 డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల (స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్) సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్						కన్సాలిడేటెడ్					
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సంవత్సరం	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సంవత్సరం
		31.12.2022	30.09.2022	31.12.2021	31.12.2022	31.12.2021	31.03.2022	31.12.2022	30.09.2022	31.12.2021	31.12.2022	31.12.2021	31.03.2022
		(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	ఆడిట్‌చేసినవి	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	(ఆడిట్‌చేయనివి)	ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	334.34	521.39	345.37	1,158.78	1,187.24	1,620.92	334.34	521.39	345.37	1,158.78	1,187.24	1,620.92
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంకు ముందు)	6.44	22.57	(33.01)	43.08	(137.13)	16.03	5.03	21.23	(33.98)	39.09	(158.68)	(6.53)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటెంల తరువాత)	6.44	22.57	(33.01)	43.08	(137.13)	16.03	5.03	21.23	(33.98)	39.09	(158.68)	(6.53)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటెంల తరువాత)	3.75	15.87	(33.33)	29.04	(131.53)	6.79	2.34	14.53	(34.30)	25.05	(153.08)	(15.77)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు సమీకృత లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	3.75	15.87	(33.33)	29.04	(131.53)	6.79	2.35	14.54	(34.29)	25.08	(152.45)	(15.13)
6	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	750.00	750.00	750.00	750.00	750.00	750.00	750.00	750.00	750.00	750.00	750.00	750.00
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) బేసిక్ & డైల్యూటెడ్	0.05	0.21	(0.44)	0.39	(1.75)	0.09	0.03	0.19	(0.46)	0.33	(2.03)	(0.20)

గమనికలు:
1. సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్చేంజితో దాఖలుచేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ పై పేర్కొన్నవి యొక్క సారాంశం. ఈ ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్చేంజి వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.cosyn.in పై అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు మరియు తరపున
సం/-
రవి విష్ణు
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01144902

తేది: 18-01-2023
ప్రదేశం: హైదరాబాద్

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపతిరావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013. బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4బి/1, 5వ అంతస్తు, అర్‌కె గ్యాలెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008

స్థిరాస్తి అమ్మకం కొరకు పకటన

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) క్రింద)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (TCHFL)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది. అది దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు "ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" 09-02-2023న విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/ నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్‌అసెట్/ఆస్తిని ఇ-వేలం ద్వారా సదరు 09-02-2023న మ.2.00గం.లకు విక్రయించబడుతుంది. బ్రాంచ్ చిరునామా:టాటాక్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54- 15/4బి/1, 5వ అంతస్తు, అర్‌కె గ్యాలెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను 08-02-2023న సా.5.00గం.ల వరకు లేదా ముందుగా టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.

సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర. సం.	రుణ ఖాతా నెం.మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు
1	9412052	శ్రీ. అలుగుల రాజు శ్రీమతి. బత్తుల అశాలత	Rs.40,51,004/- 17.02.2016	రూ.68,50,000/- (రూపాయలు అరవై ఎనిమిది లక్షల యాభైవేలు మాత్రమే)	రూ.6,85,000/- (రూపాయలు ఆరు లక్షల ఎనభైఐదు వేలు మాత్రమే)

ఏరియాతో ఫైనాన్స్‌చేసిన స్థిరాస్తి యొక్క వివరణాత్మక చిరునామా: సైనిక్‌నగర్, రామకృష్ణాపురం, మల్కాజిగిరి సర్కిల్, రంగారెడ్డి జిల్లా వద్దగల 900చ.అ.ల ఆర్‌సిసి నిర్మితమైన ఏరియాతో 296చ.గ.ల విస్తీర్ణపు పూర్తి సైటుకుగాను 240చ.గ.లవిస్తీర్ణపు సదరన్ పార్ట్ సర్వే నెం.163/1లోని ప్లాట్ నెం.15పైగల ఇ.నెం.32-69గల నివాసిత ఇంటి మొత్తంభాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్‌నెం.1& 2, దక్షిణం: షెడ్యూల్ ఆస్తి మిగిలినభాగం, తూర్పు: ప్లాట్‌నెం.16, పడమర: 30' వెడల్పు రోడ్డు. గమనిక: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ & ఇతరులపై శ్రీ.అలుగుల రాజుచే దాఖలుచేసిన రిట్ పిటిషన్ నెం.4481/2021 హైదరాబాద్ వద్ద తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సమక్షంలో పెండింగ్ ఉంది. ఇప్పటివరకు టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ పై సదరు కేసులో ఏలాంటి స్టే/ఇంజెక్షన్ ఆర్డర్ జారీచేయబడలేదు.

వేలం వద్ద, సర్వజనులను వ్యక్తిగతంగా వారి బిడ్(లు) దాఖలుచేయవలసిందిగా కోరబడుచున్నవి. రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 15 రోజుల్లోపు తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లించుటకు చివరి అవకాశం ఇవ్వబడుచున్నది, విఫలం చెందితే షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి విక్రయించబడును. అధీకృత అధికారికి వడ్డీ& ఖర్చులు (అమ్మకం ఖర్చులతోసహా), పై పేర్కొన్న బకాయి మొత్తాలను చెల్లించినట్లైతే లేదా వేలం తేదికి ముందు అట్టి సెక్యూర్డ్ డెట్ మొత్తాలను వడ్డీ మరియు ఖర్చులను చెల్లించినట్లు అతని సంతృప్తి మేరకు రుజువును ఇచ్చినట్లైతే ఇ-వేలం నిలిపి వేయబడుతుంది. ఈ అమ్మకంతో సంబంధించి విధులను నిర్వహించుటకు వేరే ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి లేరు, అయితే, నేరుగా లేదా నేరుగా కాకుండా అట్టి అమ్మకంలో ఏవేని ఆసక్తి ఉన్న హాజరవచ్చును.

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002లో నిర్దేశించిన నియమాలు ఈదిగువ తదుపరి షరతుల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది:

గమనిక: ఇ-వేలం అనునది 09-02-2023న మ.2.00గం.ల నుండిమ.3.00గం.ల మధ్య ప్రతి 10 నిమిషాల పరిమిత పొడిగింపుతో పోర్టల్: https://bankauctions.in ద్వారా చేపట్టబడును.

నియమ& నిబంధనలు: 1) ఇందు దిగువ షెడ్యూలులో ప్రత్యేకించి సూచించినవి క్రింది సంతకందారు యొక్క సమాచారం మేరకు ఉంది, కాని ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పులకు క్రింది సంతకందారు బాధ్యులు కారు. బిడ్ మొత్తంలో ఏవేని వివాదం ఏర్పడిన సందర్భంలో లేదా బిడ్డరుదారుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ నిర్ణయం ప్రాతిపదికన వేలం పెట్టబడుతుంది.

2) ఆస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు.

3) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (పది వేలు మాత్రమే).

4) అన్ని కొనుగోలు కొరకు దాఖలుచేయబడిన బిడ్స్అన్నీ "టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున బ్రాంచ్ చిరునామా వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో పై పేర్కొన్నట్లుగా ధరావత్తు కలిగియుండాలి. వేలం తరువాత గెలుపొందని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగి ఇచ్చి వేయబడుతాయి. ఎన్ఇఎఫ్టీ/ఆర్టీజిఎస్/ఐఎంపిఎస్ ద్వారా ధరావత్తు చెల్లింపు కొరకు దయచేసి అధీకృత అధికారిని సంప్రదించాలి.

5) సఫలీకృత బిడ్డరుదారును గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడును మరియు బిడ్‌కు చట్టబద్ధంగా అర్హుడైనాడని అతన్ని/ ఆమెకు సమకూర్చబడుతుంది మరియు బిడ్ మొత్తం రిజర్వు ధరకు తక్కువగాలేదని సమకూర్చబడుతుంది. ఇది అధీకృత అధికారి నిర్ణయం మేరకు ఆఫర్ ధర స్పష్టత లేనట్లు భావించబడి రద్దు చేయబడుతుంది.

6) రికార్డు చేయబడిన కారణాలకు, అధీకృత అధికారి నిర్ణయం మేరకు అమ్మకం నిలిపి వేయబడుతుంది/ వాయిదా వేయబడుతుంది.

7) ముందస్తు అనుమతితో ఆస్తిని పరిశీలించుట 03-02-2023న ఉ.11.00గం.ల నుండి సా.5.00గం.ల మధ్య చేయవచ్చును.

8) గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడిన వ్యక్తి, ప్రకటించబడిన తరువాత వెంటనే, 24 గంటల్లోగా అధీకృత అధికారికి కొనుగోలు చేసిన సొమ్ము/ బిడ్ మొత్తానికి ఇరువై-ఐదు శాతం డిపాజిట్ చేయవలసి ఉంటుంది మరియు అట్టి డిపాజిట్ చేయుటలో విఫలం చెందినట్లైతే, తాజా వేలం/ప్రైవేట్ ట్రీటి ద్వారా అమ్మకు పెట్టుటకు ఆస్తి జప్తు చేయబడుతుంది.

9) పై విధంగా ప్రారంభ డిపాజిట్ చేసిన, కొనుగోలు చేసిన మొత్తాల యొక్క మిగతా మొత్తాలను ఆస్తి అమ్మకం ఆమోదించబడిన తేదికి ముందు 15వ రోజున లేదా ముందుగా అధీకృత అధికారికి కొనుగోలుదారుచే చెల్లించవలసి ఉంటుంది లేదా 15వ రోజున ఆదివారం లేదా ఇతర సెలవు దినమైనచో, 15వ రోజున తరువాత మొదటి ఆఫీసు దినమున చెల్లించవలసి ఉంటుంది.

10) పై పేర్కొన్న కాలవ్యవధిలోగా ఏవేని చెల్లింపులు చేయుటలో డిఫాల్టిచెందిన సందర్భంలో, ఆస్తిని తాజా వేలం/ప్రైవేట్ ట్రీటి అమ్మకంకు పెట్టబడును. ధరావత్తుతోపాటు డిపాజిట్‌చేసిన మొత్తాలను టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌చే జప్తు చేయబడుతుంది మరియు డిఫాల్టి చెందిన కొనుగోలుదారు ఆస్తికి అన్ని క్లెయింలు పోగొట్టుకుందురు.

11) ఆస్తికి సంబంధించి టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు: నిల్.ఆస్తికి పంపబడిన ఏవేని క్లెయింలను మరియు దీని స్వభావం పైఏవేని ఇతర తెలిసిన వివరాలు &విలువ: నిల్. ఆస్తిపన్ను, ఎలక్ట్రిసిటీ బకాయి గల చట్టబద్ధమైన బాకీలతోసహా ఆస్తిపైగల రుణభారాల గురించి ఆసక్తిగల బిడ్డరుదారు స్వంతగా స్వతంత్రంగా విచారణ చేసుకోవాలి.

12) ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణకు విధానం కొరకు లేదా ఏవేని ఇతర వివరాలకు విక్షిత బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: సర్వీస్ ప్రొవైడర్, మెసర్స్ 4క్లోజర్, బ్లాక్ నెం.605 ఎ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038, దీని కో-ఆర్డినేటర్స్ ద్వారా శ్రీ.యు.సుబ్బారావు, మొబైల్ నెం.8142000061, subbarao@bankauctions.in లేదా మనీష్ బన్సాల్, ఇమెయిల్ ఐడి: Manish.Bansal@tatacapital.com, అధీకృత అధికారి, మొబైల్‌నెం:8588983696, వాట్సాప్ నెంబరు-9999078669 పై దయచేసి మీ ప్రశ్నను పంపండి.

13) అత్యధిక ప్రకటించిన బిడ్ మొత్తంలో అత్యధిక బిడ్డరుదారుచే 1% టిడిఎస్ చెల్లించాలి. అవసరమైన చెల్లింపును యజమాని/ రుణగ్రహీతల పాన్‌లో అత్యధిక బిడ్డరుచే డిపాజిట్‌చేయాలి మరియు చలాన్ కాపీని మా కంపెనీకి సమర్పించాలి.

14) పై వివరాలకు దయచేసి సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్: https://bit.ly/3XR3kPx లో ఇవ్వబడిన దిగువ లింకును పరిశీలించవచ్చును.

దయచేసి గమనించండి: ఈ అన్ని అమ్మకం/ వేలం కొరకు పేర్కొన్న వేలం పార్ట్‌నర్ కాకుండా ఎప్పుడైనా బ్రోకర్/ ఏజెంట్‌ను TCHFL నియమించలేదు. ఈ విషయంలో అన్ని ప్రశ్నలు & విచారణ కొరకు క్రింది సంతకందారు లేదా అధీకృత అధికారిని మాత్రమే ఆసక్తిగల పార్టీలు సంప్రదించాలి.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేది: 19-01-2023

సం/- అధీకృత అధికారి,
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సంపాదకీయం


అసమానతల ప్రపంచం - దానిలో భాగమే భారత్!

అందరూ సర్వే జనాః సుఖినోభవంతు, అందరూ బాగుండాలి, అందులో నేనుండాలి అని చెప్పేవారే! కానీ అదేమిటో రోజు రోజుకూ అసమానత పెరుగుతూనే ఉంది. అసమానతను తగ్గించాలన్న చిత్తశుద్ధి పాలకుల్లో ఉంటే, ఈ అన్యాయాన్ని ప్రతిఘటించాలన్న చైతన్యం జనంలో ఉంటే 2020 తరువాత సృష్టించిన సంపద 42లక్షల కోట్ల డాలర్లలో మూడింట రెండువంతులను ఒక శాతం ధనికులు జేబులో వేసుకొని

కొత్తగా సృష్టి అయిన సంపదలో ఒక డాలరు దిగువ 90శాతం మందికి దక్కితే సగటున ఒక్కో బిలియనీర్‌కు 17లక్షల డాలర్లు వెళ్లింది. అత్యంత ధనికుల సంపద రోజుకు 270కోట్ల డాలర్ల వంతున పెరిగింది. ఇలాంటి అంకెలను అసలు ఊహించలేం, బుర్ర తిరగటం ఖాయం. సంపదలు కొద్ది మంది చేతిలో ఇంతగా పోగుపడిన తరువాత వాటిని కాపాడు కొనేందుకు వారు ఎంతకైనా తెగిస్తారు.

ఉండగలిగేవారా? స్విడ్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రపంచ ధనికుల ఆర్థిక వేదిక సమావేశాల సందర్భంగా ఆక్స్‌ఫామ్ అనే సంస్థ విడుదల చేసిన నివేదికలో అసమానతల గురించి వెల్లడించిన అంకెలను సామాన్యులు నమ్మరంటే అతిశయోక్తి కాదు. గతంలో జరిగిన వాటన్నింటినీ మార్చివేస్తానని, జనానికి అచ్చేదిన్ (మంచి రోజులు) అందిస్తానని వాగ్దానం చేసిన నరేంద్రమోడీ ఏలుబడిల ఈ అసమానతలు తగ్గకపోగా మరింతగా పెరగటం ఏమిటని మోడీ అభిమానుల్లో కూడా ఆలోచన తలెత్తుతోంది.

కేంద్ర ప్రభుత్వానికి మార్గదర్శనం చేసే ఆర్‌ఎస్‌ఎస్ నేతలు కూడా అసమానతల గురించి మాట్లాడు తున్నారంటే నాటకం ఎంత రసవత్తరంగా నడిపిస్తున్నారో అరం చేసుకోవచ్చు. జనాభాలోని ఎగువన ఉన్న ఒకశాతం మంది దేశ రాబడిలో ఐదోవంతు పొందుతుండగా 50శాతం మందికి కేవలం 13శాతమే వస్తోందని ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబలే చెప్పటం జనాన్ని మాయ చేయడం తప్ప మరొకటి కాదు.



గతంలో నెహ్రూ, కాంగ్రెస్ పాలనా కాలంలో జరిగిన అక్రమాలంటూ ఏకరువు పెట్టిన వారు తమ ఏలుబడిలో ఏంచేస్తున్నారో జనానికి చెప్పాలి. తొమ్మిదేండ్లలో అసమానతలను ఎంత తగ్గించారు, ఏ దిశగా దేశాన్ని నడుపుతున్నారో వివరించాలి. కరోనా మహమ్మారి ప్రారంభమైన నాటి నుంచి 2022 నవంబరు వరకు బిలియనీర్ల (వంద కోట్లు అంతకు మించి సంపద ఉన్నవారు) సంపద 121శాతం లేదా రోజుకు రూ.3,608 కోట్లు పెరిగింది. మరోవైపు గత రికార్డులను జీఎస్‌టీ వసూళ్లు అధిగమిస్తున్నట్లు ప్రభుత్వం ఒక ఘనతగా చెప్పుకుంటున్నది. 2021-22లో వసూలైన మొత్తంలో జనాభాలోని దిగువ 50శాతం మంది పేదలు 64శాతం చెల్లిస్తే, ఎగువున ఉన్న పదిశాతం మంది ధనికుల నుంచి వచ్చింది కేవలం మూడుశాతమే. తాము చెల్లించిన మొత్తాల నుంచే శతకోటీశ్వరులకు సబ్సిడీలు ఇస్తున్నారని ఎందరు పేదలకు తెలుసు?

ప్రపంచంలో గత దశాబ్ది కాలంలో బిలియనీర్లు రెట్టింపయ్యారు. దేశంలోనే ధనికుడైన వ్యక్తి సంపద 2022లో 46శాతం పెరగటం మన దేశం తీరు తెన్నులకు నిదర్శనం. ఇరవై ఒక్క మంది బిలియనీర్ల దగ్గర 70కోట్ల మంది వద్ద ఉన్నదానికంటే ఎక్కువ సంపద ఉంది. 2020లో 102 మందిగా ఉన్న మన శత కోటీశ్వరులు 2022 నాటికి 166కు పెరిగారంటే ప్రపంచం కంటే వేగం ఎక్కువగా ఉంది. దేశంలో వీరి సంఖ్య ఇంతగా పెరగటానికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కారణం. మోడీ ఏలుబడిలో కార్పొరేట్ పన్ను 30 నుంచి 22శాతానికి తగ్గించారు. కొత్తగా పెట్టే సంస్థలకు 15శాతమే అని చెప్పటంతో అనేక మంది పాతవాటిని మూసివేసి కొత్త సంస్థల పేరుతో లబ్ది పొందుతున్నారు. పన్ను తగ్గింపు, ప్రోత్సాహకాల ద్వారా 2020-21లో ప్రభుత్వం కోల్పోయిన రాబడి లక్షా మూడువేల 285 కోట్లు. 2017-21 సంవత్సరాలలో బిలియనీర్ల నుంచి వసూలు చేయని 20శాతం పన్ను విలువ రూ.1.8లక్షల కోట్లు. ఇక బాంకుల్లో వసూలుగానీ బాకీల పేరుతో పక్కన పెట్టింది పన్నెండులక్షల కోట్లు కాగా, వాటిలో వసూలు చేసింది కేవలం 13శాతమే. అంటే జనం సొమ్ముతో కార్పొరేట్లకు ఎలా లబ్ది కలిగిస్తున్నారో చెప్పనవసరం లేదు.

కొత్తగా సృష్టి అయిన సంపదలో ఒక డాలరు దిగువ 90శాతం మందికి దక్కితే సగటున ఒక్కో బిలియనీర్‌కు 17లక్షల డాలర్లు వెళ్లింది. అత్యంత ధనికుల సంపద రోజుకు 270కోట్ల డాలర్ల వంతున పెరిగింది. ఇలాంటి అంకెలను అసలు ఊహించలేం, బుర్ర తిరగటం ఖాయం. సంపదలు కొద్ది మంది చేతిలో ఇంతగా పోగుపడిన తరువాత వాటిని కాపాడు కొనేందుకు వారు ఎంతకైనా తెగిస్తారు. గతంలో సీపీఐ(ఎం) నేత జ్యోతిబసును కొందరు ప్రధాని పదవికి ప్రతిపాదించినప్పుడు బోంబే క్లబ్ (కార్పొరేట్ పెద్దలు) ససేమిరా అంగీకరించేది లేదని పార్టీలను హెచ్చరించి వత్తిడి తెచ్చిన సంగతి తెలిసిందే. తమకు అనుకూలురైన అవినీతి పరులకు, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే నిరంకుశ శక్తులకు, జవాబుదారీ తనం లేని వారికి మద్దతుగా, రాజకీయ సమీకరణలు, కార్మిక సంఘాల విచ్ఛిన్నం వంటి ప్రమాదకర పోకడలకు తెరతీస్తారని అనేక దేశాల అనుభవం చెబుతున్నది. ముందు సంపదలను సృష్టి కానివ్వండి తరువాత ఊట మాదిరి సమాజంలో అందరికీ సంపదలు దిగుతాయంటూ అరచేతిలో స్వర్గం వంటి భ్రమలను, పొదుపు మంత్రాన్ని పాటించాలన్న సుభాషితాలను తమ చెప్పుచేతల్లో ఉన్న మీడియా ద్వారా జనాలకు చేరవేస్తుంటారు. ప్రతిదానికి పేదలను, పేదరికాన్ని, పోరాటాలను నిందిస్తుంటారు. రానున్న ఐదు సంవత్సరాల్లో పొదుపు పేరుతో ప్రపంచవ్యాపితంగా 7.8లక్షల కోట్ల డాలర్ల మేర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలకు, ప్రభుత్వ పెట్టుబడులకు కోత పెట్టేందుకు సిద్ధం అవుతున్నాయని ఆక్స్‌ఫామ్ చేసిన హెచ్చరికను ప్రతివారూ గమనంలోకి తీసుకోవాలి. గ్రామాల్లో కనీస వేతనం పొందుతున్న కార్మికుడు ఒక దుస్తుల కంపెనీలోని ఉన్నతాధికారి పొందుతున్న వేతనాన్ని పొందాలంటే 941సంవత్సరాలు పడుతుందని వేసిన అంచనా మన దేశంలో అసమానతలకు పక్కా నిదర్శనం.

67ఏండ్ల జీవిత బీమా జాతీయీకరణ ప్రస్థానం


పి. సతీష్

నేటికి సరిగ్గా 67ఏండ్ల క్రితం(19.1.56 న)జీవిత బీమా రంగాన్ని జాతీయీకరణ చేస్తూ అప్పటి కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చేసింది. ఇది దేశ చరిత్రలో ఒక చిరస్మరణీయమైన ఘట్టం. బీమా రంగ జాతీయీకరణ యధాలాపంగా ఏమీ జరగలేదు. ఒక ప్రభుత్వ విధానంగా జరగలేదు. దానికో చారిత్రిక పునాది ఉంది. స్వాతంత్రోద్యమ స్ఫూర్తిలో జాతీయీకరణ ఒక కీలక పార్శ్వం. రాజకీయ స్వాతంత్ర్యం చాలదు, ఆర్థిక స్వాతంత్ర్యం కీలకం అనే తాత్విక అవగాహనే జాతీయీకరణ మూల సూత్రం. ఎల్ఐసీ ఆవిర్భావానికి దారి తీసిన బీమా జాతీయకరణ ఆలోచన స్వాతంత్రోద్యమ సమయంలో వెల్లివిరిసిన జాతీయ స్పృహలో అంతర్భాగం. స్వాతంత్రోద్యమం కేవలం వలస పాలన నుండి విముక్తిని పొందడమే కాకుండా, స్వేచ్ఛాయుతమైన సమసామాజ స్థాపనను లక్ష్యంగా పెట్టుకుంది. 'దోపిడీని అంతమొందించాలంటే, రాజకీయ స్వేచ్ఛతో బాటు, ఆకలితో ఉన్న లక్షలాది మందికి నిజమైన ఆర్థిక స్వేచ్ఛ ఉండాలి' అని 1931లో కరాచీలో జరిగిన జాతీయ కాంగ్రెస్ సదస్సు తీర్మానించింది. 1934లో జరిగిన కాంగ్రెస్ సోషలిస్ట్ గ్రూప్ సమావేశంలో తన చార్టర్ ఆఫ్ ఫ్రీడంలో 'ప్రజా పొదుపును జాతీయం చేయాల్సిన అవసరం ఉందనీ, దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం వ్యూహాత్మక స్థానాన్ని కలిగివుండాలని కాంగ్రెస్ గట్టిగా నమ్ముతుందని పేర్కొన్నారు. దీనిని బట్టి, ప్రజల పొదుపుపై ప్రభుత్వం నియంత్రణ కలిగి ఉండాలనేదానిపై, అది ప్రయివేట్ సంస్థల పరం కాకుండా జాతీయాభివృద్ధికి మాత్రమే ఉపయోగించబడాలి అనేదానిపై, స్వాతంత్రోద్యమం చాలా స్పష్టంగా ఉందని మనకు అర్థమవుతుంది.

జీవిత బీమా అనేది దీర్ఘకాల పెట్టుబడి. జీవిత బీమా వ్యాపారం కేవలం నమ్మకం పై ఆధారపడి ఉంటుంది. యూరోపియన్ దేశాల్లో ప్రయివేట్ గుత్త సంస్థలు చేసిన ఆర్థిక అరాచకం గుర్తించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బీమా రంగం ప్రభుత్వ అజమాయిషీలోనే ఉండాలని తన స్టేట్స్ అండ్ మైనారిటీస్ గ్రంథంలో పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించిన రాజ్యాంగ సభ భారతదేశం సమతుల్యంగా అభివృద్ధి చెందాలంటే, దేశ ఆర్థిక రంగంలో ప్రభుత్వం ముఖ్య పాత్ర పోషించాలంది. 'బీమా వ్యాపార నిర్వహణ, యాజమాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వానికి బదిలీ చేసే చట్టాన్ని అమలుచేయడానికి వీలైనంత త్వరగా చర్యలు చేపట్టాలని ఈ సభ అభిప్రాయపడుతుంది' అని రాజ్యాంగ అసెంబ్లీ జనవరి 12, 1948 నాడు తీర్మానించింది.

జులై 1,1951న అఖిత భారత బీమా ఉద్యోగుల సంఘం (ఏ.ఐ.ఐ.ఈ.ఏ) అవిర్భవిస్తూనే "ఇన్సూరెన్స్ రంగ జాతీయకరణ "అనే ప్రధాన డిమాండ్‌ను చేపట్టి తన ప్రయాణాన్ని మొదలు పెట్టింది. ఇన్సూరెన్స్, బ్యాంక్‌లు ప్రజల పొదుపును పోగుచేసి పెట్టుబడిగా తయారు చేసే సాధనాలు. అందుకే పెట్టుబడిదారులు ఒక బ్యాంక్, ఒక ఇన్సూరెన్స్ కంపెనీలను తమ చేతుల్లో ఉంచుకునే వారు.

ఉదాహరణకు 1. టాటా చేతుల్లో న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ, సెంట్రల్ బాంక్ ఆఫ్ ఇండియా ఉండేవి. 2. దాల్మియా చేతుల్లో భారత్ ఇన్సూరెన్స్ కంపెనీ, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఉండేవి. 3. బిర్లా చేతుల్లో బాంబే లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ ఉండేవి. ప్రజల పొదుపును తమ సొంత పెట్టుబడిగా మార్చుకుని, సొంత లాభాన్ని పెంచుకునే పెట్టుబడిదారుల చేతుల్లో ఇన్సూరెన్స్ కంపెనీలు ఉన్న రోజులవి.

1953లో 12 కోట్లు పెట్టుబడి పెట్టిన పెట్టుబడి దారులు 318 కోట్లు సంపాదించగలిగారు. ఈ పరిస్థితుల నడుమ 25 జీవిత బీమా కంపెనీలు మూతపడ్డాయి. మరొక 25 కంపెనీలు ఇతర కంపెనీలకు బాదలాయించబడ్డాయి. దాల్మియా నేతృత్వంలోని భారత్ ఇన్సూరెన్స్ కంపెనీ 2 కోట్లు దగా చేసింది. బొంబాయిలో 30లక్షల గవర్నమెంట్ సెక్యూరిటీలు గల్లంతయ్యాయి. వ్యయ శాతం అమాంతం పెరిగిపోయింది. కంపెనీలు పాలసీ అమ్మిన తర్వాత, ఎలాంటి సేవ ఇచ్చేవారు కాదు, భద్రత లేని రంగాలకు అప్పులు ఇచ్చేవారు. దాంతో వేలాదిమంది పట్టదారులు రోడ్డున పడ్డారు.

1955 నాటికి 66 కంపెనీలు తమ అకౌంట్స్ కంట్రోలర్ ఆఫ్ ఇన్సూరెన్స్‌కు సమర్పించలేదు. 23 కంపెనీలు 1954 నాటికే వాల్యుయేషన్ రిపోర్ట్స్ సమర్పించవలసి ఉంది. ప్రయివేట్ వారి చేతుల్లో జీవిత బీమా పెరిగింది. లాభాలు వారి సొంతమయ్యాయి. పాలసీ దారులకు మాత్రం పంగనామాలు పెట్టారు. ఉద్యోగులు నికృష్టంగా బతికారు.


ఆ రోజుల్లో బీమా కంపెనీల మధ్య కుత్తుకలు కోసే పోటీ ఉండేది. ఈ పోటీలలో నెగ్గడానికి బీమా కంపెనీలు ప్రీమియంలను తగ్గించడం మొదలు పెట్టాయి. ప్రీమియంలను తగ్గించిన నేపథ్యంలో కంపెనీ లాభాలు నిలబెట్టుకోవడం కోసం, సిబ్బందిని తగ్గించడం మొదలు పెట్టారు. ఈ పోటీలో నెగ్గలేని చిన్న కంపెనీలు మూతపడి ఉద్యోగులు వీధుల్లో పడ్డారు. దీంతో ఉద్యోగ భద్రత ప్రధాన సమస్య అయ్యింది. పరిశ్రమలో వచ్చిన సంక్షోభానికి ఉద్యోగులు బలిపశువులు అయ్యేవారు. దీన్నిఏఐఐఈఏ తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రతి సంవత్సరం వ్యాపారం పెరుగుతున్నప్పుడు ఉద్యోగుల తొలగింపుకు అర్థం లేనిదని ఏఐఐఈఏ వాదించింది.

ఈ నేపథ్యంలోనే జీవిత బీమా రంగంలో పట్టదారుల సొమ్ముకు భద్రత ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లో మృగ్యం అని, పట్టదారుల సొమ్ముకు పూర్తి రక్షణ కావాలంటే జాతీయీకరణ ఒక్కటే పరిష్కారమని 1951 నుంచి 1956 వరకు ఏ.ఐ.ఐ.ఈ.ఏ సమర శీల పోరాటాలు నిర్వహించింది.

ఇప్పుడు ఎల్ఐసీ లాంటి గొప్ప సంస్థపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దాడి పెంచింది. పబ్లిక్ ఆఫర్ రూపేణా ఇప్పటికే ఎల్ఐసీలో 3.5శాతం వాటాలు అమ్మారు. ఐఆర్‌డిఏ ఆదేశాల పేరుతో అనేక తిరోగామి ప్రతిపాదనలు ముందుకు వస్తున్నాయి. "బీమా సుగమ్ పోర్టల్" అనే ప్రతిపాదన ద్వారా సువిశాలమైన ఎల్ఐసీని ఒక ఇంటర్నెట్ కేఫ్ స్థాయికి కుదించే కుట్ర ప్రారంభమైంది. మరిన్ని వాటాల ఉపసంహరణకు కేంద్ర ప్రభుత్వం తెగబడకుండా అడ్డుకోవడానికి, అలాగే ఏజెన్సీ వ్యవస్థను పూర్తిగా దెబ్బతీసే ప్రతిపాదనలను తిప్పికొట్టడానికి సంఘటితంగా పోరాడవలసిన అవసరం ఉంది.

ఏ.ఐ.ఐ.ఈ.ఏ ఉద్యమంతో ప్రయివేట్ కంపెనీలు బెంబేలెత్తి మరిన్ని అక్రమాలకు తెరతీసాయి. పరిస్థితి చేయిదాటి పోతోందని గమనించిన అప్పటి కేంద్ర ప్రభుత్వం జనవరి19, 1956న జీవిత బీమా రంగాన్ని జాతీయీకరణ చేస్తూ ఆర్డినెన్సు తీసుకువచ్చింది. జనవరి 20, 1956న నెహ్రూ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఏ.ఐ.ఐ.ఈ.ఏ ఒక టెలిగ్రామ్‌ను పంపింది. సాధారణ బీమా రంగాన్ని కూడా జాతీయం చేయాలి అని ఏ.ఐ.ఐ.ఈ.ఏ కోరింది.

అందుకే జనవరి 19 స్ఫూర్తినీ, ఉత్తేజాన్నీ ఇచ్చే రోజు. బీమా ఉద్యోగులు జాతీయీకరణ లక్ష్యాలకు పునరంకితం అయ్యే రోజు. 1.9.1956న 245 ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీలను మిళితం చేసి 5కోట్ల ప్రభుత్వ మూల ధనంతో ఎల్ఐసీను ఏర్పరిచారు. 1956 జనవరి 19 నుండి దేశంలో బీమా రంగ జాతీయీకరణ అమల్లోకి రావడంలో ఏ.ఐ.ఐ.ఈ.ఏ పాత్ర చాల ప్రాధాన్యత కలిగినది. 1951లో జాతీయకరణ, సమాన వేతనాలు లక్ష్యాలుగా అనేక బీమా కంపెనీలకు సంబందించిన ఉద్యోగులు ముంబైలో సమావేశం జరుపుకుని ఏ.ఐ.ఐ.ఈ.ఏని ఏర్పాటు చేసుకున్నారు. ఏ హక్కులూ లేని కంపెనీలలో పని చేసే ఉద్యోగులు ఒక యూనియన్ ఏర్పాటు చేసుకోవడం అంటే ఆషామాషీ కాని రోజులవి. వామపక్షాలు, మరి కొన్ని పార్టీలు, కొందరు ప్రగతిశీల కాంగ్రెస్ నాయకులూ ఈ డిమాండ్లను సమర్థించారు. ఈ డిమాండ్లను ప్రజల డిమాండ్లుగా మార్చడంలో శైశవ దశలో ఉన్న ఏ.ఐ.ఐ.ఈ.ఏ ఒక



సైద్ధాంతిక బలిమితో పనిచేసింది. అన్నీ అనుకూలించి 1956లో ఎల్ఐసీ ఒక ప్రభుత్వరంగ సంస్థగా ఏర్పాటు అయ్యింది. దశాబ్దాల వెట్టిచాకిరీకి తెరపడి బీమా ఉద్యోగులకు ఆత్మ గౌరవంతో కూడిన జీవితానికి పునాదులు పడ్డాయి. ఎల్ఐసీ దేశాభివృద్ధికి నిధులు అందిస్తోంది. పాలసీదారులకు మెరుగైన రాబడిని, తిరుగులేని భద్రతనూ అందిస్తోంది. గ్రామీణ ప్రాంతాలకూ తన సేవలను విస్తరించింది. ఫిర్యాదులు లేకుండా క్లెయిమ్స్ పరిష్కరిస్తోంది. నమ్మకమే పునాదిగా పనిచేస్తున్నది.

పాలసీదారుల సంక్షేమం ధ్యేయంగా 1956 నుండి పనిచేయబట్టే, అంతై ఇంతై వటుడింతింతైనట్లు నేడు 42 లక్షల కోట్ల ఆస్తులున్న సంస్థగా ఎల్ఐసీ ఎదిగింది. 27 కోట్ల మంది పాలసీదారుల సేవలో తరిస్తున్నది. 135కోట్ల మంది భారతీయుల ఆదరణ చూరగొన్నది. ప్రయివేటు బీమా కంపెనీలయొక్క అనైతిక పోటీని తట్టుకుని 70శాతం వాటాతో మార్కెట్ లీడర్‌గా, మార్కెట్ మేకర్‌గా అప్రతిహత జైత్రయాత్ర కొనసాగిస్తున్నది.

కానీ ఇప్పుడు ఎల్ఐసీ లాంటి గొప్ప సంస్థపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దాడి పెంచింది. పబ్లిక్ ఆఫర్ రూపేణా ఇప్పటికే ఎల్ఐసీలో 3.5శాతం వాటాలు అమ్మారు. ఐఆర్‌డిఏ ఆదేశాల పేరుతో అనేక తిరోగామి ప్రతిపాదనలు ముందుకు వస్తున్నాయి. "బీమా సుగమ్ పోర్టల్" అనే ప్రతిపాదన ద్వారా సువిశాలమైన ఎల్ఐసీని ఒక ఇంటర్నెట్ కేఫ్ స్థాయికి కుదించే కుట్ర ప్రారంభమైంది. మల్టిపుల్ ఏజెన్సీ (అనగా ఒక ఏజెంట్ వివిధ కంపెనీలకు ప్రాతినిధ్యం వహించే వెసులుబాటు),

ప్రభుత్వ రంగంపై, కార్మికహక్కులపై జరుగుతున్న పాలకుల దాడి నయా ఉదారవాద అజెండాలో భాగమేనని బీమా ఉద్యోగులు ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. నిత్య చైతన్యంతో, జాగరూకతతో విశాల కార్మికోద్యమంలో భాగస్వాములు కావాలి. 19.1.2023న జాతీయీకరణ ఆర్డినెన్స్ రోజును పురస్కరించుకుని ఎల్ఐసీని ప్రభుత్వ రంగంలో మరింత బలోపేతం చేసేందుకు, ప్రభుత్వ దాడిని తిప్పికొట్టేందుకు సిద్ధమవ్వాలి. ఇందుకు పాలసీదారులతో పాటు విశాలమైన ప్రజా మద్దతును కూడగట్టాలి. ఎల్ఐసీని కాపాడాలి.

ఏజెంట్ పోర్టబిలిటీ, పాలసీ పోర్టబిలిటీ వంటి నష్ట పూరిత ప్రతిపాదనలతో పాటు ఏజెంట్ల కమిషన్ తగ్గించే విధంగా కొన్ని ప్రతిపాదనలు ఐఆర్‌డిఏఐ ద్వారా పొడచూస్తున్నాయి. ఈ ప్రతిపాదనలన్నీ ఏజెన్సీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి, తద్వారా ఎల్ఐసీ వ్యాపారాన్ని దెబ్బతీసే విధంగా, ప్రయివేటు కంపెనీలకు వంత పాడే విధంగా ఉన్నాయి. అందుచేత మరిన్ని వాటాల ఉపసంహరణకు కేంద్ర ప్రభుత్వం తెగబడకుండా అడ్డుకోవడానికి, అలాగే ఏజెన్సీ వ్యవస్థను పూర్తిగా దెబ్బతీసే ప్రతిపాదనలను తిప్పికొట్టడానికి అన్నితరగతుల ఉద్యోగులు, ఏజెంట్లు కలిసి సంఘటితంగా పోరాడవలసిన అవసరం ఉంది. ప్రభుత్వ రంగ సాధారణ బీమా సంస్థలను ప్రయివేటీకరించడానికి కూడా ఇదే తరహాలో ప్రయత్నాలు ఊపందుకున్నాయి.

ఎల్ఐసీ వాటాల ఉపసంహరణ ద్వారా కేవలం 21వేల కోట్ల రూపాయలు మాత్రమే సేకరించిన కేంద్ర ప్రభుత్వం, తద్వారా ఏ మేరకు లాభం జరిగిందో కూడా చెప్పాలి. వాటాల ఉపసంహరణ అనంతరం ఎల్ఐసీ షేర్ యొక్క విలువ తగ్గిపోయింది. కానీ ఎల్ఐసీ వ్యాపారంలో ఎలాంటి తగ్గుదల లేదు, ఎల్ఐసీ పెట్టుబడులకు ఎలాంటి నష్టమూ లేదు, పైపెచ్చు గత సంవత్సరం కన్నా మెరుగైన స్థితిలోనే ఎల్ఐసీ కొనసాగుతున్నది. అయినప్పటికీ వాటా విలువ తగ్గిపోవడానికి కారణమేంటి? వాటాల ఉపసంహరణ ద్వారా ఎల్ఐసీకి గానీ లేదా స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టే వారికి గానీ ఎలాంటి ఉపయోగం లేదని ముందునుంచీ చెప్పిన ఏ.ఐ.ఐ.ఈ.ఏ వాదన నేడు రుజువైంది.

పాలసీదారులకు సాటిలేని సేవలు అందించడం, సంస్థ బ్రాండ్ అంబాసిడర్‌గా సంస్థ అన్ని విజయాలనూ సమాజంలో ప్రచారం చేయడం ఏ.ఐ.ఐ.ఈ.ఏ విజయాలకు మూలం. ప్రభుత్వ రంగంపై, కార్మికహక్కులపై జరుగుతున్న పాలకుల దాడి నయా ఉదారవాద అజెండాలో భాగమేనని బీమా ఉద్యోగులు ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. నిత్య చైతన్యంతో, జాగరూకతతో విశాల కార్మికోద్యమంలో భాగస్వాములు కావాలి. 19.1.2023న జాతీయీకరణ ఆర్డినెన్స్ రోజును పురస్కరించుకుని ఎల్ఐసీని ప్రభుత్వ రంగంలో మరింత బలోపేతం చేసేందుకు, ప్రభుత్వ దాడిని తిప్పికొట్టేందుకు సిద్ధమవ్వాలి. ఇందుకు పాలసీదారులతో పాటు విశాలమైన ప్రజా మద్దతును కూడగట్టాలి. ఎల్ఐసీని కాపాడాలి.

సెల్:9441797900



నేపాల్ విమాన ప్రమాదాలకు బాధ్యులెవరు?

ఎత్తైన ఎవరెస్టు హిమగిరి శ్రేణులు, భయానక లోయలు, ప్రకృతి అందాల విందులు, పర్వతారోహకుల సాహస గుంపులు, పర్యాటకుల సందడుల నడుమ నిత్యం నేపాల్ విమానాశ్రయాలు నిండుకుండలను తలపిస్తుంటాయి. గత ఆదివారం రోజున 72మంది ప్రయాణీకులతో దిగడానికి సిద్ధంగా ఉన్న నేపాలీ 'యతి ఏయిర్‌లైన్స్' విమానం దురదృష్టకరంగా కొండ ప్రాంతంలో కూలడం, మంటలు చెలరేగడంతో 70ప్రాణాలు క్షణాల్లో గాల్లో కలవడం అత్యంత విచారకరం. పర్యాటకమే జీవనాధారమైన హిమపర్వత నేపాల్ దేశంలో ఇలాంటి విమాన ప్రమాదాలు గతంలో కూడా జరిగిన చరిత్ర ఉంది. రాజధాని ఖాట్మండ్ నుంచి పర్యాటక ప్రదేశమైన 'పోఖార అంతర్జాతీయ విమానాశ్రయాని'కి బయలుదేరిన విమానం మరో ఐదు నిమిషాల్లో లాండ్ అవుతుందనగా క్షణాల్లో అగ్నిరవ్వల నడుమ బొగ్గుగా మారడం దుఃఖదాయకం.

ప్రపంచవ్యాప్త విమాన ప్రమాదాలు

గత మూడు దశాబ్దాల్లో 52 నేపాలీ విమానాలు కుప్పకూలడం, అందులో 720మంది ప్రాణాలు కోల్పోవడం జరిగి పోయింది. 1990-2023 మధ్య కాలంలో విమాన ప్రమాదాలు జరిగిన 207 దేశాల జాబితాలో నేపాల్ 33వ స్థానంలో నిలిచింది. అత్యధికంగా అమెరికాలో 1,578 విమాన ప్రమాదాలు, రష్యాలో 464ప్రమాదాలు, కెనడాలో369 ప్రమాదాలు నమోదై తొలి మూడు స్థానాలను దక్కించు కున్నాయి. ఇండియా 99విమాన ప్రమాదాలతో 13వ స్థానంలో నిలిచింది. 207 దేశాల ప్రమాద మరణాల జాబితాలో అమెరికాలో జరిగిన ప్రమాదాల్లో 5,445 మంది, రష్యాలో 2,730 మంది, ఇండోనేషియాలో 2,171 మంది, ఇండియాలో 1,020 మంది (7వ స్థానం) మరణించారు. విమాన ప్రమాదాల్లో మరణించిన ప్రయాణీకుల సంఖ్యలో నేపాల్ 12వ స్థానంలో ఉంది. అమెరికాలో విమాన ప్రయాణీకుల రద్దీ, విమానాల సంఖ్య అత్యధికంగా ఉండడంతో ప్రమాదాల సంఖ్య అధికంగా కనిపిస్తున్నది. అమెరికాలో 1990-2023 మధ్య 324 మిలియన్ల విమానయానాలు, చైనాలో 57 మిలియన్ల విమానయానాలు జరిగాయి.

నేపాల్‌లో విమానాల సంఖ్యతో (0.9 మిలియన్లు) పాటు ప్రయాణీకుల సంఖ్య కూడా స్వల్పంగా ఉన్నప్పటికీ ప్రమాదాలు, మరణాల రేటు(720 మరణాలు) అధికంగా నమోదు కావడం విచారకరం. నేపాల్‌తో పాటు నైజీరియా, పాకిస్థాన్, అంగోలా, శ్రీలంక దేశాల్లో కూడా ప్రమాదాలు, మరణాల రేటు అధికంగా ఉన్నాయి. గత మూడు దశాబ్దాల్లో నేపాల్‌కు చెందిన 'యతి ఏయిర్‌లైన్స్'కు చెందిన ఆరు ప్రమాదాల్లో 99మంది మరణించగా, 'తారా ఏయిర్‌లైన్స్'కు చెందిన ఆరు ప్రమాదాల్లో 67మంది, 'అగ్ని ఏయిర్‌లైన్స్'కు చెందిన రెండు విమాన ప్రమాదాల్లో 29 మంది, 'నెకాన్ ఏయిర్‌లైన్స్'కు చెందిన మూడు ప్రమాదాల్లో 20మంది ప్రయాణీకులు, 'సీతా ఏయుర్‌లైన్స్'కు చెందిన రెండు ప్రమాదాల్లో 19మంది, 'ఎవరెస్ట్ ఏయుర్‌లైన్స్'కు చెందిన ఒక ప్రమాదంలో 19మంది, 'బుద్ధ ఏయిర్‌లైన్స్'కు చెందిన ఒక ప్రమాదంలో 19మంది, 'స్కైలైన్ ఏయుర్‌లైన్స్'కు చెందిన రెండు ప్రమాదాల్లో 14మంది ప్రయాణీకులు మరణించారు.

నేపాల్‌లో విమాన ప్రమాదాలకు కారణాలు

1952-2022 వరకు నేపాల్‌లో జరిగిన విమాన ప్రమాదాలు పర్వత శ్రేణుల్లో దట్టమైన మబ్బుల కారణంగా కుప్పకూలడం గమనించారు. ప్రస్తుత విమాన ప్రమాదం ఇరుకైన కొండల మధ్య జరగడం, తక్కువ రన్‌వే కలిగిన ఏయిర్‌పోర్టులతో విమాన లాండింగ్ పైలెట్లకు సవాళ్ళుగా నిలవడంతో ప్రమాదాలు నిత్యకృత్యం అవుతున్నాయి. పర్వత ప్రాంత నేపాల్‌లో విదేశీ పర్యాటకుల, పర్వతారోహకుల రద్దీ అధికంగా ఉంటుంది. ఎత్తైన కొండలు, ఇరుకైన కొండ మలుపుల మార్గాలు, సంక్లిష్ట రన్‌వేలు, పైలెట్ల అధిక పని ఒత్తిడి, నిర్వహణ లోపాలు, శిక్షణ కొరవడిన విమానయాన సిబ్బంది, ప్రమాణాలను గాలికి వదిలేయడం లాంటి పలు కారణాలు ప్రమాదాలకు ఆజ్యం పోస్తున్నాయి. హిమాలయ దేశంలో జరిగిన ప్రస్తుత విమాన ప్రమాదంలో ఐదుగురు భారతీయులు కూడా ఉన్నారు. వరుస ప్రమాదాలతో అపకీర్తి పాలవుతున్న నేపాల్ ప్రభుత్వం తక్షణమే విమానయాన సురక్ష చర్యలను చేపట్టాలి. పర్యాటకులను ఆకర్షించడానికి బదులు ప్రమాదాల నివారణకు శ్రద్ధ వహించాలి. నవ్వుతూ, కేరింతలు కొడుతూ ల్యాండింగ్‌కు సిద్ధంగా ఉన్న ప్రయాణికులు క్షణాల్లో అగ్నికి ఆహుతి కావడం దిగ్భ్రాంతికరం. వరుస విమాన ప్రమాదాలకు నేపాల్ ప్రభుత్వం బాధ్యత వహించాలి. బ్లాక్‌బాక్స్ విశ్లేషణల పేరుతో కాలయాపన చేయవద్దు. దర్యాప్తు సంఘాల నివేదికలు బుట్టదాఖలా చేయరాదు. వాతావరణ వైవిధ్యమని, భౌగోళిక ప్రాంతమని సాకులు చెప్పకుండా ఈ ప్రమాద పరిమాణాన్ని గుర్తించి నేపాల్ తగు చర్యలు చేపట్టాలి. తమ దేశ విమాన ప్రయాణాలకు భద్రత గొడుగును పట్టి పర్యాటకుల ప్రాణాలకు రక్షణ కల్పించి పర్యాటక పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలి.

సెల్: 9949700037


డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి

మూఢత్వాన్ని చెండాడిన వేమన

ప్రజలలో పాతుకుపోయిన అసాంఘిక మూఢత్వాన్ని నిట్టనిలువునా చీల్చి చెండాడినవాడు ప్రజాకవి వేమన. దాదాపు మూడు శతాబ్దాలు గడుస్తున్నా వేమన కవిత్వం ఏమాత్రం చెక్కుచెదరలేదు. గతం కన్నా ఇప్పుడే వేమన కవిత్వ ప్రాసంగికత, ఆవశ్యకత పెరుగుతున్నది.

'రాతి బొమ్మకేల రంగైన వలువలు / గుళ్ళు గోపురములను కుంభములను / కూడుగుడ్డ తాకోరునా దేవుడు / విశ్వదాభిరామ వినురవేమ.' ప్రజల కష్టార్జితమైన ప్రభుత్వ ధనాన్ని వందల వేల కోట్ల రూపాయలు గుళ్ళు, గోపురాలకు వెచ్చించే పాలకుల దుష్టబుద్ధికి ఇది చెంపపెట్టు కాదా..? మతాన్ని, ప్రజల్లో పరివ్యాప్తమైన మూఢభక్తిని ఆసరాగా చేసుకుని పాలకులు ఓట్లకోసం ప్రజలతో ఆడే చెలగాటమేగా ఇది.


కె శాంతారావు

ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ కారణాల రీత్యాగాని జనవరి 19వ తేదీని వేమన జయంతిగా అధికార హోదాలో ప్రకటించడానికి ముందుకు రావడం ముదావహం. తత్సంబంధిత ఉత్తర్వును గత డిసెంబరు 30న విడుదల చేసింది. ఆధునిక యువత, పర్యాటకం, సాంస్కృతికశాఖ నివేదిక ననుసరించి ఇక నుండి ప్రతి ఏటా వేమన జయంతిని ఉత్సవంగా జరుపు కోవచ్చని తెలిపింది. నేడు జరిగేది 351వ జయంతి.


వేమన తెలుగువారందరూ గర్వపడే కవి. పండిత పామరులకైనా, ఆబాల గోపాలానికైనా వేమనపద్యం రానివారు బహుశ ఉండరేమో..! తెలుగు జీవితాల్లో వేమన కవిత్వం అంతగా పెనవేసుకుపోయింది. కవిత్వానికి ప్రాతిపదిక, ప్రామాణికం దేవతార్చన కాదని, మానవ సామాజిక జీవన వాస్తవమేనని కుండబ్రద్దలు కొట్టాడు. ఓ సత్యాన్వేషిగా, నిత్యాన్వేషిగా, నిత్యం మనుషుల మధ్య తిరుగాడుతూ మానవ జీవన సత్యాలనే అలతి అలతి పదాలతో నిర్భయంగా చెప్పాడు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రగతి శీలురు, హేతువాదులు, శాస్త్ర విజ్ఞాన ప్రచారకులు ఉత్సాహంతో ముందుకు అడుగిడుతున్నారు. పాఠశాల విద్యార్థులచే వేమన పద్యాలను చదివిస్తున్నారు. కళాశాలలో వేమన భావాలను చర్చకు పెడుతున్నారు. అనంతపురంలో వేమన ఫౌండేషన్ ఏర్పడి బహుముఖ కార్యక్రమాలు చేపడుతున్నది.

వేమన తెలుగువారందరూ గర్వపడే కవి. పండిత పామరులకైనా, ఆబాల గోపాలానికైనా వేమనపద్యం రానివారు బహుశ ఉండరేమో..! తెలుగు జీవితాల్లో వేమన కవిత్వం అంతగా పెనవేసుకుపోయింది. కవిత్వానికి ప్రాతిపదిక, ప్రామాణికం దేవతార్చన కాదని, మానవ సామాజిక జీవన వాస్తవమేనని కుండబ్రద్దలు కొట్టాడు. తిక్కన, వేమన, గురజాడలు మహాకవి శ్రీశ్రీకి కవిత్రయం. మధ్యముడు వేమన.

సి.పి.బ్రౌన్‌దొర వెలిగించిన వేమన కవిత్వ కాగడాను పరిశోధకులు ఆరుద్ర, ఆచార్య ఎన్. గోపి వంటివారు ఎత్తిపట్టారు. మర్రిచెట్టు వంటి మహావృక్షమైనా విత్తునుండే మొలకెత్తే రీతిలో అనంతభావాన్ని అల్పాక్షరాల్లో పూరించేలా వందల, వేల పద్యాలు రచించాడు వేమన. ప్రక్షిప్తాలు ఎన్ని ఉన్నా నిక్షిప్తాలకూ కొదవలేదు. కవిత్వానికి పాండిత్య ప్రకర్ష అవసరం లేదని తేల్చిచెప్పాడు. ఓ సత్యాన్వేషిగా, నిత్యాన్వేషిగా, నిత్యం మనుషుల మధ్య తిరుగాడుతూ మానవ జీవన సత్యాలనే అలతి అలతి పదాలతో నిర్భయంగా చెప్పాడు. మట్టిమనుషులు మట్టిపరిమళాన్ని అనుభవించకపోతే ఎలా? తాను అనుభవిస్తూ ఇతరులు అనుభవించేలా చేయగలిగిన గొప్ప దార్శనికుడు వేమన.

భూమిలోన పుట్టు భూసారమెల్లను / తనువులోన పుట్టు తత్వంబు ఎల్లను / శ్రమలోన పుట్టు సర్వంబు తానౌను / విశ్వదాభిరామ వినురవేమ. మానవ జీవన సారమంతా ఈ చిట్టి పద్యంలో ఇమిడిపోయింది.



నాలుగేండ్ల క్రితం స్వీడన్ బాలిక గ్రేటా థన్‌బెర్గ్ ప్రపంచ నేతలనే ప్రశ్నించింది. వేల సంవత్సరాలుగా సమస్త జీవరాసులకు ఆలవాలంగా ఉన్న ఈ భూమిని కాలుష్యంతో కాసారం చేయడానికి మీ కెవరిచ్చారు హక్కు? మా అందమైన కలలను, భవితను కొల్లగొట్టడానికి మికెంత ధైర్యం? ఇప్పటికీ సరైన సమాధానం చెప్పలేక అగ్రనేతలు ముఖం చాటేస్తున్న వైనాన్ని లోకం కళ్లరా చూస్తూన ఉన్నది. అప్పటి ధర్మసూక్ష్మానికి ఇప్పటి ధర్మాగ్రహం ఇది.

వేమన పద్యాలు హృదయాంతరంగాల్లోకి సూటిగా బాణంలా గుచ్చుకుపోతాయి. మార్పుకు సాధనమవుతాయి. అందుకే వేమన సాధకుడు, బోధకుడు, ద్రష్ట స్రష్ట మహాకవి అని ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం అన్నారు. వేమన పద్యాల్లోని తత్వవిలువలకు అబ్బురపడి అప్పుడే ఆంగ్లంలోకి తర్జుమా చేసాడు బ్రౌన్. ఆ తర్వాత సంస్కృతం, కన్నడం, తమిళం భాషల్లోకి అనువాదమయ్యాయి.

1990 నుండి ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రయివేటీకరణ విధానాలు ఎల్లెడలా ముమ్మరం అయ్యాయి. ద్రవ్య పెట్టుబడితో యావత్ ప్రపంచమే బహుళ జాతి సంస్థల గుప్పెట్లో బంధీ అయి పోయింది. పాలకులు ఏ జాతి మతం వారైనా వారి కనుసన్నల్లో నడవాల్సిందే. కార్పొరేట్ దిగ్గజాలకు ఊడిగం చేయాల్సిందే. చదువులు ప్రజావిముక్తికి గాక ప్రజా దోపిడీకే సహకరిస్తాయి. అది స్థూల రూపమైతే, దాన్నే సూక్ష్మరూపంలో ఇలా చెప్పాడు వేమన.

కులము గలవాడు, గోత్రము కలవాడు / విద్య చేత విర్రవీగువాడు / పసిడిగల వాని బానిస కొడుకులు రా/ విశ్వదాభిరామ వినురవేమ.

అలాగే అశాస్త్రీయ భావజాలం ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతున్నది. జాతకాలు, ముహూర్తాలు, జోతిష్యం చివరకు క్షుద్రపూజలూ విద్యావిధానంలో చోటు చేసుకున్న చేటు కాలమిది.

విప్రులెల్ల జేరి వెర్రి కూతలు గూసి / సతి పతులను గూర్చి సమ్మతమున / ముని ముహూర్తముంచ ముండెట్లు మోసెరా / విశ్వదాభిరామ వినురవేమ.

ఇంత నిక్కచ్చి తత్వంగా విమర్శ ఉంటుంది గనుకనే మనువాదులకు ఇప్పటికీ మింగుడుపడడు వేమన,

మాల వాని నేల మరి మరి నిందింప / ఒడలునున్న మాంసమొక్కటి కాదె / వానిలోన వెలుగు వాని కులం బేది / విశ్వదాభిరామ వినురవేమ.

ఇలా వర్ణ వ్యవస్థపైనా, అస్పృశ్యతపైనా నాడే కవితా ఖడ్గాన్ని ఝళిపించాడు.

'ఉర్వివారికెల్ల నొక్క కంచము బెట్టి / పొత్తుగుడిపి కులము పొలియచేసి / తలను చేయ బెట్టి తగనమ్మ జెప్పరా / విశ్వదాభిరామ వినురవేమ'

లోకమంతా ఒక ఇల్లై లోకులంతా ఒక కుటుంబమైతే పంక్తిబాహ్యులు ఎవరుంటారు? అందరూ ఒక కంచాన భుజిస్తే జాతి, మత, కుల, వర్ణబేధాలకు తావే ఉండదు. సఖ్యత నెలకొంటుంది. సమానత్వం పాదుకుంటుంది అని సమతా ధర్మాన్ని ప్రభోదిస్తాడు వేమన. దీనిని షట్ దర్శనాల, సకల మతాల సారంగా అభివర్ణిస్తాడు ఆరుద్ర.

లోకమంతా ఒక ఇల్లై లోకులంతా ఒక కుటుంబమైతే పంక్తిబాహ్యులు ఎవరుంటారు? అందరూ ఒక కంచాన భుజిస్తే జాతి, మత, కుల, వర్ణబేధాలకు తావే ఉండదు. సఖ్యత నెలకొంటుంది. సమానత్వం పాదుకుంటుంది అని సమతా ధర్మాన్ని ప్రభోదిస్తాడు వేమన. దీనిని షట్ దర్శనాల, సకల మతాల సారంగా అభివర్ణిస్తాడు ఆరుద్ర.


ఇలా సమాజంలోని మూల మూలలకు చొచ్చుకుపోయి ప్రజల అజ్ఞానాంధకారం తొలగించేందుకు అహరహం కృషి చేసాడు వేమన. నిండైన మనస్సుతో ప్రజా శ్రేయస్సు కొరుకునే వారికి నిజమైన మార్గదర్శకుడయ్యాడు. ప్రజల నాల్కలపై సుకవిగా చిరకాలం జీవిస్తూనే ఉంటాడు.

(నేడు వేమన జయంతి)

సెల్: 9959745723

బఠానీతో పసందుగా

గింజధాన్యాలైన పచ్చి బఠానీలు సీజనల్‌గా లభిస్తాయి. వాటిని సీజన్ ప్రకారం కచ్చితంగా తినాలి. ఎండు బఠానీల కన్నా పచ్చి బఠానీలు తినడం వల్ల చాలా ఉపయోగాలున్నాయి. ఇవి మంచి వింటర్ డైట్ అని చెప్పాలి. వీటిలో ఫ్లేవనాయిడ్స్, ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె పుష్కలంగా ఉంటాయి.ఇవి తినడం వల్ల గుండెకు ఎంతో మంచిది. గుండె వ్యాధులు, గుండె పోటు రాకుండా ఇవి అడ్డుకుంటాయి. దీనిలో ఫైబర్ కంటెట్ కూడ అధికంగా ఉంటుంది. వీటిని తినడం జీర్ణక్రియ సక్రమంగా జరిగి మలబద్ధకం తగ్గుతుంది. డయాబెటిస్ రోగులకు ఇది మంచి ఆహారం. కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా ఇవి తగ్గిస్తాయి. ఎముకలకు ఇవి బలాన్నిస్తాయి. వీటిని తినడం వల్ల మల బద్ధకం సమస్య కూడా దరిచేరదు. పచ్చిబఠాణీలతో కొత్త రెసిపీ ఎలా చేయాలో నేర్చుకుందాం.



దోశ



కావాల్సిన పదార్థాలు: పచ్చిబఠాణీలు - కప్పు, శెనగపిండి - అరకప్పు, ఉల్లిగడ్డ - ఒకటి, అల్లం - చిన్న ముక్క, వెల్లుల్లి రెబ్బలు - అయిదు, పచ్చిమిర్చి - మూడు, కొత్తి మీర - కట్ట, ఉప్పు - తగినంత, నూనె - దోశ వేయడానికి సరిపడా.

తయారీ విధానం: పచ్చి బఠానీలను పరిశుభ్రంగా కడిగి మిక్సీ గిన్నెలో వేయాలి. వెల్లుల్లి, అల్లం, ఉల్లి గడ్డ తరుగు, పచ్చిమిర్చి, కొత్తి మీర కూడా వేసి కాస్త నీళ్ల పోసి మెత్తగా రుబ్బాలి. పచ్చి బఠాణీల రుబ్బుని ఒక గిన్నెలో పెట్టుకోవాలి. ఇప్పుడు అందులో శెనగపిండి, ఉప్పు కూడా వేసి కలపాలి. దోశ వేసేంత జారుడుగా అనిపించకపోతే రుబ్బులో కాస్త నీళ్లు కలుపుకోవచ్చు. జీలకర్ర కూడా కలుపుకుంటే చాలా మంచిది. స్టవ్‌పై పెనం పెట్టి నూనె వేయాలి. నూనె వేడెక్కాక పలుచటి దోశెల్లా వేసుకోవాలి. రెండు వైపులా కాల్చుకుని టమాటా చట్నీతో తింటే టేస్టు అదిరిపోతుంది.

టేస్టీ రొట్టె



కావాల్సిన పదార్థాలు: బియ్యప్పిండి - కప్పు, పచ్చి బఠాణీ - కప్పు, పచ్చి మిర్చి - రెండు, జీలకర్ర - టీ స్పూను, ఉల్లిగడ్డ - ఒకటి, కొత్తిమీర తరుగు - రెండు స్పూన్లు, కరివేపాకులు - ఒక రెమ్మ ఉప్పు - రుచికి సరిపడా, నూనె - ఒక టీస్పూను.

తయారీ విధానం: పచ్చి బఠాణీలను ఉడికించి నీళ్ల వడకట్టాలి. చేత్తో వాటిని మెత్తగా మెదుపుకోవాలి. కష్టమనుకుంటే మిక్సీలో కచ్చాపచ్చాగా రుబ్బుకున్నాచాలు. ఆ మొత్తం మిశ్రమాన్ని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో బియ్యప్పిండి బాగా కలపాలి. ఉల్లిగడ్డ తరుగు, పచ్చిమిర్చి తరుగు, కరివేపాకు, కొత్తిమీర, జీలకర్ర, ఉప్పు కూడా వేసి ముద్దలా కలుపుకోవాలి. గారెలా పిండి ఎంత గట్టిగా కలుపుకుంటామో అలా కలుపుకోవాలి. ఒక పాలిథిన్ లేదా అరిటాకుకు కాస్త నూనె రాసి బూరె సైజులో చిన్న ముద్ద తీసుకోవాలి. కవర్ పై పెట్టి చేత్తో ఒత్తుకోవాలి. మధ్యలో చిన్న చిన్న రంధ్రాలు పెట్టుకోవాలి. పెనం పై కాస్త నూనె రాసి ఒత్తు కున్న రోటీని పెనంపై వేయాలి. చిన్న మంట మీద రెండు వైపులా కాల్చుకోవాలి. దీని రుచి చాలా బాగుంటుంది.

పరాటా

కావాల్సిన పదార్థాలు: గోధుమ పిండి - ఒక కప్పు, పనీర్ ముక్కలు - రెండు కప్పులు, పచ్చిబఠానీలు - రెండు కప్పులు, పచ్చిమిర్చి - మూడు, గరం మసాలా - అరస్పూను, జీలకర్ర పొడి - అరస్పూను, కారం - అర స్పూను, ఉప్పు - రుచికి సరిపడా, నూనె - తగినంత, కొత్తిమీర తరుగు- రెండు స్పూన్లు.



తయారీ విధానం: మెత్తని చపాతీలను పిల్లలు ఇష్టంగా తింటారు. వాటిని మరింత పోషకాహారంగా మారిస్తే చాలా మంచిది. దీనికోసం గోధుమపిండిని ఎప్పటిలాగే చపాతీ ముద్దలా కలుపుకోవాలి. కలిపి ఒక గిన్నెలో వేసి మూత పెట్టి పదినిమిషాలు పక్కన పెట్టుకోవాలి. ముద్ద కలిపేటప్పుడు కాస్త నూనె వేసి కలిపితే మెత్తగా వస్తాయి. ఇప్పుడు ఉడకబెట్టిన పచ్చి బఠాణీలు, పనీర్ ముక్కలు, కొత్తిమీర తరుగు, పచ్చిమిర్చి తరుగు, జీలకర్ర పొడి, గరం మసాలా, కారం, ఉప్పు అన్నీ వేసి బాగా కలపాలి. పనీర్‌ని, బఠాణీలను చేత్తో నొక్కి మెత్తటి ముద్దలా చేయాలి. ఇప్పుడు చపాతీ ముద్దని తీసుకుని చిన్న పూరీలా ఒత్తి దాని మధ్యలో బఠాణీ-పనీర్ మిశ్రమాన్ని పెట్టి మడతబెట్టేయాలి. దాన్ని గుండ్రంగా ఒత్తుకుని పెనంపై రెండు వైపులా కాల్చుకోవాలి.

టమాటా - బఠాణీ కూర



కావల్సిన పదార్థాలు: టమోటాలు - పావుకిలో, పచ్చిబఠాణీలు - వంద గ్రాములు, నూనె - పెద్ద గరిటెడు, ఉల్లిగడ్డలు - నాలుగు, పచ్చిమిర్చి - పది, వెల్లుల్లి - నాలుగు రెబ్బలు, పసుపు - చిటికెడు, కొత్తిమీర - రెండు చిన్నకట్టలు, ఉప్పు, కారం - తగినంత.

తయారీ విధానం: పచ్చి బఠాణీలను రాత్రి నానబెట్టి కూర వండే ముందు ఉడకబెట్టి వార్చుకోవాలి. టమోటాలు ముక్కలుగా కోసుకోవాలి. ఉల్లిగడ్డ, పచ్చిమిర్చి చీలికలిగా తరగాలి. గిన్నెలో నూనెవేసి కాగాక వెల్లుల్లి వేసి తాలింపు పెట్టి ఉల్లిగడ్డ, పచ్చిమిర్చి ముక్కలు వేసి ఎర్రగా వేపాలి. తర్వాత టమోటా ముక్కలు, బఠాణీలు వేసి ఒక్కసారి కల తిప్పి పసుపు, ఉప్పు, కారం వేసుకోవాలి. మరోసారి కల తిప్పి మూత పెట్టాలి. టమోటా ఉడికాక కొత్తిమీర తరుగు వేసి రెండు నిముషాలు ఉంచి దించాలి.

నడిస్తే గుండెకు మంచిది



వయసుతో సంబంధం లేకుండా హఠాత్తుగా ప్రాణాలు తీసేస్తుంది గుండె నొప్పి. అది ఎప్పుడు ఎలా వస్తుందో ఎవరూ చెప్పలేరు. అందుకే ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మరీ ముఖ్యంగా వృద్ధులు తమ ఆరోగ్యం మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. వారిలో వయసు రీత్యా వచ్చే వ్యాధులు, గుండెపోటు ప్రభావాలు ఎక్కువగా ఉంటాయి. వాటి నుంచి బయట పడాలంటే వృద్ధులు రోజుకి 6000 నుంచి 9000 అడుగులు నడిస్తే గుండె పోటు, స్ట్రోక్‌తో బాధపడే అవకాశం 40 నుంచి 50 శాతం తక్కువగా ఉంటుందని తాజా అధ్యయనం తేల్చింది.

- యూఎస్ జర్నల్ ప్రచురించిన పరిశోధన ప్రకారం వృద్ధులు క్రమం తప్పకుండా వాకింగ్ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. 18 ఏండ్లు పైబడిన 20,152 మంది వ్యక్తుల మీద జరిపిన ఎనిమిది అధ్యయనాల డేటా ఆధారంగా ఈ ఫలితం వెల్లడించారు. వాళ్ళ నడకని ఒక పరికరం ద్వారా కొలిచి ఆరు సంవత్సరాలకి ఒకసారి వారి ఆరోగ్యాన్ని పరిశీలించారు. 60 ఏండ్లు పైబడిన వాళ్ళు రోజుకి 9 వేల అడుగులు నడిస్తే వారిలో హృదయ సంబంధ వ్యాధుల ముప్పు తక్కువగా ఉందని గ్రహించారు. వేగంగా కాకుండా నెమ్మదిగా నడవటం వల్ల మరిన్ని ప్రయోజనాలు పొందవచ్చని పరిశోధకులు వెల్లడించారు.
- ఇది యువకుల్లో కార్డియో వాస్కులర్ ప్రమాదానికి సంబంధించి ఎటువంటి సంబంధం లేదని అధ్యయనం తెలిపింది. అధిక రక్తపోటు, ఊబకాయం, మధుమేహం వంటివి సంవత్సరాల తరబడి ఉండటం వల్ల మరిన్ని ఆరోగ్య ప్రమాదాలతో ముడి పడి ఉన్నట్టు తెలిపారు. గతంలోని నడక ప్రాధాన్యత తెలుపుతూ మరికొన్ని అధ్యయనాలు వచ్చాయి. ప్రతిరోజు 10 వేల అడుగులు వేసే వారిలో క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గిపోతుందని వెల్లడించాయి. అలాగే రెండు వేల అడుగులు వేస్తే అకాల మరణం సంభవించే అవకాశం 9 నుంచి 11 శాతం తగ్గుతుంది. గుండె సంబంధిత సమస్యలు తగ్గుముఖం పడతాయి.

వాకింగ్ వల్ల ప్రయోజనాలు: నిత్యం వాకింగ్ చేయడం వల్ల కీళ్ళు బాగా పని చేస్తాయి. శరీరం ఆక్సిజన్‌ని ఎక్కువగా గ్రహిస్తుంది. అది రక్తంలో చేరి ఊపిరితిత్తులకు అందుతుంది. దీని వల్ల ఊపిరితిత్తుల్లో ఉండే టాక్సిన్లు వ్యర్థాలని బయటకి పంపిస్తుంది. రెగ్యులర్‌గా వాకింగ్ చేయడం వల్ల శరీరంలో ఎండార్ఫిన్లు హార్మోన్లు విడుదల అవుతాయి. ఇవి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రోజు నడవటం వల్ల బరువు తగ్గేందుకు సహాయపడుతుంది. నడిచేటప్పుడు చేతులు ముందుకు వెనుకకి కదిలించడం వల్ల రక్తప్రసరణ బాగా జరుగుతుంది. నడుస్తూనే మధ్య మధ్యలో జాగింగ్, రన్నింగ్ వంటివి చేయడం కూడా మంచిది.

మాట వినకపోతే..?



సహ విద్యార్థులతో కొందరు పిల్లలు తరచూ గొడవ పడతారు. తోటిపిల్లల పెన్సిల్, పెన్ వంటి వస్తువులను ఇంటికి తీసుకొచ్చేస్తారు. హోంవర్క్ పూర్తిచేయకుండానే చేశామంటారు. చిన్నచిన్న విషయాలకే అబద్ధాలు చెబుతుంటారు. దీంతో పిల్లలను మంచి మార్గంలో నడిపించడానికి తల్లిదండ్రులు చేయి చేసుకొంటారు. బెదిరిస్తారు. నయానాభయానా మార్చడానికి ప్రయత్నిస్తారు. కొందరు పిల్లలు భయపడి దారిలోకి వచ్చినా, మరికొందరు మాత్రం అలాగే ప్రవర్తిస్తుంటారు. క్రమేపీ ఏ శిక్షకూ భయపడరు. పెద్దల పట్ల పూర్తి నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తారు. ఇలాంటి వారిలో మార్పు ఎలా తీసుకురావాలో చూద్దాం...

- పిల్లల ప్రవర్తనకు ఇంటివాతావరణం, తల్లిదండ్రుల వ్యవహారశైలి, స్నేహితుల ప్రభావం వంటివి కారణాలవుతాయి. ఇంట్లో పెద్దల ప్రవర్తన, అమ్మానాన్నల అనుబంధం, వారు చూపించే ప్రేమ వంటివన్నీ చిన్నారులు గమనిస్తారు. తాము ప్రేమరాహిత్యానికి గురవుతున్నట్టు గుర్తించినా, పెద్దవాళ్లు తమకు సమయాన్ని కేటాయించక పోయినా.. ఆ పసి మనసులు గాయపడతాయి. తల్లిదండ్రులు కోరినట్టు తాము ఉండకుండా, వారి ఏకాగ్రతను తమవైపు తిప్పుకొనే ప్రయత్నాలు మొదలుపెడతారు. ఏదోలా ప్రత్యేకంగా కనిపిస్తేనే వారు తమను చూస్తారని భావించి తమకు నచ్చినట్లు నడుచుకోవడం మొదలు పెడతారు.
- చిన్నారులకు వీలైనంత ఎక్కువ సమయాన్ని కేటాయించాలి. స్కూల్ లేదా స్నేహితుల గురించి రోజూ పిల్లలతో మాట్లాడాలి. వారు చెప్పేది పూర్తిగా వినాలి. అప్పుడే వారి సంతోషాలు, సమస్యల గురించి తెలుసుకోవచ్చు. కొన్నిసార్లు తరగతిలో పాఠ్యాంశాలను పిల్లలు అనుసరించలేక పోవచ్చు. మరికొన్నిసార్లు ఉపాధ్యాయులు, సహ విద్యార్థుల నుంచి అవహేళనలు ఎదుర్కోవచ్చు. ఇవన్నీ తెలియాలంటే పిల్లలతో పెద్దవాళ్లు స్నేహం చేయాలి. సమస్యలను పరిష్కరించుకోవడం నేర్పాలి. కష్టం వస్తే చెప్పుకోవడానికి స్నేహితుల్లా అమ్మా నాన్న ఉన్నారనే భరోసాను వారి మనసులో నింపగలిగితే చాలు. శిక్షించాల్సిన పని ఉండదు. వారి ప్రవర్తనలో ఏదైనా మార్పు కనిపిస్తే వెంటనే శిక్షించడమే పరిష్కారమని భావించకూడదు. వారెందుకలా చేశారో అనునయంగా అడిగి తెలుసుకోగలగాలి. విషయం పట్ల అవగాహన కలిగించాలి. మెల్లగా దారిలోకి తేవాలి.

ఇట్ల చేద్దాం



కిచెన్ సింక్, ప్లాట్‌ఫామ్, కత్తులు, చాపింగ్ బోర్డు.. వంటి వాటిపై నిరంతరం తేమ ఉండడం వల్ల ఒక్కోసారి నీచు వాసన వస్తుంటాయి. అలాంటప్పుడు నిమ్మచెక్కతో వాటిని రుద్దితే అవి శుభ్రపడతాయి.. చక్కటి సువాసనా వెదజల్లుతాయి. అలాగే ఇత్తడిని మెరిపించడంలో దీనిలోని ఆమ్లగుణాలు సహకరిస్తాయి.

మోడీ ఇంటికే...

(మొదటిపేజీ తరువాయి)

రూ.42 లక్షల కోట్ల ఆస్తులున్నయ్. లక్షలాది మంది ఏజెంట్లు, ఉద్యోగులున్నారు. కానీ అప్పనంగా ఇష్టమొచ్చినట్టు షావుకార్లకు అమ్ముతామని ఉవ్విళ్లూరుతున్నవ్. ఎల్ఐసీ కార్మికులు, మిత్రులు సింహాల్లా గర్జించండి. బీఆర్ఎస్‌ను బలపరచండి. ఎల్ఐసీని రక్షించుకుందాం'అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

మరో ఉద్యమానికి సిద్ధం

'విద్యుత్ రంగాన్ని ప్రభుత్వరంగంలోనే ఉంచుతాం.. ఇదే బీఆర్ఎస్ విధానం. కరెంటు కార్మికులారా.. పిడికిలి బిగించాలి. 75 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో నిండా నీళ్లున్నా.. మంచినీళ్లివ్వలేని అసమర్థ పాలకులు కావాలా?. కరెంటు ఇవ్వరు. మంచినీళ్లివ్వరు. జలవిద్యుత్‌లో లక్ష మెగావాట్లను ఉత్పత్తి చేసే అవకాశమున్నది. దేశంలో కోసి, గండకీ నదులు పారుతున్నా కరువు, వరదలతో బీహార్ ఉన్నది. సువిశాల భారతదేశంలో ఒక్క ప్రాజెక్టు ఉందా?. ఇది ప్రశ్నించడానికి, చైతన్యం తేవడానికి పుట్టిందే బీఆర్ఎస్. ఆరునూరైనా తెలంగాణ ఉద్యమం తరహాలో భారతదేశంలో ఉద్యమం చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. పాలకులతో కొట్లాడతాం. బకెట్ నీళ్ల కోసం చెన్నై నగరం అర్రులు చాచాలా?. వాటిపై సినిమాలు వచ్చినా మనకు సిగ్గు రాదా?. 'సట్లెజ్ ఉప నదులపై పంజాబ్, హర్యానా తన్నుకుంటయ్. మహానది నీళ్ల గురించి ఒడిశా, ఛత్తీస్‌గఢ్, నర్మద జలాల కోసం గుజరాత్, మధ్యప్రదేశ్, కావేరి జలాల కోసం తమిళనాడు, కర్నాటక, గోదావరి నది మీద మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్ర పంచాయితీ. రాష్ట్రాల మధ్య కేంద్రం కొట్లాట పెడుతున్నది. డొల్ల మాటలు చెప్పే పరిపాలకులు కావాలా? నిజాయితీగా పనిచేసే వారు కావాలా?. మన కాళేశ్వరం కాలేదా?, పాలమూరు అవుతున్నది. సీతారామ ఖమ్మంలో పరుగులు పెడుతున్నది. కష్టాల నుంచి భారత జాతిని విముక్తి చేసేందుకే బీఆర్ఎస్. ఈ దుర్మార్గాలకు కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలే కారణం. ఆ రెండు పార్టీలూ దొందూదొందే. సామాన్యుల గొంతు తడవాలా? ప్రజల పంటపొలాలు పండాలా?. దేశంలో నాలుగు లక్షల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. కానీ ఏనాడూ 2.10 లక్షల మెగావాట్లకు మించి వాడలేదు. దేశంలో ఎక్కడా 24 గంటల ఉచిత విద్యుత్ అమలు కావడం లేదు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే రెండేండ్లలో వెలుగుజిలుగుల భారత్‌ను నిర్మిస్తాం. రైతులకు ఉచిత్ విద్యుత్ అందిస్తాం. దీనికయ్యే ఖర్చు రూ.1.45 లక్షల కోట్లు. కానీ మోడీకి ఇష్టమున్న పెట్టుబడిదారులకు ఎన్‌పీఏల పేరుతో రూ.11 లక్షల నుంచి రూ.14 లక్షల కోట్లు ఇచ్చారు. రైతు ఆత్మహత్యలు సిగ్గుచేటు. రైతుబంధు అమలు చేస్తాం. తెలంగాణ మోడల్‌ను దేశమంతా అమలు చేస్తాం. 'అని కేసీఆర్ అన్నారు.

సంపద ఉన్నా యాచకులం ఎందుకు

'కెనడా నుంచి కంది పప్పు, రూ.లక్ష కోట్ల విలువైన పామాయిల్‌ను దిగుమతి చేసుకోవడం సిగ్గుచేటు. రాజకీయాల్లో గెలుపోటములు సహజం. భారతదేశం లక్ష్యాన్ని కోల్పోయిందా?, దారి తప్పిందా?. ప్రపంచ బ్యాంకు అప్పు తీసుకునే అవసరం లేదు. అమెరికా కాళ్ళు మొక్కాల్సిన పనిలేదు. విదేశీయుల సహాయం వద్దు. దేశంలోని సహజ సంపద ప్రజల సొత్తు. సంపద ఉండి కూడా ఎందుకు యాచకులం కావాలి. భారతదేశ భూభాగం ఎకరాల్లో 83 కోట్ల ఎకరాలు. ఇందులో 41 కోట్ల ఎకరాలు సాగుకు అనుకూలం. 1.40 లక్షల టీఎంసీల నీరుంది. ఇందులో 75 శాతం ఆవిరైపోతే, 75 వేల టీఎంసీలు వినియోగించుకోవచ్చు. కానీ మనం వాడుతున్నది 19 లేదా 20 టీఎంసీలు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో కొన్ని ప్రాజెక్టులు కట్టాం. ఇప్పుడు ఆ ఊసేలేదు. ఉమ్మడి రాష్ట్రంలో బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ వేశారు. 19 ఏండ్లు గడిచింది. ఉలుకూ పలుకూ లేకపోతే తీర్పు వచ్చేదెప్పుడు, డిజైన్లు అయ్యేదెప్పుడు, ప్రాజెక్టులు కట్టేదెప్పుడు, ప్రజలకు సాగు, తాగునీరు అందించేదెప్పుడు. నీళ్లిచ్చేందుకు చాతకాదు. ప్రజలను మాత్రం గోల్‌మాల్ చేస్తున్నారు. మతవిద్వేషాలను పెంచి రెచ్చగొడుతున్నారు. దేశంలో భూమి, నీరుంది. పంటలు పండేందుకు అద్భుతమైన సూర్యరశ్మి ఉంది. దేశంలో ఆపిల్‌తోపాటు మామిడి పండ్లు పండు తాయి. ఇన్ని ఉన్న దేశంలో పిజ్జాలు, బర్గర్లా మనం తినేది. అద్భుతమైన పంటలు పండించి, సాగునీరు అందించి ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీలు పెట్టాలి. కోట్లాది మందికి ఉద్యోగాలు ఇవ్వాలి. బెస్ట్ ఫుడ్ ఆఫ్ చైన్‌గా ఉండాలి.'అని కేసీఆర్ అన్నారు.

సీపీఐ, సీపీఐ(ఎం)తో కలిసి పనిచేస్తాం

'దళితులు ఎవరి కోసం వివక్ష అనుభవించాలి? అందుకే పుట్టింది దళితబంధు పథకం. అంబేద్కర్, కాన్షీరాం బాటలో దళిత జాతి పైకి వచ్చి తీరాలి. దళితబంధు పథకాన్ని ఏటా 25 లక్షల కుటుంబాల చొప్పున దేశమంతా అమలు చేయాలి. మీరు చేయకపోతే మేం చేసి చూపిస్తాం. లింగ వివక్ష పోవాలి. మహిళల పాత్రను అన్నిరంగాల్లో పెంపొందించాలి. మహిళలకు 35 శాతం చట్టసభల్లో రిజర్వేషన్లు ప్రతిపాదిస్తున్నాం. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటుపరం చేస్తామంటున్నారు. మళ్లీ ప్రభుత్వరంగంలోకి తెస్తాం. వ్యవసాయాన్ని సైతం ప్రయివేటీకరణ చేసి మన భూముల్లోనే జీతాలకు ఉండే పరిస్థితిని తెచ్చేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. అధికారంలోకి వస్తే అగ్నిపథ్‌ను కూడా రద్దు చేస్తాం. పాత పద్ధతిలోనే సైనికుల నియామకాలుంటాయి. అసమర్థతను, చాతగాని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకు మత విద్వేషపు మంటలు రేపుతున్నారు. ఉజ్వలమైన భారత్‌ను ఆవిష్కృతం చేసుకునేందుకు బీఆర్ఎస్ ఆవిర్భవించింది. త్వరలోనే బీఆర్ఎస్ విధానాన్ని ప్రజల ముందుంచుతాం. రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు, మాజీ జడ్జీలు 150 మంది వరకు పనిచేసున్నారు. సీపీఐ, సీపీఐ(ఎం) సహా ప్రగతిశీల పార్టీలతో దేశవ్యాప్తంగా బీఆర్ఎస్ కలిసి పని చేస్తుంది. అంతిమ విజయం మనదే. ఈ సభ దేశంలో ప్రబలమైన మార్పునకు సంకేతం కావాలి'అని కేసీఆర్ చెప్పారు.

ప్రజలను విభజించేందుకే సీఏఏ : పినరయి విజయన్



ప్రజాస్వామ్యానికి బీజేపీ ముప్పుగా మారిందని కేరళ సీఎం పినరయి విజయన్ అన్నారు. ప్రజలను విభజించడం కోసమే పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ను కేంద్రం తెచ్చిందన్నారు. దేశాన్ని కులం, మతం పేరుతో నిలువునా చీలుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టి విదేశాలతో ఒప్పందాలు చేసుకుంటున్నారని విమర్శించారు. దేశ సమగ్రతను, న్యాయాన్ని, హక్కులను, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికతత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని చెప్పారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వైఖరితో లౌకికత్వం, రాజ్యాంగం ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాల సమ్మేళనమే భారతదేశమని వివరించారు. కానీ ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాల హక్కులు, అధికారాలను కేంద్రం కాలరాస్తున్నదని విమర్శించారు. కీలక నిర్ణయాల్లో రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. దేశాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ కలిసి పాలిస్తున్నాయని విమర్శించారు. గవర్నర్ల వ్యవస్థను రాజకీయం కోసం వాడుకుంటున్నాయని చెప్పారు. గవర్నర్ల ద్వారా రాష్ట్రాలను నియంత్రించేందుకు కేంద్రం కుట్ర చేస్తున్నదని అన్నారు. విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలను కొని ప్రభుత్వాలను కూల్చేందుకు ప్రయత్నిస్తున్నదని గుర్తు చేశారు. చర్చలు జరగకుండానే చట్టసభల్లో బిల్లులను బలవంతంగా ఆమోదిస్తున్నారు. మాతృభాషను చంపే ప్రయత్నంలో భాగంగానే రాష్ట్రాలపై హిందీని బలవంతంగా రుద్దేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు బీజేపీకి వ్యతిరేకంగా పనిచేయాలన్నారు. మతతత్వం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

గవర్నర్లను ఆడిస్తుంది మోడీనే...

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్



దేశంలో గవర్నర్లు ప్రజా ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్నారు. వారిని ఆడిస్తున్నది ప్రధాని మోడీనే. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న చోట్ల గవర్నర్లు బీజేపీ కార్యకర్తలుగానే వ్యవహరిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. తెలంగాణలో అమలవుతున్న కంటి వెలుగు మంచి కార్యక్రమం. రాష్ట్రంలోని 4 కోట్ల మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు, ఆపరేషన్లు చేస్తున్నారు. దీన్ని తెలంగాణ నుంచి మేం నేర్చుకుంటున్నాం. మా రాష్ట్రాల్లోనూ అమలు చేస్తాం. అలాగే తెలంగాణలోని 33 జిల్లాల్లో 17జిల్లాల్లో సమీకృత కలెక్టర్ కార్యాలయాలు ఏర్పాటు చేశామని చెప్పారు. అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండటం సామాన్యులకు ఉపయోగం. దేశంలో మంచి పనులను ఒకరినుంచి మరొకరు నేర్చుకోవాలి. ఢిల్లీలో మేం మొహల్లా క్లినిక్స్ ఏర్పాటు చేశాం. పంజాబ్‌లోనూ ఏర్పాటు చేశాం. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మా మొహల్లా క్లినిక్స్ చూడడానికి వచ్చారు. బస్తీ దవాఖానా పేరుతో ఇక్కడ ఏర్పాటు చేశారు. తమిళనాడు సీఎం స్టాలిన్ ఢిల్లీ వచ్చి స్కూళ్లు చూసి, తమ రాష్ట్రంలో దాన్ని అమలు చేస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు దాటింది. ఇంకా ఎందుకు వెనకబడి ఉన్నాం? మన దేశంలోని రాజకీయనేతలు సక్రమంగా లేరు. నేను 10వ తరగతి చదివేటప్పుడు కేరళలో స్కూళ్లు, వైద్యం బాగుంటాయనిచదువుకున్నా. మరి దేశవ్యాప్తంగా అవి ఎందుకు బాగాలేవు.మంచి చేస్తున్న ప్రతిపక్షపార్టీల ప్రభుత్వాలను ఎలా ఇబ్బందులు పెట్టాలనే లెక్కలు వేసుకొనే ప్రధాని, దేశాన్ని ఎలా ముందుకు తీసుకెళ్తారు. ఉదయం లేచినదగ్గరి నుంచి ఏ ముఖ్యమంత్రిని ఎలా ఇబ్బంది పెట్టాలి...ఎక్కడ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలి అనే ఆయన ఆలోచిస్తూ ఉంటారు. దేశాన్ని బర్బాద్ చేస్తున్నారు. 2024లో బీజేపీ ప్రభుత్వాన్ని తిరస్కరించాలి. ప్రజలు తమ పిల్లల చదువు, విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగాల కోసం ఆలోచించాలి.

ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదు
పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌సింగ్ మాన్



కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదు. ప్రజలు తిరస్కరించినచోట్ల అడ్డదారుల్లో బై ఎలక్షన్లు తేవడం, గెలవలేకపోతే ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి అధికారంలోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీ లోక్‌తంత్ర పార్టీ కాదు. లూట్‌తంత్ర పార్టీ. దేశాన్ని అన్నిరంగాల్లోనూ లూటీ చేస్తుంది. బీజేపీ అంటే...భారతీయ జుమ్లా పార్టీ. ఎవరైనా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించాలి. లాక్కుంటే, కొనుక్కుంటే రాదు. 8 ఏండ్లుగా ఎర్రకోటపై ప్రధాని చేసే ప్రసంగం ఒకే తరహాలో ఉంటుంది. ఎప్పుడూ ఉపాధి, నిరుద్యోగం గురించే మాట్లాడతారు. ఆ సమస్యలు అధిగమించొద్దని ఎవరు అడ్డుపడ్డారు. దేశంలో కార్పొరేట్ దోపిడీ రాజ్యమేలుతుంది. నదులు, ఎల్ఐసీ, రైల్వే, ఎయిర్‌పోర్టులు సహా అన్నీ అమ్మేస్తున్నారు. తెలంగాణలో అమలవుతున్న కంటివెలుగు కార్యక్రమం బాగుంది. మా రాష్ట్రంలో అమలు చేస్తాం. మంచిని ఎక్కడినుంచైనా నేర్చుకోవచ్చు. కాంగ్రెస్‌కు భవిష్యత్ లేదు. ప్రభుత్వాల ఏర్పాటులో ఎంపీలు, ఎమ్మెల్యేలు తక్కువైతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసుకోవచ్చనే ధీమాలో బీజేపీ ఉంది. 'తక్కువ ధరకు ఎమ్మెల్యేలను అమ్ముతాం' అని కాంగ్రెస్ బోర్డు పెట్టుకోవాలి.

బీజేపీని ఓడించడమే అందరి ముందున్న కర్తవ్యం : డి రాజా



బీజేపీని ఓడించడమే అందరి ముందున్న కర్తవ్యమని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా పిలుపునిచ్చారు. మోడీ పాలనలో దేశం అతిపెద్ద సంక్షోభంలో ఉందనీ, బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. దేశంలో లౌకికతత్వం ప్రమాదంలో పడిందన్నారు. భారత్ హిందూ దేశంగా మారే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా దేశాన్ని విచ్ఛిన్నం చేయలేదని చెప్పారు. కేంద్రం విద్య, ఆరోగ్యం, ఉద్యోగ అంశాలను విస్మరిస్తున్నదని చెప్పారు. మోడీ సర్కారు కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నదని విమర్శించారు. పేదలు, రైతుల పక్షాన కాకుండా అదానీ, అంబానీ కోసమే ప్రధాని పనిచేస్తున్నారని అన్నారు. గవర్నర్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తుందనీ, కేరళ, తమిళనాడు, ఢిల్లీ, తెలంగాణ రాష్ట్రాల్లో గవర్నర్లు హద్దుమీరుతున్నారని విమర్శించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై ఐక్య పోరాటానికి ఖమ్మం బహిరంగసభ నాంది కావాలన్నారు.

కేంద్రంలో కౌంట్‌డౌన్ షురూ...
సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్



ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకొని, ప్రశ్నించే వ్యక్తులు, పార్టీలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థల ద్వారా దాడులు చేయిస్తూ, భయపెట్టి అధికారాన్ని కాపాడుకొనే ప్రయత్నాలు చేస్తున్నదని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ అన్నారు. బీజేపీకి 400 రోజులే అధికారం ఉందనీ, దానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని చెప్పారు. దేశంలో యువతరానికి ఉద్యోగాలు, ఉపాధి లేవనీ, నిరుద్యోగం పెరిగి, రాష్ట్రాల మధ్య ప్రజలు వలసలు వెళు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రధాని మోడీ, ఇప్పుడు వారినే శత్రువులుగా చూస్తున్నారని చెప్పారు. రొటేషన్ ప్రకారం జీ-20 దేశాల సదస్సుకు ప్రాతినిధ్యం వహించే అవకాశం భారతదేశానికి వచ్చిందనీ, దాన్ని కూడా రాజకీయంగా వాడుకొనే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గంగానది ప్రక్షాళన ఏమైందో తెలీకుండా పోయిందన్నారు. ప్రజోపయోగ పనులు చేసే సత్తా లేని బీజేపీ, ఆ పనులు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలను అడ్డుకోవడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. బీజేపీ దేశాన్ని ఓ తరం వెనక్కి తీసుకెళ్లిందనీ, ఆపార్టీని గద్దె దింపేందుకు భావసారూప్య పార్టీలన్నీ ఏకం కావాలని అభిలషించారు. పలు రాష్ట్రాల్లో కొందరు నాయకులు ఏం చేయకుండానే ప్రచారార్భాటం మాత్రం చేస్తున్నారని అన్నారు. దేశంలో కొత్త రాజకీయపార్టీల అవసరం ఉన్నదనీ, బీజేపీతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

కుట్రలకు కేరాఫ్ బీజేపీ

- హైకోర్టులో ప్రభుత్వం వాదన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎమ్మెల్యేల కొనుగోలు కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును రద్దు చేయాలంటూ కోరుతూ ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును వాయిదా వేస్తున్నట్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీలతో కూడిన ధర్మాసనం బుధవారం ప్రకటించింది. దేశంలో బీజేపీయేతర ప్రభుత్వాలను కూల్చేయడం ఆ పార్టీకి పరిపాటి అని ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది దుష్యంత్‌దవే వాదించారు. దేశంలో ఇప్పటివరకు ఎనిమిది రాష్ట్రాల్లో ప్రభుత్వాలను బీజేపీ కూల్చేసిందని చెప్పారు. ఇవన్నీ ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలేనని వివరించారు. కుట్రలకు బీజేపీ కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రయత్నం చేసే ప్రతిపక్షాల పట్ల బీజేపీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రజాతీర్పును కాలరాస్తూ ప్రభుత్వాల కూల్చివేతలకు పాల్పడుతున్నదనీ, ఈ క్రమంలోనే రాష్ట్రంలో ఎమ్మెల్యేల కొనుగోలుకు బీజేపీ తమ వాళ్లను పంపిందన్నారు. నిందితులతో సంబంధం లేదని చెప్పే బీజేపీ ముందుగా హైకోర్టుకు వచ్చి సిట్ దర్యాప్తు వద్దని కోరిందన్నారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు సంబంధించిన అనేక ఆధారాలు న్యాయమూర్తి వద్ద ఉన్నప్పటికీ వాటిని ప్రామాణికంగా తీసుకోకుండా సీబీఐ దర్యాప్తునకు ఉత్తర్వులు ఇవ్వడం దారుణమన్నారు. సీబిఐ దర్యాప్తు తీర్పును రద్దు చేయాలని కోరారు. సిట్ దర్యాప్తు జరిగేలా చేయాలని విజ్ఞప్తి చేశారు. సిట్‌ను రద్దు చేసి సీబీఐకి అప్పగిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ప్రభుత్వం, సిట్, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి వేసిన అప్పీళ్లపై బుధవారం వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వులో పెడుతున్నట్టు హైకోర్టు ప్రకటించింది.

ఈశాన్య ఎన్నికల నగారా

(మొదటిపేజీ తరువాయి)

త్రిపుర శాసన సభ పదవీ కాలం మార్చి 22తోనూ ముగుస్తుంది. మూడు రాష్ట్రాల్లోనూ 60 శాసనసభ స్థానాలున్నాయి. మొత్తంగా 180స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. త్రిపురలో ఫిబ్రవరి 16న, మేఘాలయ, నాగాలాండ్‌లో ఫిబ్రవరి 27న ఎన్నికలు జరుగుతాయని ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మార్చి 2న వెలువడతాయని తెలిపింది. ఎన్నికల్లో జరిగే అక్రమాలపై సీవిజిల్ యాప్ ద్వారా ఎన్నికల కమిషన్‌కి తెలియచేయవచ్చు నని రాజీవ్ కుమార్ తెలిపారు. మూడు రాష్ట్రాలకుగాను 9,125 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేయనున్నట్టు సీఈసీ రాజీవ్ కుమార్ తెలిపారు. 80 శాతానికి పైగా పోలింగ్ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లోనివేనని చెప్పారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యా దులపై 100 నిమిషాల్లోగా స్పందిస్తామని చెప్పారు. ఎన్నికలు స్వేచ్ఛగా జరగా లంటే ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. త్రిపురలో ప్రస్తుతం బీజేపీ, ఐపీఎఫ్‌టీ ప్రభుత్వం ఉంది. నాగాలాండ్‌లో నేషనలిస్ట్ డెమోక్రటిక్ ప్రోగ్రె సివ్ పార్టీ, మేఘాలయలో నేషనల్ పీపుల్స్ పార్టీ కూటమి అధికారంలో వున్నాయి.

తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హిమాయత్ నగర్



తెలంగాణ సైకాలజిస్టుల అసోసియేషన్ నూతన సంవత్సరం-2023 డైరీ, క్యాలెండర్‌లను రాష్ట్ర ఎస్సీ, గిరిజన, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆవిష్కరించినట్లు ఆ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్ బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వెంపటి రాజు, ఉపాధ్యక్షులు ఎ.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'కంటివెలుగు' పరీక్షలు : కార్పొరేటర్

నవతెలంగాణ-బంజారాహిల్స్



నేటి నుంచి సోమాజిగూడ డివిజన్‌లోని యం.యస్. మాక్త ఎల్లారెడ్డి గూడెం ప్రాంతంలో కంటి వెలుగు పరీక్షలు ప్రారంభమవుతున్నాయనీ, ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక కార్పొరేటర్‌వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమం 100 రోజుపాటు ఉంటుందనీ, ఆధార్ కార్డ్, మొబైల్ నంబర్ తీసుకుని కేంద్రాలకు రావాలని కోరారు. జీహెచ్ఎంసీ డీఎంసీలు సర్కిల్ 17 మోహన్ రెడ్డి సర్కిల్ 18 రజినీకాంత్ రెడ్డి బంజారాహిల్స్‌లోని ఎన్బీనగర్ కమ్యూనిటీహాల్, షేక్ పేటలో, జూబ్లీహిల్స్ లోని ఫిలింనగర్ గౌతమ్ నగర్ కమ్యూనిటీ హాల్, జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్, వెంకటేశ్వర నగర్ డివిజన్లో నంది నగర్, గౌరీ శంకర్ కాలనీలో మంత్రి తలసాని, స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.

'కబ్జా' ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి

- జీహెచ్ఎంసీ పరిధిలో జరిగిన భూ దందాలపై విచారణ జరపాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-అడిక్‌మెట్



గ్రేటర్ పరిధిలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని బీసీ గురుకులాల హాస్టల్స్, కాలేజీలను నిర్మించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. కబ్జాకు గురైన కూకట్‌పల్లిలోని 72 ఎకరాలు, షేక్‌పేటలోని 32 ఎకరాలు, మియపూర్ 50 ఎకరాల భూములపై విచారణ జరగాలన్నారు. పేద ప్రజలకు ఇవ్వాల్సిన భూములను బడా బాబులకు కట్టబెడితే సహించేది లేదన్నారు. త్వరలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వ భూములను అమ్మకుండా చట్టం తీసుకొచ్చే విధంగా పోరాటం చేస్తానన్నారు. హైదరాబాదులో ఒక్క బీసీ హాస్టల్ కు కూడా సొంత భవనాలు లేవనీ, ప్రభుత్వ భూముల్లో వాటిని నిర్మించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ భూదందాలు, కబ్జా దందాలకు నిలయంగా మారిందన్నారు. కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిని కాపాడకుండా రాజకీయ నాయకులకు కట్టబెట్టడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను హాస్టళ్లకు, కాలేజీలకు స్థలాలు అడిగితే ఇవ్వరు కానీ వేల ఎకరాలు కొందరికే కట్టబెడతారని ప్రశ్నించారు. మియాపూర్ లో రామారావుకు కేటాయించిన భూమిని వెనక్కు తీసుకోవాలన్నారు. ఎక్కడ ప్రభుత్వ భూమి ఉంటే దాన్ని అమ్ముకుంటున్నారనీ, అందులో అధికారులు ప్రభుత్వ నేతలే కాకుండా పలు ప్రాంతాల్లో ప్రతిపక్ష నేతలు సైతం కుమ్మక్కై భూములు అమ్ముకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీల వెంకటేష్, కన్వీనర్ రాజ్ కుమార్, బర్క కృష్ణ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీలపల్లి అంజి, పగిళ్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వపాలన శాస్త్ర విభాగాధిపతిగా ప్రొ.బాలబ్రహ్మాచారి



నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రభుత్వపాలన శాస్త్ర విభాగాధిపతిగా ప్రొ.బాలబ్రహ్మాచారి నియమితులయ్యారు. ఈ మేరకు ఓయూ ఆర్ట్స్ కళాశాలలోని బుధవారం హెడ్ ఛాంబర్‌లో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు, మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పాటును అందిస్తూ, విభాగాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. వీసీ సహకారంతో తమవంతు బాధ్యతలు నెరవేరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొ. అరుణజ్యోతి, ప్రొ.రాములు, ప్రొ.సోఫిఆలీ, ప్రొ.మోహన్ రావు, డా.ప్రేమయ్య, డా.మనోహర్, డా.పి.మహేందర్ రెడ్డి, డా.పుష్పలత, డా.వెంకటేశ్వర్లు, డా.కమలాకర్, డా.స్వామి, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

మురుగు నీటి సమస్య పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-అంబర్ పేట



మురుగు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అంబర్ పేట కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం అంబర్ పేట డివిజన్ పరిధిలోని అనంత రామ్ కాలనీలో మంచినీరులో కలుషిత నీరు లీక్ అవుతుండడం బోర్లలో కలుషిత నీరు వస్తుండటంతో స్థానిక బస్తీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన కార్పొరేటర్ అక్కడికి వెళ్లి పరిస్థితిని సమీక్షించి సంబంధిత సిబ్బంది వాటర్ వర్క్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ తో చర్చించి సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య మళ్లీ పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ నాయకులు గోపాల్‌గౌడ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్, సివరేజ్ టీఓ నరసింహ, బీఆర్ఎస్ డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

బసవతారకంలో ఎన్టీఆర్ 27వ వర్ధంతి



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇనిస్టిట్యూట్‌లో నందమూరి తారక రామారావు 27 వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నటుడు, హాస్పిటల్ చైర్మెన్ నందమూరి బాలకృష్ణ ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళ్లర్పించి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అమెరికా నివాసి పాటిబండ్ల రాజీవ్, ఆషాకుమారి హాస్పిటల్‌కు రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ పౌరాణికాలకు ప్రాణాలు పోసుకుంటే, జానపదాలు జావళిలు పాడాయి అన్న రీతిన ఎన్టీఆర్ సినిమా రంగంలో రాణించారన్నారు. దేశమంతా గాలించినా ఆయనలా నటనలో ప్రయోగాలు చేసిన వ్యక్తి దొరకరు అన్నారు. ప్రతి చోటా తాను తెలుగువాడని చెప్పుకునేలా ఆత్మవిశ్వాసం అందించిన ప్రజానాయకులని కొనియాడారు. ప్రజలకు అవసరమైన ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడమే కాకుండా తర్వాతి ప్రభుత్వాలు కూడా వాటిని కొనసాగించే రీతిలో పని చేశారని చెప్పారు. ఈ వైద్యశాల ద్వారా ఎందరో పేదలకు పలు రకాల సహాయం, చికిత్స అందించగలుగుతున్నామని తెలిపారు. ఈ హాస్పిటల్ దినదినాభివృద్ధి సాధించడంలో ఎంతో మంది దాతలు చేస్తున్న సహాయం మరువలేదనీ, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సహకారం, సిబ్బంది నిరంతరాయ శ్రమ ఉన్నాయని చెప్పారు. ఇందుకు నిదర్శనమే హాస్పిటల్ ఇటీవల కాలంలో సాధిస్తున్న అవార్డులు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు సభ్యులు జేఎస్ఆర్ ప్రసాద్, డా.గడ్డం దశరథరామిరెడ్డి, భరత్ మతుకుమిల్లి, సీఈఓ డా.ఆర్ వి ప్రభాకర రావు, ఎండీ డా.టీఎస్ రావు, ఎం. ఎస్,డా.ఫణికోటేశ్వర రావు, అసోసియేట్ డైరెక్టర్ డా. కల్పనా రఘునాథ్, పలువురు వైద్యులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ప్లాటినం జూబ్లీ వార్షిక వేడుకలు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో చదువుల్లో ఓనమాలు దిద్దిన వ్యక్తులు నేడు దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిలో చేరుకుని ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఐఏఎస్ అధికారి ఎస్.అరవింద్ సింగ్, ఎమినెన్స్ మోస్ట్ రెవరెండ్ కానియల్ పూల అంథోని. డి.డి. ఆర్చ్ బిషప్, రెవరెండ్ బ్రదర్ జాన్ కల్లరకల్లు పేర్కొన్నారు. మంగళవారం అబిడ్స్‌లోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో ప్లాటినం జూబ్లీ వార్షిక వేడుకలను పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ షాజహాన్ అంథోని అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్.అరవింద్ సింగ్ జ్యోతి ప్రజ్వలన ప్రారంభించి మాట్లాడారు. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు నైతిక విలువలను అలవర్చి వారికి ఉజ్వల భవిష్యత్ అందే విధంగా తీర్చిదిద్దుతున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులు రోబో డ్యాన్స్, సంక్రాంతి సంబురాలు, ఫోక్, డిస్కో డ్యాన్స్ ఆహూతులను ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు ఎన్సీసీ అధికారులు సంపత్ కుమార్, పీఈటీ అజిత్ కుమార్, మూర్తి పాల్గొన్నారు.

ముగ్గురు చిన్నారులకు కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

మిర్యాలగూడకు చెందిన డ్రైవర్ కు, 5 ,3, 2 ఏండ్ల ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారు పుట్టుకతోనే మూగ, చెవుడుతో జన్మించారు. వైద్యం కోసం అనేక చోట్ల తిరిగారు. వీరికి కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్ చేస్తే మాట్లాడగలరని, వినగలరని డాక్టర్లు నిర్ధారించారు. ఈ ఆపరేషన్‌కు ఒక్కొరికి రూ.10లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చూయించారు. అపోలో హాస్పటల్‌లో మాత్రమే కాక్లియర్ ఇంప్లాంట్ క్లినిక్ ఉన్నదని తెలుసుకున్న బాధితులు డాక్టర్లను సంప్రదించారు. వెంటనే అపోలో ఈఎన్‌టీ డాక్టర్లు ఈసీ వినయ్ కుమార్ హెచ్చోడి, సీనియర్ కన్సల్టెంట్ ఈఎన్టీ డాక్టర్ కే రాంబాబు, సీనియర్ కన్సల్టెంట్ ఈఎన్టీ డాక్టర్ జస్వీందర్ సింగ్ సలూజ, సీనియర్ కన్సల్టెంట్ ఇఎన్టి డాక్టర్ జె.ఎస్.రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ అనస్తీసియా బృందం స్వచ్ఛంద సంస్థ అయిన "సాహి "ను సంప్రదించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చిన నిధులతో ముగ్గురు పిల్లలకు ఒకేసారి జూబ్లీహిల్స్‌లోని అపోలో హాస్పిటల్‌లో ఈ నెల 12వ తేదీన విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేశారు. త్వరలో వారికి వినికిడి మిషన్లు అరేంజ్ చేస్తామనీ, దీని ద్వారా వారు వినగలరని, మాట్లాడగలరని డాక్టర్లు నిర్ధారించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి ఉచిత కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ 2007లో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా జరిగినట్టు తెలిపారు. ఇలాంటి సమస్యలతో బాధపడుతున్న పిల్లలు అపోలో హాస్పిటల్‌ను సంప్రదిస్తే వారికి ఉచిత వైద్యం అందించనున్నట్టు తెలిపారు.

చలో ఢిల్లీని విజయవంతం చేయాలి : గుజ్జ కృష్ణ

నవతెలంగాణ-అంబర్‌పేట



చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ అన్నారు. వచ్చేనెల 8, 9వ తేదీల్లో చట్టసభలో బీసీల రిజర్వేషన్లు 52 శాతం కల్పించాలనీ, బీసీల హక్కులను ఉద్యోగుల ప్రమోషన్లు అమలు చేయాలనీ, బీసీ క్రిమిలేయరు ఎత్తివేయాలని ఢిల్లీలో భారీ ఎత్తున నిరసన చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్నాటక, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ నుంచి భారీ ఎత్తున తరలివస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ హాజరై బీసీ సమస్యలపై కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఫలక్‌నుమా సర్కిల్‌లో ఆరు కంటి వెలుగు సెంటర్లు

నవతెలంగాణ-ధూల్ పేట్

జీహెచ్ఎంసీ ఫలక్ నుమా సర్కిల్‌లో 6 కంటి వెలుగు సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజేందర్ రెడ్డి తెలిపారు. ఫాతిమా నగర్ కమ్యూనిటీ హాల్ బస్తీ దవాఖాన, తీగల కుంట సాలార్ ఈ మిలత్ కమ్యూనిటీ హాల్, దూద్ బౌలి దేవి బాగ్ కమ్యూనిటీ హాల్, చందూలాల్ బారాదరి ఓవైసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్, రామ్ నాస్పురా మోచి కాలనీ కమ్యూనిటీ హాల్, కిషన్ బాగ్ పార్క్ ప్రాంతాలలో నేటి నుంచి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలు ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.



రేపు 'భావ ప్రకటన స్వేచ్ఛ-మూకస్వామ్యం సమకాలీన పరిస్థితులు'పై చర్చ

నవతెలంగాణ-ఓయూ

భావ ప్రకటన స్వేచ్ఛ-మూకస్వామ్యం సమకాలీన పరిస్థితులు అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ఐసిఎస్ఎస్ఆర్ మినీ కాన్ఫరెన్స్ హాల్ గెస్ట్ హౌస్‌లో రేపు జరిగే కార్యక్రమం పోస్టర్‌ను ఓయూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఎదుట బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగంలో ఆర్టికల్ 19 ప్రకారం ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా రాజ్యాంగ నియమాలకు లోబడి తమ భావాలను ప్రకటించుకునే హక్కును కలిగి ఉన్నారన్నారు. భావాలను స్వేచ్ఛగా ప్రకటించుకునే వారిపై దేశ వ్యాప్తంగా ప్రత్యేకించి తెలంగాణలో మూకలు వారి మనోభావాలు దెబ్బతిన్నాయని సామాజిక కార్యకర్తల పైన, టీచర్ల పైన, మేధావుల పైన దాడులకు పాల్పడుతున్న మూకస్వామ్యం సంస్కృతి తెలంగాణలో రోజురోజుకూ పెరుగుతుందన్నారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని ఓయూ విద్యార్థి సంఘాలుగా చర్చా కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రొ.హరగోపాల్, ప్రొ.పద్మజా షా, రమేష్ (విజ్ఞాన దర్శిని) వక్తలుగా రానున్నట్టు తెలిపారు. విద్యార్థులు, ప్రొఫెసర్లు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, ప్రగతిశీల వాదులు, సామాజిక కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి సత్య నెల్లి, పీడీఎస్‌యూ విజృంభన ఓయూ కన్వీనర్ బొడ్డుపల్లి అఖిల్, ఏఎస్ఏ ఓయూ అధ్యక్షులు దివాకర్ పూలే, ఓయూ నాయకులు లింగస్వామి, అఖిల్ హఫీజ్, నిఖిల్, హబీబ్, ధీరజ్, సందీప్, రాజేష్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.



దోపిడీ, మనువాద పార్టీలకు ఓటేయొద్దు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాబోయే ఎన్నికల్లో ప్రజలు దోపిడీ, మనువాద పార్టీలకు ఓటు వేయవద్దని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ సూచించారు. బుధవారం హిమాయత్ నగర్, లిబర్టీ చౌరస్తాలో ఈ నెల 27 నుంచి మే 1వ తేదీ వరకు నిర్వహించే 'అంబేద్కర్ సందేశ్ యాత్ర' కరపత్రాలను ఆవిష్కరించి, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'తెలంగాణలో దొరల దోపిడీ రాజ్యాన్ని కూల్చుదాం.. దళిత బహుజన సమతా రాజ్యాన్ని నిర్మిద్దాం' అనే నినాదంతో రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ ముందుకెళ్తుందని తెలిపారు. పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ స్థాయిల్లో నిర్వహించే డా.బీఆర్.అంబేద్కర్ సందేశ్ యాత్ర, రాజ్యాధికార సాధన చైతన్య సభలను విజయవంతం చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో దోపిడీ పార్టీలకు ఓటు వేయకుండా దళిత బహుజన పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అంబేద్కర్ వాదులను చట్ట సభలకు పంపిస్తేనే నిమ్న జాతులకు న్యాయం, రక్షణ జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బీరం సతీష్ కుమార్, డిబిఎస్ఎఫ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటిక్యాల గణేష్, గ్రేటర్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పరి సుబ్బారావు, నాయకులు అర్షల రాజు, జొన్నలగడ్డ భాస్కరరావు, గుంటి పండు తదితరులు పాల్గొన్నారు.

CHAGE OF NAME

పొత్తుని భాగ్యలక్ష్మి, తండ్రి :- మేడూరి వేంకట రామయ్య,ఇంటి నెంబర్ :- 2-4-941/303,నాగోల్ రోడ్ నెంబర్ -5, సమతాపురి కాలనీ,న్యూ నాగోల్, ఎల్బీ నగర్, రంగారెడ్డి, తెలంగాణ - 500035. "మేడూరి భాగ్యలక్ష్మి " అనే విధంగా 16 జనవరి హైదరాబాద్ ,ఉప్పల్ వద్ద "నీడే అఫిడవిట్" ద్వార పేరు మార్చుకున్నాను.

CHANGE OF NAME

I,JUTTHUKA SELVY PRINCY GOUD, HNO:1802,MYTHRI NAGAR Suraram colony, Hyd :-55, T.S, CHANGED MY NAME : **JUTTHUKA JESSICA PRINCY GOUD,** D/O :JUTTHUKA RAMESH BABU,

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited L.B.Nagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business Sri. Kattekola Anil Kumar, S/o. K.Kishan Rao, approached our client for finance and accepted to deposit his title deeds in respet of his property i.e. All that the house bearing No.5-37/1/2, Assessment No. 1178006577, admeasuring 162 Sq.yards or 135.44 Sq.mtrs, having its Plinth area 100 Sft., with ACC, in Survey No.353 and 345, Situated at Khalsa Ibrahimpatan Village, Ibrahimpatan Revenue Mandal, Present under Ibrahimpatnam Municipality, Ranga Reddy District and Bounded as follows:- NORTH : Neighbours Plot, SOUTH: House of B.Shekar, EAST: 20 Wide Road WEST : Open Plot, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.SRINIVAS RAO
A.SUPRIYA
ADVOCATES
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad - 500 039. Cell: 9948104019

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGAREDDY DISTRICT: AT: MAHESHWARAM
OS. 328 of 2021

Between:
Mrs V. Madhavi Devi ......Plaintiff
And
Mrs P. Shalini ....Defendant
TO
Mrs P. Shalini,W/O. Sri P. Susheel Kumar aged about 43 years,Occ: House wife, R/o. EWS-110, KPHB Colony, Kukutpally, Hyderabad -500072

Please take notice that the above named Plaintiff has filed the above suit for execution and register of Release Deed and same is posted to 10-02-2023 for your appearance either in person or through your counsel at 10-30- AM in the above Hon'ble court, if you fail to appear either in person or through your counsel on the above said date and time, the court will pass orders against you in your absence.

"By the court order"
Sd/-
SRI G.BALESH
Advocate,
Office at: Flat No.201, H.NO.10-3-40/C, Maruthi Apartment, East Marredpally, Secunderabad-500 026
Ph: 98489 92415
Counsel for Plaintiff

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-XII ADDL.CHIEF JUDGE: C.C.C; AT: SECUNDERABAD
O.P. No. 294 of 2022

Between:
Mr. Joy Saha ....Petitioner
AND
Mr. Narsimnulu. K @ Narsimha @Narshima & Others .....Respondents
To,
1.Mr. Arun kumar. Bandanadam S/o B George, R/o. H.No.2-83/P, Sunder Nagar, Suraram Colony, Quthbullapur, Medchal District. T.S-500 055.

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No. 2) for compensation of Rs.4,00,000/- and the same is posted for your appearance on 06-02-2023

You are advised to appear on 06-02-2023 at about 10.30 a.m. before the said Court either in person or through an Advocate failing which, the case will be decided. ex parte.

(BY THE ORDER OF THE COURT)
K.S. JAYA BABU RAO
Advocate
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16.Cell: 9849531963

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD
O.S.No. 4134 OF 2022

Between:
M/s. CANARA BANK (E-Syndicate Bank),18-A, Opp. SR Nagar Reading Library,Vengal Rao Nagar, Hyderabad-500038. ...Plaintiff
AND
Mr. Kunapa Reddy Naga Venkatesh & another ...Defendants
To,
Mr. Bhupathi Ram Prasad, S/o. B. Rama Krishna, Age: 33 years, Occ: Employee, R/o. 7-1-638, Bhanu Enclave,Near ESI Hospital, Hyderabad-500038. ...Defendant No.2

Madam/Sir,

Take Notice that the Canara Bank, S.R.Nagar Branch has filed a Suit against you for recovery of amount of Rs. **1,05,765.38 ps**. The matter is posted on **03-02-2023**, for your appearance make it convenient to appear before the Hon'ble Court personally or through duly instructed counsel to answer the claim at 10.30 AM. Failing which the matter shall be decided on the material available.

// BY THE ORDER OF THE HON'BLE COURT //
Sd/- M/s. SANGEETA JAISWAL,
Advocate,
12-8-170, Mettuguda, Secunderabad.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGAREDDY DISTRICT: AT: MAHESHWARAM
I A NO. 1037 OF 2021
IN
OS. 328 of 2021

Between:
Mrs V. Madhavi Devi
....Petitioner/Plaintiff
And
Mrs P. Shalini
....Respondent/Defendant
TO
Mrs P. Shalini,W/O. Sri P. Susheel Kumar aged about 43 years,Occ: House wife, R/o. EWS-110, KPHB Colony, Kukutpally, Hyderabad -500072

Please take notice that the above named Petitioner/Defendant has filed IA No. 1037 of 2021, Under Order 39 Rule 1& 2 Of CPC R/W Section 151 of CPC in the aboce and same is posted to 10-02-2023 for your appearance either in person or through your counsel at 10-30- AM in the above Hon'ble court, if you fail to appear either in person or through your counsel on the above said date and time, the court will pass orders against you in your absence.

"By the court order"
Sd/-
SRI G.BALESH
Advocate,
Office at: Flat No.201, H.NO.10-3-40/C, Maruthi Apartment, East Marredpally, Secunderabad-500 026
Ph: 98489 92415
Counsel for Plaintiff

IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE CUM VII ADDL METROPOLITAN MAGISTRATE At HAYATHNAGAR,R.R.DISTRICT
O.S. NO. 314 OF 2021

BETWEEN:
Sri M. Arun Kumar ....Plaintiff
AND
1. Thasildhar Abdulapurmet ,R.R.dist
2. To All Concerned. ...Defendants
Notice to
2. To All Concerned

The general public hereby take notice that the above O.S.NO 314/2021 filed by the Plaintiff to declare the legal heirs of Late Sri. R. Madhava Rao died on 30-05-2018 and successor of the below scheduled property Who ever having any objections or claims over the said issue may appear before the above said court on 25-01-2023 at 10:30 AM either in person or through an Advocate, otherwise the matter will be decided on merits according to law.

SHEDULED OF PROPERTY

All that the open plot No.1274 Admeasuring 400. Sq.yards in Sy No.507 of Koheda village, Abdullapurmet Mandal R.R.District and bounded as follows: NORTH: 40'-0" Road,SOUTH: Plot No. 1278 & open land,EAST: Plot No 1275,WEST: Plot No 1273

//BY ORDER OF COURT//
P.KRISHNA
ADVOCATE
H.NO:16-75-Srikrishnanagar,Dilsuhnagar, Hyderabad-500060.

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL CUM I ADDL . CHIEF JUDGE: C.C.C. AT: SECUNDERABAD
O.P. No. 139 of 2021

Between:
Mr. Nirugonda Baskar @ N. Bhaskar Goud @ Bhaskar @N. Bhasker Goud ... Petitioner
AND
Mr. Vemula Narayana Murthy @Vemula Murthy @ V. Narayana Murthy & Another ....Respondents
To,
1. Mr. Vemula Narayana Murthy @ Vemula Murthy @V. Narayana Murthy S/o Vemula Vengala Rao @V. Vengala Rao,Aged about: 52 Years, Occ: Driver- Cum-Owner of the Crime Vehicle, R/o H.No: 9th Block, Flat No. 9130, Janapriya Apartments, Balapur X Roads, Meerpet, Saroornagar Mandal,Ranga Reddy District.-500 097.

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No. 1) for compensation of Rs.2,00,000/- and the same is posted for your appearance on 15-03-2023,

You are advised to appear on 15-03-2023 at about 10.30 a.m. before the said Court either in person or through an Advocate failing which, the case will be decided ex parte.

(BY THE ORDER OF THE COURT)
K.S. JAYA BABU RAO
Advocate
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16. Cell: 9849531963

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM- XII ADDL.CHIEF JUDGE: C.C.C; AT: SECUNDERABAD
O.P. No. 133 of 2022

Between:
Smt. Gouni Yesumani & Others .....Petitioners
AND
Sri Eedigi Anil Goud & Others .....Respondents
To,
1. Sri. Nallamandu Naresh Goud S/o N. Ramulu Goud,Aged about: Major, Occ: Business, Owner of the Hire RTC Bus, H.No: 3-47/3, Ismailkhanpet, Sangareddy District, T.S.

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No. 2) for compensation of Rs.6,00,000/- and the same is posted for your appearance on 01-02-2023.

You are advised to appear on 01-02-2023 at about 10.30 a.m. before the said Court either in person or through an Advocate failing which, the case will be decided ex parte.

(BY THE ORDER OF THE COURT)
K.S. JAYA BABU RAO
Advocate
Counsel for Petitioner
Off: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic, Dwarakadas Colony, Begumpet, Hyderabad-16.Cell: 9849531963

IN THE COURT OF THE HON'BLE XI JR. CIVIL JUDGE AT: CITY CIVIL COURTS, SECUNDERABAD, T.S
I.A No. 152 of 2022
IN
O.S. No.180 of 2022

Between:-
Smt. Meena Jain ...... Petitioner/Plaintiff
And
1. Smt. Jayshree jain W/o Vinay Raj Jain 2.Vinay Raj Jain S/o Late Sri Madan Raj Jain, 3.Chintu alias Suresh Gundu
....Respondents/Defendants

Please take notice that the Plaintiff has filed above Suit along with above I.A against the Respondents/Defendants for Injunction & Consequential reliefs. The 3rd Defendant is required to appear before the above said Hon'ble Court and give your appearance and you're required to file your Counters and Written Statement if any on 27/01/2023 at 10:30 A.M. failing which the matter will be decided as per law.

By the order of court
(P.N.MURTHY)
Advocate
No.67, Jeera, Secunderabad.
Cell No: 9296206209

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT:: HYDERABAD AT: HYDERABAD
O.S.No. 3351 OF 2019

BETWEEN:
State Bank of India
Retail Assets Central Processing Centre (RACPC) -V,Gunfoundry Branch,At: Abids, Hyderabad. Rep. by its Authorised Officer, ... PLAINTIFF
AND
To
1) Sri. Uppala Ramesh Sharma, S/o. U.Satyanarayana Shastry,Age about Major,Occ: Pvt Employee R/o. Plot No.216 & 217, New Maruthi Nagar, Medical Health Colony, Vanasthalipuram, Hyderabad - 500 070
&
H.No.Beside High School,Gundala, Nalgonda District-508 277
2) Sri. N.Sathya Narayana,S/o. N.Lakshmi Narsaiah,Age about Major, R/o. H.No.3-118/D, Bheemreddy Nagar, Near Fish Building, Ghatkesar, Rangareddy District - 500 092
... DEFENDENTS

Take notice that the above-named plaintiff have instituted the above suit against you for recovery of outstanding amount of Rs.3,72,422.72/- (Rupees Three Lakhs Seventy Two Thousand Four Hundred Twenty Two Paise Seventy Two Only) along with interest from the date of suit till the realization together with subsequent interest. You are hereby directed to appear before the Hon'ble Second Junior Civil Judge, City Civil Court Hyderabad at Hyderabad in person or through your counsel on 30.01.2023, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence as per law.

//By order of the Court//
K.JAYARAJ
ADVOCATE

అదృశ్యమైన బాలుడి ఆచూకీని 2 గంటల్లో కనుగొన్న పోలీసులు



నవతెలంగాణ-ముషీరాబాద్

మతిస్థిమితం లేని బాలుని ఆచూకీని ఫిర్యాదు అందిన రెండు గంటల్లోనే చిక్కడపల్లి పోలీసులు కనుగొని తల్లిదండ్రులకు అప్పగించారు. చిక్కడపల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ పిడమర్తి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం బాగ్ లింగంపల్లి శ్రీరామ్ నగర్ బస్తీకి చెందిన 14 ఏండ్ల పీ కార్తికేయకు మతిస్థిమితం సరిగ్గా లేదు. బుధవారం అతన్ని తన తండ్రి స్కూలుకు తీసుకవెళ్లాడని తల్లి భావించి తన పనిలో నిమగ్నమైంది. అనంతరం విషయం తెలుసుకుని స్కూల్ వద్ద ఎంక్వయిరీ చేయగా బాలుడు స్కూలుకు రాలేదని తెలిసింది. చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికినా బాలుడు ఆచూకీ లభించకపోవడంతో చిక్కడపల్లి పోలీసులను ఆమె ఆశ్రయించింది. ఈ మేరకు పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా గాలించారు. తల్లి ఫిర్యాదు చేసిన రెండు గంటలలోపే పార్కులు, బస్టాప్ లు, బహిరంగ ప్రదేశాల్లో తనిఖీలు చేసి క్రౌన్ కేఫ్ సిగ్నల్ వద్ద బాలుడిని గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు.

బీఆర్ఎస్ సభకు తరలిన కార్పొరేటర్లు



నవతెలంగాణ-కాప్రా

ఖమ్మంలో బుధవారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభకు ఉప్పల్ నియోజకవర్గం మీర్‌పేట్ హెచ్‌బీ కాలని డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామ రావు, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తాండ వాసుదేవ్ గౌడ్, సీనియర్ నాయకులు కొదండం ధర్మా రెడ్డిలు బయల్దేరి వెళ్లారు.

మేడ్చల్ జిల్లాలో కంటి వెలుగుకు సన్నద్ధం

- నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా కంటి వెలుగు క్యాంపులు
- మొత్తం 27,75,112 మందికి కంటి పరీక్షలు
- జవహర్‌నగర్‌లో ప్రారంభించనున్న మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

తెలంగాణలో ఏ ఒక్కరు కంటి సమస్యలతో బాధపడకూడదు అనే ఉద్దేశంతో కంటి వెలుగు కార్యక్రమానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారు. మొదటి విడతలో ఉచితంగా కంటి పరీక్షలు శస్త్ర చికిత్సలు నిర్వహించి మందులతో పాటు కండ్లద్దాలు అందజేసి ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపారు. అదే స్ఫూర్తితో ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుంచి రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం మేడ్చల్ జిల్లాలోని జవహర్ నగర్ కార్పొరేషన్‌లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్నది. దాంతో వైద్యశాఖ అధికారులు కంటి వెలుగు విజయవంతం చేసేందుకు ప్రణాళికలను సన్నద్ధం చేశారు.

మేడ్చల్ జిల్లాలో 27,75,112 మందికి కంటి పరీక్షలు: మేడ్చల్

మల్కాజిగిరి జిల్లాలో కంటి వెలుగు పరీక్షలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం 27,75,112 మందిని గుర్తించింది. 79 టీమ్‌లను, అదనంగా మరో 4 బీ టీమ్‌లను మొత్తం కలిపి 83 టీమ్‌లను ఏర్పాటు చేశారు. అందుకు 83 ఆటో రెట్రాక్టివ్ (ఏ.ఆర్) యంత్రాలను సిద్ధం చేశారు. కంటి పరీక్షలకు అవసరమైన కే.వి. కిట్స్, స్నెల్ చాట్స్ సిద్ధం చేశారు. కంటి పరీక్షలు చేయించుకునే (జిల్లా వైద్య ఆరోగ్య శాఖ గుర్తించిన) 27,75,112 మందిలో 20,92,713 మంది జీ.హెచ్.ఎం.సీ పరిధిలో ఉండగా, 5,30,612 మంది అర్బన్‌లో 1,35,789 మంది గ్రామీణ ప్రాంతంలో ఉన్నారు. వీరి కోసం మొత్తంగా జిల్లాలో 418 క్యాంపులు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో 81 క్యాంపులు జీ.హెచ్.ఎం.సీలో, 276 అర్బన్‌లో, 61 రూరల్‌లో చేపట్టనున్నారు.

జిల్లాకు చేరుకున్న 1,05,225 కండ్లద్దాలు

జిల్లాకు ఇప్పటి వరకు 1,05,225 కండ్లద్దాలు రాగా అందులో 73,658ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేశారు.

249 మంది నియామకం

కంటి వెలుగు పథకం అమలులో భాగంగా మేడ్చల్ జిల్లాలో ఇప్పటి వరకు 249కి పైగానే సిబ్బందిని నియామకం చేసుకు న్నారు. ఇందులో 83 మంది డాక్టర్‌లు, 83 మంది ఆప్టోమాల జిస్టులు, 80 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్‌లు ఉన్నారు. అలాగే అవసరమైన వారికి మందులను కూడా సిద్ధంగా ఉంచారు.

జిల్లాలో కంటి వెలుగును ప్రారంభించనున్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్ జిల్లాలో గురువారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి జవహర్‌నగర్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. జిల్లా లోని అన్ని కేంద్రాలలో కంటి పరీక్షలు జరుగనున్నాయి. ఇందులో జిల్లాలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొననున్నారు.

అందరూ సద్వినియోగం చేసుకోవాలి



ప్రభుత్వం ఎంతో శ్రమతో నిర్వహిస్తున్న కంటి వెలుగు పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి. జిల్లా కలెక్టర్ హరీష్ ఎప్పటికప్పుడు, ఈ పథకంపై సమీక్ష చేస్తూ, జయప్రదానికి అన్ని ఏర్పాట్లు చేశారని, ప్రజలు తమ ఆధార్ కార్డ్‌తో క్యాంపులకు వెళ్లి కంటి పరీక్షలు చేయించుకోవాలి.

–మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్

నల్లా బిల్లులు తగ్గించాలి

- సీపీఐ(ఎం) నాయకురాలు విజయ
- హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ఎస్‌బీ జనరల్ మేనేజర్‌కు వినతి



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శ్రీరాంనగర్, శివాజి నగర్ వాసులు సీపీఐ(ఎం) నాయకురాలు విజయ ఆధ్వర్యంలో నల్లా బిల్లులు తగ్గించాలని హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ఎస్‌బీ జనరల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ కాలనీలలో నీటి బిల్లులు నెలకు రూ. 260/- వస్తుందని.. దానికి వడ్డీ కూడా వేస్తున్నారన్నారు. నలా బిల్లును తగ్గించాలని, వడ్డీ వేయకూడదని అన్నారు. సమస్యను పరిష్కరించాలని.. లేకుంటే మహిళలందరం కలిసి ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ విషయం సంబంధిత అధికారులకు తెలిపి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని మహిళలు తెలిపారు. విజయ, శోభ, సుగుణ, సీహెచ్. రేణుక, ఎస్ అనసూయ, సునీత, వినోద, రమా తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా నాగారం పురపాలక సంఘంలోని 17వ వార్డు సత్యనారాయణ కాలనీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య బుధవారం పరిశీలించారు. ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాగారం మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి పాల్గొన్నారు.

జేబీఎస్ వద్ద టీడీపీ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని టీడీపీ కంటోన్మెంట్ నియోజకవర్గ శ్రేణులు జూబ్లీ బస్టాండ్ వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జనగాం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యకమానికి పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనగా టీడీపీ శ్రేణులు తరలివచ్చారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ అనగారిన వర్గాలకు పెద్దపీట వేశారనిరాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి మధుసూదన్ రావులు అన్నారు. కంటోన్మెంట్‌లో టీడీపీకి పూర్వ వైభవం తేవడం కోసం తామంతా కలిసి కష్టిచేస్తామని వెల్లడించారు. టీడీపీ మహిళ నాయకురాలు జ్యోస్నా, అనురాధ, టీడీపీ సీనియర్ నాయకులు బిఎస్‌పి రాజు, డీఆర్ శ్రీనివాస్, డీ రవీందర్, అంజయ్య ముదిరాజ్, కే ప్రతాప్, ఎం చంద్ర శేఖర్, ప్రమోద్ కుమార్, గోపి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



డివిజన్ అభివృద్ధే ముఖ్యం

- కార్పొరేటర్ పల్లపు రవి

నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని 6వ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పనులు చేస్తామని కార్పొరేటర్ పల్లపు రవి అన్నారు. బుధవారం డివిజన్‌లోని మల్లిఖార్జుననగర్‌లో రూ.5 లక్షలతో అంతర్గత డ్రయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో సీసీరోడ్లు, అంతర్గత డ్రయినేజీ, ఇంటింటికి మిషన్ భగీరథ నల్లాల సౌకర్యాలు కల్పించామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతు న్నాయని, డివిజన్‌లో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు జంగిటి రమేష్, మాజీ వార్డు సభ్యురాలు ఉపేంద్ర, యూత్ అధ్యక్షుడు ప్రశాంత్, మహిళ అధ్యక్షురాలు జనలక్ష్మీ, నాయకులు రవీందర్ గౌడ్, సతీష్ గౌడ్, చంద్రమోహనారి, ఆంజనేయులు, కళావతి, జయమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 28న సైన్స్ సెమినార్

- నేడు టీ-శాట్ ద్వారా ఉపాధ్యాయులకు అవగాహన



నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 28న సైన్స్ ఉపాధ్యాయులకు, విద్యావేత్తలకు, రాష్ట్ర స్థాయి సెమినార్ నిర్వహిస్తున్నట్టు డీఈవో ఆర్.రోహిణి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ప్రధానాంశం: దేశాన్ని స్వావలంబనగా మార్చడానికి సైన్స్ సంస్కృతిని ప్రోత్సహించడం.

ఉప అంశాలు

సైన్స్‌లో పురోగతి.. దాని అవకాశాలను అన్వేషించే పాత్ర. ప్రాచీన భారతీయ శాస్త్ర విజ్ఞానం, ఆధునిక కాలంలో దాని ఉపశమనం. ఆత్మనిర్భర్ భారత్‌ను గ్రహించడంలో శాస్త్రీయ జ్ఞానం, నైపుణ్యాభివృద్ధి. ప్రాథమిక స్థాయిలో ఉత్సాహం పెంచడానికి బోధన శాస్త్రంలో కళ, ఆటలు ఏకీకరణ. జీవన మార్గం మార్చడానికి సైన్స్ అవసరం

దరఖాస్తు విధానం

సైన్స్ సెమినార్‌లో పాల్గొనాలనుకునే జిల్లాల్లోని అన్ని యాజమాన్యాల పరిధిలోని సైన్స్ ఉపాధ్యాయులు ముందుగా 19న జరిగే టీ-శాట్ టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొని అవగాహన పొందాలి. అనంతరం వచ్చేనెల 2వ తేదీలోగా నిర్దీత ఫార్మాట్‌లో www.tgscertmathsscience@gmail.com మెయిల్‌కు తమ దరఖాస్తులను పంపించాలి. రైట్ అప్ స్క్రీనింగ్ తర్వాత ఎంపిక చేసిన అభ్యర్థులు మాత్రమే సెమినార్‌లో పాల్గొనడంతో పాటు 28న వారి ప్రదర్శనను ఇవ్వడానికి ఆహ్వానించడం జరుగుతుంది.

నేడు టీ-శాట్ టెలికాన్ఫరెన్స్

సైన్స్ సెమినార్ కోసం ఎంచుకున్న అంశాలపై పేపర్ ఎలా సిద్ధం చేయాలి.. ఎలా సమర్పించాలి అనే విషయంపై ఔత్సాహితులకు అవగాహన కల్పించేందుకు ఎస్‌సీఈఆర్టీ ఆధ్వర్యంలో టీ-శాట్ నెట్‌వర్క్ ద్వారా నేడు ఉపాధ్యాయులకు టెలికాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. పై విషయాలు దృష్టిలో ఉంచుకొని అన్ని మండలాల డిప్యూటీ ఈవోలు, ప్రధానోపాధ్యాయులు, రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ తమ పాఠశాల సైన్స్ టీచర్లను వచ్చేనెల 2వ తేదీలోగా నిర్దీత ఫార్మేట్‌లో మెయిల్ పంపేలా ప్రోత్సహించాలని కోరారు. మరింత సమాచారం కోసం జిల్లా సైన్స్ అధికారి సి. ధర్మేందర్‌రావు మొబైల్ నంబర్ 7799171277కు సంప్రదించాలని సూచించారు.

టీడీపీకి పూర్వ వైభవం వస్తుంది

- టీడీపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సంయుక్త కార్యదర్శి రుద్రగోని రాంచందర్ గౌడ్
- ఎన్టీఆర్‌కు నివాళ్లు

నవతెలంగాణ-కాప్రా

తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని టీడీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి రుద్రగోని రాంచందర్ గౌడ్ అన్నారు. నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని పురస్కరించుకుని చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లి చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు కూడు గుడ్డ నీడ నినాదంతో బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండాలని టీడీపీని స్థాపించి తొమ్మిది నెలల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి, పేద బడుగు బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం కల్పించిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు వీ శ్రీధర్, కే ప్రేమ్ గౌడ్, ఆర్ నాథంగౌడ్, కె నందంగౌడ్, సత్యంయాదవ్, కె కుమార్ బాలకష్ణ, బీరప్ప శ్యామ్, నర్సింహ, ఆటో గిరి, ఎన్ అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



చర్లపల్లి చౌరస్తాలో..

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జమ్మిగడ్డలోని వారి విగ్రహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు, కాప్రా డివిజన్ సెక్రెటరీ ముదిగొండ పాండులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేఆర్ కాలనీ ప్రెసిడెంట్ ఎస్‌ఏ రహీమ్, జస్వ రాములు, ఆనంద్ చారీ, పరందమాచారి, బోళ్ళ వెంకటేష్, నాగేశ్వర్ రావు, కాట్ రాజు, జనార్దన్, టీంకు తదితరులు ఉన్నారు.



జమ్మిగడ్డలో..

హెచ్‌బీ కాలనీలో ఎన్టీఆర్ విగ్రహానికి కార్పొరేటర్‌లు పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్‌లు కొత్త రామారావు, శ్రీనివాస రెడ్డి, తదితరులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అన్నా అంటే నేనున్నా అని ఆదుకున్న ఆదర్శమూర్తి, పేదలకు వరి అన్నం తినిపించిన అన్నదాత, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి, సమాజంలో మహిళల గౌరవాన్ని నిలిపిన పెద్దన్న ఎన్టీఆర్ అన్నారు. అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



హెచ్‌బీ కాలనీలో

మేడ్చల్ కలెక్టరేట్ : కీసర మండల కేంద్రం, నాగారం మున్సిపాల్టీలో ఎన్టీఆర్ చిత్రపటానికి, విగ్రహానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కీసరలో టీడీపీ కీసర మండల అధ్యక్షుడు సుంకరి వెంకటేష్, టీడీపీ నేతలు కృష్ణారావు, మదుకర్, రమేష్, శంకర్, కోటేశ్వరరావు, కిష్టన్నగారి లింగం, చంద్రయ్య దేవాచారి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. నాగారంలో ఎన్టీఆర్ విగ్రహానికి నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి , కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు కొండా జంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి కిష్టన్నగారి లింగం, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ శంకర్, బీఆర్ఎస్ నాయకులు నిమ్మల శ్రీనివాస్, నాగులు పాల్గొన్నారు.



కీసరలో



నాగారంలో..

యుగ పురుషుడు ఎన్టీఆర్

- తెలుగు యువత నాయకుడు రెపన లక్ష్మణ్



నవతెలంగాణ-జవహర్ నగర్

ఎన్టీ రామారావు యుగ పురుషుడని, ఆత్మగౌరవమే పునాదిగా తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు వారికి ప్రత్యేకంగా గుర్తింపు తీసుకురావడంలో ఆయన ప్రత్యేక పాత్ర పోషించారని జవహర్‌నగర్ తెలుగు యువత నాయకుడు రెపన లక్ష్మణ్ అన్నారు. చెన్నపురం సర్కిల్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఘనత ఆయనదని చెప్పారు. కాంగ్రెసేతర పార్టీలను ఏకం చేసే పని చేపట్టారని.. దీని కోసం నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేసి ఆ ఫ్రంటు కన్వీనర్‌గా ఆయన పనిచేశారని గుర్తు చేశారు. దేశంలో ప్రముఖ నాయకులు హైదరాబాద్ బాట పట్టే విధంగా చేశార న్నారు. ఈ కార్యక్రమంలో వెంకట రమణ, సూరిబాబు, చెన్నపురం యాదయ్య సీఆర్పీఎఫ్ బాలక్రిష్ణ, శ్రీ రాములు, గౌస్, భాస్కర్, ప్రశాంత్, లక్ష్మణ్ రాజు, చంద్ర శేఖర్, సల్మాన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాలి

నవతెలంగాణ-బేగంపేట్

నిరుద్యోగులకు వ్యాపారాల్లో శిక్షణ అందించి ఎంతో మందికి ఉపాధి కల్పించే విధంగా మరింత తీర్చిదిద్దాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ బ్రాంచ్ ఏజీఎం శ్రీనివాస్ అన్నారు. భారతీయ యువ ట్రస్టు త్రైమాసిక సదస్సు పార్క్‌లైన్ లోని హెూటల్ పార్క్ లైన్ లో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ భారతీయ యువ ట్రస్టు గత 30 ఏండ్లలో ఎంతో మంది యువ పారిశ్రామికవేత్తలను తయారు చేసిందని అభినందించారు . ప్రస్తుత సమాజంలో ఎంతో మంది యువతకు వ్యాపారంపై ఆసక్తి ఉన్నా ఏ వ్యాపారం, ఎలా ప్రారంభించాలి, ప్రాజెక్టు రిపోర్టు ఎలా తయారు చేయాలి, వివిధ అంశాలపై అవగాహన లేదన్నారు. అందుకే నష్టాల బారిన పడుతున్నారని చెప్పారు. ఇలాంటి వారికి మార్గదర్శనం చేసేందుకు భారతీయ యువశక్తి ట్రస్టు ముందుకు రావడం ఎంతో అభినందనీయమన్నారు. ట్రస్టు చైర్మెన్ లక్ష్మి వర్చువల్‌గా మాట్లాడుతూ అట్టడుగు వర్గాల యువతను పారిశ్రామి క వేత్తలుగా తయారు చేస్తామని చెప్పారు. సలహాలు , సూచనలు అందిస్తామని చెప్పారు.

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Shivam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business Smt. Rentala Alekhya, W/o. R.Paramesh, approached our client for finance and accepted to deposit her title deeds in respet of her property ie. All that the piece and parcel of open land bearing Plot No.8 Northern Part, admeasuring 100 Sq.yards or its equivalent to 83.61 Sq mtrs, in Survey No. 240, 241 and 244, Situated at Gandicheruvu H/o. Koheda Revenue Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, under Turkayamjal Municipality and Bounded as follows:-
NORTH : Plot No.9, SOUTH : Plot No.8 Southern Part, EAST : Plot No. 1, WEST : 33 ft Wide Road
towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.SRINIVAS RAO
A.SUPRIYA
ADVOCATES
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad - 500 039. Cell: 9948104019

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited L.B.Nagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business Smt. Baddula Saidamma, W/o. B.Nagaraju, approached ur client for finance and accepted to deposit her title deeds in respet of her property i.e. All that the piece and parcel of land bearing Plot No. 113/A Eastern Part, admeasuring 50 Sq.yards, equivalent to 41.8 Sq.mtrs, in Survey No.121 and 131, Situated at Anmagal Hayathnagar Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, under GHMC Hayathnagar Circle, and Bounded as follows:- NORTH : 40' Wide Road, SOUTH :
Plot No.113/B, EAST : Plot No.112, WEST : Plot No.113/A Western Part
towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.SRINIVAS RAO
A.SUPRIYA
ADVOCATES
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad - 500 039. Cell: 9948104019

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE:RANGA REDDY DISTRICT COURTS AT L.B.NAGAR
O.S.NO. 762 OF 2020

Between:
BANK OF INDIA
Mansurabad Branch, ...PLAINTIFF
AND
Smt. Gowramma Tammali ....DEFENDANT

TO
Smt.Gowramma Tammali, W/o Raghavendra Tammali, Aged about 37 Years, H.No. 3-13-377/1, Rajiv Gandhi Nagar, Chitalkunta, L.B. Nagar, Hydera bad-500074.

Take notice that the Plaintiff filed Suit against you for recovery of Rs.1,03,197-00 ps. The Suit stands posted to 01-02-2023 for your appearance before the above Court and if you fail to appear in person or by an Advocate on 01-02-2023 at 10-30 A.M before the above Court, you will be set ex-parte and the case will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
P.SUSEELA & R.MANI KUMAR
Advocates
H.No.3-4-376/6/2, Basanth Colony, Lingampally, Kachiguda, Hyderabad-500 027

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL
O.S.918 of 2022

Between
B. MURAHARI GOUD & 6 Others ....Plaintiffs
AND
1. The TAHSILDAR, Quthbullapur Mandal,
2. ALL CONCERNED ....Defendants
To,
All Concerned ....Defendant No.2

PUBLIC NOTICE

Please take notice that the Plaintiffs 1. Sri. BATHINI MURAHARI GOUD, S/O Late Bathini Venkata Mallu Goud, 2. Sri. BATHINI RAMULU, S/o. Late Bathini Venkata Mallu, 3. Smt. BATHINI LAVANYA, D/o. Late Bathini Venkata Mallu, W/o. Bathini Kumar, 4. Sri. BATHINI VENKATESWARLU GOUD, S/o. Late Bathini Venkata Mallu Goud, 5. Sri. BATHINI RAMESH, S/o. Late Bathini Venkata Mallu, 6. Sri. BATHINI SRINIVAS GOUD, S/o. Late Bathini Venkata Mallu Goud, 7. Sri. BATHINI KRISHNA GOUD, S/o. Late Bathini Venkata Mallu Goud have filed the above suit against the Defendants vide O.S.918/2022 on the file of the above said Hon'ble Court to declare them as Legal Heirs of Late Sri. BATHINI NARAHARI GOUD, S/o. Late Bathini Venkata Mallu @ Venkata Mallu Goud in respect of the Property i.e., House bearing Flat No.402, in Fourth Floor, with a Plinth Area of 738 Sq. Feet (Including common area) together with an undivided share of land admeasuring 21.3 Sq. Yards or Equivalent to 17.80 Sq. Mtrs., out of total land of 702 Sq. Yards., in the building known as "Ganesh Nilayam", on Plot bearing Nos.1 & 10, in Survey Nos.189/9 & 189/10, Covered under Block No.48, situated at Ganesh Nagar, Quthbullapur Village, Chintal, Quthbullapur Municipal Circle & Mandal, R.R District, now formed as Medchal-Malkajgiri District and the said suit stands posted to 30-01-2023, if any person having any objections in granting said relief may appear before the above court on 30-01-2023 at 10.30 A.M. either in person or through Advocate, failing which, the matter will be heard and decide as exparte.

// BY ORDER OF THE HON'BLE COURT //
G. MALYADRI YADAV, Advocate
48-348/1,Ganesh Nagar, Chintal, HYDERABAD-54.
Cell No.7799473803.

IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE, DISTRICT COURT, AT MEDCHAL-MALKAJGIRI
O.S. No. 2107 of 2022

Between:-
Sri Gavvala Rajkumar .....Plaintiff
AND
Mathsa Venkata Mukteshwar Rao
All concerns .....Defendants

NOTICE

Whereas the above name Plaintiff has filed the above suit for the Declaration of the only surviving legal heir of Late Sri G. Aruna Sundari vide O.S. No. 2107 of 2022 on the file of the Hon'ble II Senior Civil Judge, District Court. at Medchal-Malkajgiri. The matter now posted on 10th February 2023 for your appearance. You are therefore hereby required to be present before the Hon'ble II Senior Civil Judge, District Court. at Medchal-Malkajgiri on 10th February 2023 at 10:30 am. Further if any of the members of general public has got any objection, can appear in the above-mentioned court on the said date and time, failing to which the court shall proceed to determine the matter ex-parte on the material available on record.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

All that property situated at plot No. 32 admeasuring 150 sq. yds in Sy. No. 505/2, 559 and 560 situated at Kapra Village, Keesara Mandal, R.R.District, within the following boundaries: - North: Plot No.41, South: 30' .0 Wide Road, East: Plot No. 33, West: Plot No. 31

// ISSUED USED ORDER OF THE COURT //
Sd/-
PURUHUTA LODHA,
Advocate
A-401, Jai Vayu Towers, Opp. Sai Mandir, Lower tank Bund, Hyderabad-500080.

IN THE COURT OF THE M.A.C.T. (HON'BLE II ADDL. DISTRICT JUDGE) AT NIZAMABAD
IA No. OF 2022
in
O.P.No. 490 OF 2005

Between:
Mohd. Abdul Azeez Petitioner
And
T.Venkatesh Goud ...Respondent

To
Respondent No.1
T.Venkatesh Goud, S/o. T.Satynarayana Goud, aged 40 years, Occ: Owner of Lorry bearing No.AP-16-W-7704, R/o.H.No.1-112/3/R/A, Miyapoor, R.R.District(Hyderabad).

Take notice that several times notices were sent to you, but you avoided to receive them and are returned unserved. Now the above case is posted to 23-01-2023 for your appearance in U/S. 5 of Limitation Act Petition. Therefore, you are hereby required to attend before this Honourable court on 23-01-2023 at about 10.30 A.M. sharp in person or by pleader, failing which the case will be heard and decided in your absence.

Given under my hand and the seal of the court.

By order of the court //
P.HANMANTH REDDY,
BALL.B.,Advocate,
Behind Hotel Kapila,
Hyderabad Road,
NIZAMABAD-503003 (Telangana)
Cell: 9848071999, 9440094999.

IN THE COURT OF THE HON'BLE VTH SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT HYDERABAD
O.S.No. 930 of 2017

BETWEEN:-
P. Narasimhulu Yadav ....Plaintiff
AND
Smt. S. Madhulatha .....Defendant No.1

To
Smt. S. Madhulatha W/o Rajendra Prasad, aged: Major, Occ: Government Employee, R/o H. No: 139/10, Block No.10, Rajeev Gruhakalpa, Bandlaguda, Keesara Mandal, Medchal-Malkajgiri.

Please take notice that the above named Plaintiff filed an Original Suit Vide O.S. No: 930 of 2017, Before the Hon'ble Vth Senior Civil Judge, City Civil Court, At Hyderabad, the notice issued to you through the Court as well as by post was returned un-served. Hence the Hon'ble Vth Senior Civil Judge, City Civil Court, At Hyderabad ordered substitute service by way of paper publication vide orders dt.11-01-2023, the case is now posted on dated: 31-01-2023 for your appearance.

You are therefore, called upon to appear in the O.S. No 930 of 2017 at the Hon'ble Vth Senior Civil Judge, City Civil Court, at Hyderabad on dated: 31-01-2023 at 10.30 a.m. either in person or through an advocate. Otherwise the case will be heard and decided as ex-parte in your absence.

// BY ORDER OF THE COURT //
Sd/-
P.ACHUT RAMA SHASTRY,
Advocate
Off: H.No.10-389/2A, Satyaraghavendera Colony, Malkajgiri, Secunderabad - 500 047.
Ph: 040-27509840, Mob: 9000009840

ఖమ్మం సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-బోడుప్పల్

ఖమ్మం కేంద్రంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి భారత రాష్ట్ర సమితి నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర బీజేపీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలపై పోరాటం చేసేందుకు సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఏర్పడిన భారత రాష్ట్ర సమితి త్వరలోనే దేశంలో కీలకభూమిక పోషిస్తుందని తెలిపారు. ఈ సభకు తరలిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు తదితరులు ఉన్నారు.

హాట్ కేక్‌గా అమ్ముడుపోయిన ల్యాండ్ పార్సెల్స్

- ఎంఎస్‌టీసీ ఆన్‌లైన్ వేలంలో పోటాపోటీ
- అత్యధికంగా గజం రూ.1,11,000
- 9 ల్యాండ్ పార్సెల్ విక్రయాల ద్వారా రూ.195.24 కోట్ల ఆదాయం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) ల్యాండ్ పార్సెల్ ఆన్‌లైన్ వేలం ప్రక్రియకు మంచి ఆదరణ లభించింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎంఎస్‌టీసీ బుధవారం నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లా పరిధిలోని 9 ల్యాండ్ పార్సెల్‌ను ఆన్‌లైన్ ఈ-అక్షన్ ద్వారా విక్రయాల ద్వారా రూ.195.24 కోట్ల ఆదాయం వచ్చింది. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ల్యాండ్ పార్సెల్ కొనుగోలుకు ఆసక్తి కనబరచడంతో అత్యధికంగా గజం రూ.1,11,000 ధర పలికింది. రెండో దశ ల్యాండ్ పార్సిల్స్ అమ్మకాలకు మరో మూడు రోజుల తర్వాత నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు హెచ్ఎండీఏ అధికారులు తెలిపారు.

20న జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా

- సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి



నవతెలంగాణ-హయత్‌నగర్

జీహెచ్ఎంసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి, జీహెచ్ఎంసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య డిమాండ్ చేశారు. హైవేపై జరుగుతున్న ప్రమాదాలన్నీ ప్రభుత్వ హత్యలే అని అన్నారు. ఈనెల 20న ఎల్బీనగర్ జోనల్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం హయత్‌నగర్ సర్కిల్ పరిధిలోని జీహెచ్ఎంసీ కార్మికులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే అనేకమంది కార్మికులు రోడ్డు ప్రమాదాలకు గురయ్యారని ఐదుగురు కార్మికులు చనిపోయారని గుర్తు చేశారు. ఈఎస్ఐ, సెలవు కాలానికి సంబంధించిన వేతనాలను అధికారుల దృష్టికి తీసుకుపోవడంలో జీహెచ్ఎంసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఫలితంగా కార్మికులు వేలాది రూపాయలు నష్టపోతున్నారని దీనికి జీహెచ్ఎంసీ బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ప్రమాదాలకు గురై మరణించిన కార్మికుల కుటుంబానికి పెన్షన్ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వీటన్నిటి సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న నిర్వహించనున్న ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

గ్రేటర్‌లో కంటి వెలుగు క్యాంపులు 5058



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణలో అంధత్వ నివారణ కోసం ప్రజలందరికీ కంటి వైద్యం అందుబాటులోకి తీసుకురావడానికి కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఉచిత కంటి వెలుగు శిబిరాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో స్క్రీనింగ్ సెంటర్ల వద్ద ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఈ నెల 19వ తేదీ నుంచి జూన్ 30 వరకు కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మొత్తం 241 లొకేషన్లలో 5,058 క్యాంపులను 100 రోజుల పాటు నిర్వహించనున్నారు.

చార్మినార్ జోన్‌లో 62 లొకేషన్లలో క్యాంపులు ఏర్పాటు చేశారు. అదే విధంగా ఖైరతాబాద్ జోన్‌లో 32, కూకట్‌పల్లి జోన్‌లో 29, ఎల్బీనగర్‌జోన్‌లో 45, సికింద్రాబాద్ జోన్‌లో 41, శేరిలింగంపల్లి జోన్‌లో 32 లొకేషన్లలో కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క లొకేషన్‌లో హౌస్‌హోల్డ్ వారీగా క్యాంపులను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా చార్మినార్ జోన్‌లో 906 క్యాంపులు ఏర్పాటు చేశారు. ఖైరతాబాద్ జోన్‌లో 710, కూకట్‌పల్లి జోన్‌లో 683, ఎల్బీనగర్ జోన్‌లో 1375, సికింద్రాబాద్ జోన్‌లో 849, శేరిలింగంపల్లి జోన్‌లో 534 క్యాంపులు ఏర్పాటు చేశారు. అందుకోసం ప్రజలకు అవగాహన కల్పించేందుకు జీహెచ్ఎంసీ కరపత్రాలు, ఆహ్వాన కరపత్రాలను కూడా ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయనున్నారు. ఈ కరపత్రంలో కంటి పరీక్ష కోసం క్యాంపుకు వచ్చే తేదీ, సమయం, శిబిరం వివరాలు అందజేస్తారు. క్యాంప్‌కు వచ్చిన సందర్భంలో ఆధార్ కార్డుగానీ, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డు ఏదో ఒకటి ధ్రువీకరణ పత్రం తీసుకురావాల్సి ఉంటుంది. కంటి సమస్యలు ఉన్నవారు ఉచిత కంటి పరీక్ష శిబిరాలకు వెళ్లి పరీక్షలు పూర్తయిన తర్వాత ఉచితంగా కంటి అద్దాలు, మందులు అందజేస్తారు. కంటి పరీక్షల నిర్వహణ అనంతరం అవసరమైన వారికి రీడింగ్ అద్దాలు అక్కడికక్కడే పంపిణీ చేస్తారు. దగ్గర చూపుగాని, దూరం చూపు ఉన్నవారికి 15 రోజుల్లో తమ ఇంటికి అద్దాలు పంపిస్తారు. అదేవిధంగా వారి దృష్టి లోపం వివరాలు అప్పటికప్పుడు రాత పూర్వకంగా తెలియజేసి కంటి అద్దాలపై కూడా స్పష్టంగా ముద్రించి ఇస్తారు. పూర్తి వివరాలకు తమ పరిధిలోని ఆశావర్కర్లు, ఏఎన్ఎంను సంప్రదించాల్సి ఉంటుంది.

ఆధునికతను నేర్చుకోవడానికి శిక్షణ తరగతులు

- జీఎస్ఐ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సీహెచ్ వెంకటేశ్వరరావు
- భౌగోళిక సమాచార వ్యవస్థపై 14వ అంతర్జాతీయ శిక్షణ కోర్సు ప్రారంభం



నవతెలంగాణ-నాగోల్

మానవ జీవితంలోని ప్రతి అంశంలో ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానంలో అత్యాధునికతను నేర్చుకోవడానికి శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయని జీఎస్ఐ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, హెడ్ మిషన్ సీహెచ్ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం నాగోల్ డివిజన్ బండ్లగూడలోని జీఎస్ఐ శిక్షణ సంస్థ కార్యాలయంలో భూవిజ్ఞాన శాస్త్రవేత్తల కోసం భౌగోళిక సమాచార వ్యవస్థపై 14వ అంతర్జాతీయ శిక్షణ కోర్సును ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇండియన్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కో ఆపరేషన్ కార్యక్రమం కింద ప్రతి ఏటా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికీ 13 గ్రూపులు ఇక్కడ శిక్షణ తీసుకోవడం జరిగిందని 14వ గ్రూపునకు ఈనెల 18 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు సెంటర్ ఫర్ జియో ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్, ట్రెనింగ్ సెంటర్‌లో ఈ శిక్షణ ఇవ్వనున్నట్టు వివరించారు. ఇందులో పది దేశాల నుంచి 15 మంది ప్రముఖులు పాల్గొంటున్నట్టు చెప్పారు. అభివృద్ధి చెందుతున్న దేశాలతో సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడే నైపుణ్యాన్ని సృష్టించే సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలనే లక్ష్యంతో శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. శిక్షణ తరగతుల్లో పాల్గొనే ప్రముఖులు జ్ఞానాన్ని పెంపొందించుకోవడమే కాకుండా భారత సంస్కృతిని గురించి తెలుసుకునే అవకాశం ఎంతో ఉందన్నారు. శిక్షణలో జీఎస్ఐ ఆధారిత ప్రాదేశిక డేటా, ప్రాసెసింగ్, విశ్లేషణ, విజువలేషన్‌లతో పాటు పలు కోర్సులను రూపొందించినట్టు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జోసెఫ్, డైరెక్టర్, కోర్సు కో ఆర్డినేటర్ డైరెక్టర్ ఆర్ విజయ్ కుమార్, పలువురు డైరెక్టర్లు, బోధకులు, అంతర్జాతీయ ప్రముఖులు, సిబ్బంది పాల్గొన్నారు.

'ట్రాఫిక్ రూల్స్ పాటించాలి'




నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రెనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏసీపీ జి.శంకర్ రాజు సూచించారు. బుధవారం చిక్కడపల్లి ట్రాఫిక్, ముషీరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో ముషీరాబాద్‌లోని కేర్ హాస్పిటల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు హాజరై మాట్లాడుతూ ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ సుధీర్ బాబు మార్గదర్శకత్వంలో నగరంలోని పాఠశాలు, కాలేజీలు, కార్పొరేట్ ప్రయివేట్ సెక్టార్లలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ప్రతి గంటకు రోడ్డు ప్రమాదాలలో 500 మరణాలు సంభవిస్తున్నాయని, అందులో 81% మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు, హెల్మెట్ ధరించాలని, ప్రతి వాహనదారుడికి హెల్మెట్ లైఫ్‌మేట్ అని పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపినప్పుడు అనుకోని సంఘటన వల్ల ప్రమాదాలు జరిగితే ప్రభుత్వం తరపున, ఇన్సూరెన్స్ కంపెనీలు తదితర ఎలాంటి బెనిఫిట్స్ రావన్నారు. వాహనదారులు పోలీసులను చీటింగ్ చేయకుండా వారికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ధారావత్ నాను నాయక్, ముషీరాబాద్ ఏఎస్ఐ ప్రభాకర్, కేర్ హాస్పిటల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎండీ అబ్దుల్ నఫీ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ ధ్యేయం

- కంటి వెలుగును విజయవంతం చేయాలి
- మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల



నవతెలంగాణ-సంతోష్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అధికారులదే అని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. బుధవారం నియోజకవర్గ కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బందితో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ ధ్యేయమన్నారు. సీఎం కేసీఆర్ పేదల సంక్షేమం కోసమే రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. మలక్‌పేట సర్కిల్-6లో మూసారాంబాగ్, ఓల్డ్ మలక్ పేట, అక్బర్‌బాగ్, సైదాబాద్ డివిజన్లలో 10 కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటుచేశామని చెప్పారు. వారంలో ఐదు రోజులు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు శిబిరాలు కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు, కార్పొరేటర్లు, ఎంఐఎం అధ్యక్షులు, యాక్టివ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి'



నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నామని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ గౌతమ్ రావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం గోల్నాక డివిజన్ గంగానగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మరుగుదొడ్లు శుభ్రం చేసే యంత్రం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోల్నాక డివిజన్ కన్వీనర్ మూల రవీందర్ గౌడ్, ఆర్కే రామచంద్రర్, .రమేష్, రాజేష్, ఈశ్వరరావు, మహమ్మద్ సలీం, మహమ్మద్ కాజా, దామోదర్ నాయుడు, జంగయ్య కృష్ణంరాజు, ప్రశాంత్ దుబే, సునీల్ కుమార్, రవీందర్, రాజు రెడ్డి, గణేష్, రంగారావు, యాదగిరి గౌడ్, శోభ చందర్, స్వప్నప్రియ, రాము పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

నిరుద్యోగుల కోసం ఎస్సీ స్టడీ సర్కిల్లో గ్రూప్-2,3,4 తదితర పోటీ పరీక్షలకు మూడు నెలలపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకోసం జిల్లాకు చెందిన ఎస్సీ యువత నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వి.యాదయ్య తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 18 నుంచి 31లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్ 040-23546552లో సంప్రదించాలని సూచించారు.

కారిడార్ అభివృద్ధి పనుల పరిశీలన

నవతెలంగాణ-నాగోల్

నాగోల్ డివిజన్ పరిధిలో జరుగుతున్న కారిడార్ అభివృద్ధి పనులను కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. నాగోల్ నుంచి అల్కాపూర్ జంక్షన్ సర్కిల్ 3 ఎల్బీనగర్ జోన్ వరకు చేపడుతున్న పుట్‌పాత్, సైక్లింగ్ ట్రాక్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ పంకజ, డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రధాని మోడీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలపై అభ్యంతరకరమైన భాషని వాడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌పై సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్, రంగారెడ్డి జిల్లా బీజేపీ నాయకులు బొక్క నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, వంగ మధుసూదన్ రెడ్డి, రవిచారి, మహేందర్, శ్రవణ్ పాల్గొన్నారు. -నవతెలంగాణ, సరూర్‌నగర్

ఫంక్షన్ హాల్ పనులను త్వరగా పూర్తి చేయాలి

- డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి



నవతెలంగాణ-మీర్‌పేట్

ఫంక్షన్ హాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలో 39వ డివిజన్ పరిధిలోని కమలానెహ్రూ నగర్ కాలనీలో నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ పనులను బుధవారం బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు నివాసం ఉండే కాలనీల్లో శుభకార్యాలు చేసుకునేందుకు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఆలోచించి మంత్రి సబితా ఇంద్రారెడ్డి రూ.50 లక్షలతో ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. ఫంక్షన్ హాల్స్‌లో శుభకార్యాలు చేయాలంటే చాలా డబ్బులు ఖర్చులు అవుతున్నాయని అవి పేదలకు భారంగా మారిందని చెప్పారు. పేదలకు అందుబాటులో మినీ ఫంక్షన్ హాల్ ఉండాలని భావించి ఈ నిర్మాణం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, నాయకులు దీప్‌లాల్ చౌహన్, మాదరి రమేష్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలను ఉపయోగించుకోవాలి

- బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. బుధవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఆరోగ్యమే లక్ష్యంగా 'ఆయుష్మాన్ భారత్' పథకం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. పేదలకు రూ.5 లక్షల వరకు ఇచ్చే ఉచిత ఆరోగ్య బీమా కేంద్ర పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, సామ సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకులు నడికుడి యాదగిరి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేటర్లు అనితా ప్రభాకర్, గౌర రమాదేవి శ్రీనివాస్, బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, జగదీష్ రాజ్ గుప్తా, సామ సుధాకర్ రెడ్డి, దేశపాక జగన్, కొండల్ గౌడ్, మోర యాదయ్య, మహేందర్, బంగారు సురేష్ ఈశ్వర్ రాజకుమార్, ముదిగొండ దేవేందర్ కిషన్, జగన్ పంతులు, భాస్కర్, నివేదిత, సందీప్, అర్చన, పద్మ, రాహూల్, భరత్, స్వేకృత్ రెడ్డి, శివ, రాజు సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

ముజీబ్ ఆధ్వర్యంలో ఎంఎన్‌జే ఆస్పత్రిలో అన్నదానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు అసాధాన్వర్ మెమోరియల్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో బుధవారం 600 మంది నిరుపేద రోగులకు, బంధువులకు రెడ్ హిల్స్‌లోని మెహదీ నవాబ్ జాంగ్ క్యాన్సర్(ఎంఎన్‌జే) ఆస్పత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, సభ్యులు ఖాలీద్ అహ్మద్, బి.శంకర్, ఏపీ శ్రీధర్, ఏపీఆర్వో మహమ్మద్ వహీద్, నాలుగో తరగతి అసోసియేట్ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్, ఆస్పత్రి సభ్యులు బి.శివకుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

- తీర్మానం చేసిన టీడీపీ నాయకులు
- అన్నదానం, పండ్లు, దుప్పట్ల పంపిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో ఎన్టీఆర్ వర్ధంతిని వివిధ ప్రాంతాల్లో నిర్వహించారు. బుధవారం జిల్లా పరిధిలోని అన్ని మున్సిపల్ డివిజన్‌లలో టీడీపీ ఆధ్వర్యంలో పతాకావిష్కరణ చేశారు. ఎన్టీఆర్ చిత్రపటానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు (రగ్గులు) పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పొలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీడీపీ రాజకీయాల కోసమే కాకుండా సేవా దృక్పథంతో, సేవా భావంతో ముందుకెళు న్నామన్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజలతో మమేకమై ఉండటమే తెలుగుదేశం ముఖ్యఉద్దేశమన్నారు. తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థను రూపుమాపి సామాన్యునికి రాజకీయ భవిష్యత్తును కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దేనని గుర్తు చేశారు. రెండు రూపాయలు కిలో బియ్యం, జనతా వస్త్రాలు, తక్కువ ధరకే కరెంటు, ఆడబిడ్డకు ఆస్తిలో సగభాగం, దున్నే వాడిదే భూమి ఇలాంటి ఏన్నో సంక్షేమ పథకాలను ఎన్టీఆర్ ప్రారంభించారని గుర్తు చేశారు. అనంతరం సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పి.సాయిబాబా మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ఎన్టీఆర్ ఆదర్శాల కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జరిగిన వర్ధంతి సభలో ఎన్టీఆర్‌కు భారతరత్న వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి పి.బాలరాజ్ గౌడ్, పెద్దోజు రవీంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

వనస్థలిపురం పనామా చౌరస్తా వద్ద



వనస్థలిపురం: నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి సందర్భంగా గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అనిల్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో వనస్థలిపురం పనామా చౌరస్తా వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా ఎల్బీ నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఇప్పటి నుంచి పనామా చౌరస్తాను ఎన్‌టీఆర్ చౌరస్తాగా పిలుద్దామని కోరారు. కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా.రాజశేఖర్ రెడ్డి, స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా, మాధవరం నర్సింగ్ రావు, యలమంచిలి భానుప్రసాద్, బొల్లా శ్రీకాంత్, వెంపటి నర్సింహా రావు, ఇంద్రారెడ్డి, పొగుల రాంబాబు, శశి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



హయత్‌నగర్‌లో..

హయత్‌నగర్: నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా హయత్‌నగర్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం హయత్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో బాలింతలకు, గర్భిణీలకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మరాటీ బిక్షపతి, రవీందర్ ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, కరణ్ చౌదరి, జై భారత్ రెడ్డి, జేనిగే మహేందర్, సుధాకర్ గౌడ్, జాన్ రెడ్డి, వెంకట్ రమణ, సాహిత్, కుమార్ యాదవ్, రమేష్ గౌడ్, వినయ్, మోహన్ నాయక్, రోహిత్, మల్లికార్జున్, అంజి నాయకులు పాల్గొన్నారు.



హయత్‌నగర్‌లో..

18 సంవత్సరాలు దాటిన వారికి ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని నేడు ప్రారంభం కాబోతున్న కంటి వెలుగు కేంద్రాలకు 18 సంవత్సరాలు పైబడిన వారికి ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవడానికి 127 డివిజన్-గాంధీనగర్, 130 డివిజన్-సూరారం కాలనీ, గణేష్ సొసైటీ, 131 డివిజన్-వాజ్ పేయ్ నగర్, 132 డివిజన్-రాఘవేంద్ర కాలనీ ప్రజలకు ఇంటింటికి వెళ్లి ఆహ్వాన పత్రిక కుత్బుల్లాపూర్ కమ్యూనిటీ ఆర్గనైజర్ మరియు రిసోర్స్ పర్సన్ ల ద్వారా బుధవారం పంపిణీ చేయడం జరిగింది.



ప్రసాద్, సాయిరాం, ఉత్తమ్, అర్జున్, వెంకటేష్, శ్రీనివాస్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బహిరంగ సభకు బయలుదేరిన ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన ఖమ్మంలో బుధవారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున బయలుదేరారు.



'మోడల్' కారిడార్‌లు ఎక్కడెక్కడంటే..

నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని త్వరలో మోడల్ కారిడార్‌లు చుట్టుముట్టనున్నాయి. 29 మోడల్ రోడ్డు కారిడార్‌ల ఏర్పాటుకు జీహెచ్ఎంసీ శ్రీకారం చుట్టింది. ఈ కారిడార్‌లో స్థల ప్రభావాన్ని బట్టి ప్రజల అవసరాల మేరకు వెండింగ్ జోన్లు, గ్రీనరి, పార్కింగ్ ఏర్పాటు చేయనున్నారు.

మోడల్ కారిడార్ వివరాలు...

ఎల్బీనగర్‌జోన్‌లో

ఉప్పల్ సర్కిల్-2లోని హబ్సిగూడ క్రాస్ రోడ్డు నుంచి మూసీ వంతెన నాగోలు వరకు రూ.1.95కోట్లతో 1840 మీటర్ల పొడవున ఫుట్‌పాత్, సైకిల్ ట్రాక్ అభివృద్ధి.

ఉప్పల్ సర్కిల్-2లోని మూసీ వంతెన నాగోల్ నుంచి హబ్సిగూడ క్రాస్ రోడ్డు వరకు రూ.1.96కోట్లతో 1840 మీటర్ల పొడవున ఫుట్‌పాత్, సైకిల్ ట్రాక్ అభివృద్ధి

-నాగోల్ వంతెన (మూసీ నది) నుంచి ఎల్బీనగర్ ఎక్స్‌రోడ్ల వైపు, హయత్‌నగర్ సర్కిల్-3లో రూ.1.98 కోట్ల వ్యయంతో 1750 మీటర్ల పొడవు ఫుట్‌పాత్, సైకిల్ ట్రాక్ అందించడం ద్వారా మోడల్ కారిడార్ అభివృద్ధి

-ఎల్బీనగర్ ఎక్స్ రోడ్ల నుండి హయత్‌నగర్ సర్కిల్-3లో నాగోల్ వంతెన (మూసీ నది) వైపు రూ.1.98 కోట్లతో 1750 మీటర్ల పొడవు ఫుట్‌పాత్, సైకిల్ ట్రాక్‌ను అందించడం ద్వారా మోడల్ కారిడార్ అభివద్ధి

చార్మినార్‌జోన్‌లో

- చాంద్రాయణగుట్ట ఫ్లైఓవర్ నుంచి మొఘల్ కాలనీ, చాంద్రాయణగుట్ట సర్కిల్-8 వరకు రూ.6.కోట్ల వ్యయంతో 1400 మీటర్ల పొడవు మోడల్ కారిడార్ అభివద్ధి.
- రాజేంద్రనగర్ సర్కిల్-11, మొగల్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి దుర్గానగర్ జంక్షన్ వరకు రూ.6కోట్లతో 1225 మీటర్ల పొడవు మోడల్ కారిడార్ అభివృద్ధి.
- రాజేంద్రనగర్ సర్కిల్ నెంబర్-11లోని దుర్గానగర్ జంక్షన్ నుంచి ఆరాంఘర్ వరకు రూ.5.78కోట్లతో 980 మీటర్ల పొడవు మోడల్ కారిడార్ కింద రహదారి అభివృద్ధి.

ఖైరతాబాద్ జోన్‌లో

మెహిదీపట్నం సరోజినీదేవి కంటి ఆస్పత్రి నుండి రేతిబౌలి జంక్షన్ వరకు రూ.1.90 కోట్లతో 1400 మీటర్ల పొడవు ఎల్‌హెచ్ఎస్ ప్రధాన రహదారి ప్రతిపాదిత రహదారి మెరుగుదల.

-మెహదీపట్నం సరోజినీదేవి కంటి ఆస్పత్రి నుంచి రేతిబౌలి జంక్షన్ వరకు రూ.1.75కోట్లతో 1400 మీటర్ల పొడవు ఆర్‌హెచ్ఎస్ ప్రధాన రహదారిని ప్రతిపాదిత రహదారి మెరుగుదల.

మెహిదీపట్నం కెజెడ్ కింద రెతిబౌలి జంక్షన్ నుంచి హ్యాండ్ సింబల్ జంక్షన్ వరకు రూ.93 లక్షల వ్యయంతో 390 మీటర్ల పొడవు ఎల్‌హెచ్ఎస్, ఆర్‌హెచ్ఎస్ ప్రధాన రహదారి ప్రతిపాదిత రహదారి మెరుగుదల.

- మోరిన్ బేకరీ నుంచి మిషా మెడికల్ వరకు ఎల్‌హెచ్ఎస్ రూ.54లక్షల వ్యయంతో 240 మీటర్ల పొడవు ప్రతిపాదిత రహదారి మెరుగుదల.



మోరిన్ బేకరీ నుంచి మిషా మెడికల్ వరకు ఆర్‌హెచ్ఎస్ రూ. 53 లక్షల వ్యయంతో 240 మీటర్ల పొడవు ప్రతిపాదిత రహదారి మెరుగుదల.

మిషా మెడికల్ నుంచి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వరకు ఎల్‌హెచ్ఎస్ రూ.44 లక్షల వ్యయంతో 220 మీటర్ల పొడవు ప్రతిపాదిత రహదారి మెరుగుదల.

-మిషా మెడికల్ నుంచి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వరకు ఆర్‌హెచ్ఎస్ రూ.43లక్షల వ్యయంతో 220 మీటర్ల పొడవు ప్రతిపాదిత రహదారి మెరుగుదల.

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి మేఘన హోసరి వరకు ఎల్‌హెచ్ఎస్ రూ.36 లక్షల వ్యయంతో 160 మీటర్ల పొడవు ప్రతిపాదిత రహదారి అభివృద్ధి.

- ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి మేఘన హోసియరీ వరకు ఆర్‌హెచ్ఎస్ రూ.37లక్షల వ్యయంతో 160 మీటర్ల పొడవు ప్రతిపాదిత రహదారి అభివృద్ధి.
- మేఘన హోసరీ నుంచి బంధన్ ఫంక్షన్ హాల్ వరకు రూ.45 లక్షల వ్యయంతో 240 మీటర్ల పొడవు ప్రతిపాదిత రహదారి మెరుగుదల.
- వార్డ్ నెం.9 మేఘన హోజరీ నుంచి బంధన్ ఫంక్షన్ హాల్ వరకు రూ.46 లక్షల వ్యయంతో 240 మీటర్ల పొడవు రోడ్డు అభివృద్ధిని ప్రతిపాదించారు.
- వార్డ్ నెం.9 బంధన్ ఫంక్షన్ హాల్ నుంచి హీరో ఎస్ఎల్ఎస్ ఆటోమొబైల్ వరకు రూ.45లక్షల వ్యయంతో 230 మీటర్ల పొడవు ప్రతిపాదిత రహదారి మెరుగుదల.
- బంధన్ ఫంక్షన్ హాల్ నుంచి హీరో ఎస్ఎల్ఎస్ ఆటోమొబైల్ వరకు రూ.45.50లక్షల వ్యయంతో 230 మీటర్ల ప్రతిపాదిత రహదారి మెరుగుదల.

హీరో ఎస్ఎల్ఎస్ ఆటోమొబైల్ నుంచి ఎస్ఎం జూనియర్ కాలేజ్ వరకు రూ. 34 లక్షల వ్యయంతో 170 మీటర్ల పొడవు రోడ్డు అభివృద్ధిని ప్రతిపాదించారు.

హీరో ఎస్ఎల్ఎస్ ఆటోమొబైల్ నుంచి ఎస్ఎం జూనియర్ కాలేజ్ వరకు రూ. 34.50 లక్షల వ్యయంతో 170 మీటర్ల పొడవు రోడ్డు అభివృద్ధి ప్రతిపాదించారు.

వార్డు నెం.9 శివాలయం నుంచి ఎస్ఎం జూనియర్ కళాశాల వరకు రూ. 35లక్షల వ్యయంతో 90 మీటర్ల పొడవు రోడ్డు అభివృద్ధి.

- వార్డ్ నెం.9 ఎస్ఎం జూనియర్ కళాశాల నుంచి శివాలయం వరకు రూ.36 లక్షల వ్యయంతో 90 మీటర్ల పొడవు ప్రతిపాదిత రహదారి మెరుగుదల.
- టోలిచౌకి ఫ్లైఓవర్ నుంచి సూర్యనగర్ జంక్షన్ వరకు ఇరువైపులా (ఎస్‌హెచ్ఎస్, ఆర్‌హెచ్ఎస్), పాత ముంబై హైవే, షేక్‌పేట్ వరకు రూ.2కోట్ల వ్యయంతో 450 మీటర్ల పొడవు విస్తరించే భాగంలో బీటీ రోడ్డు, ఫుట్‌పాత్ వేయడం.

షేక్‌పేట్‌లోని సూర్య నగర్ జంక్షన్ నుంచి సబ్జా కాలనీ జంక్షన్ వరకు రూ.2 కోట్ల వ్యయంతో 450 మీటర్ల పొడవు బీటీ రోడ్డు, ఫుట్‌పాత్ వేయడం.

శేరిలింగంపల్లి జోన్‌లో

- సర్కిల్-20 కొండాపూర్‌లోని బయోడైవర్సిటీ జంక్షన్ నుంచి లెదర్ ఇన్‌స్టిట్యూట్ (ఎడమవైపు) వరకు రూ.6 కోట్ల వ్యయంతో 1400 మీటర్ల పొడవు మోడల్ కారిడర్ అభివృద్ధి.
- వార్డ్-105, ఐటి హైట్స్ నుంచి గచ్చిబౌలి, ఖాజాగూడ జంక్షన్ వరకు రూ.5.20 కోట్లతో 1310 మీటర్ల పొడవు మోడల్ కారిడర్ అభివృద్ధి.

నానక్‌రాంగూడ జంక్షన్ నుంచి గచ్చిబౌలి, వార్డు-105 ఐటీహైట్స్ రోడ్డు వరకు రూ.5.50 కోట్ల వ్యయంతో 1310 మీటర్ల పొడవు మోడల్ కారిడర్ అభివృద్ధి.

వైకుంఠచారి సేవలు మరువలేనివి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట




ప్రముఖ సంఘ సేవకులు, జగద్గిరిగుట్ట విశ్వకర్మ సంఘం సలహాదారు గుంటోజు వైకుంఠచారి సేవలు మరువలేనివని మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్త విచారం వ్యక్తం చేశారు. బుధవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి, జగద్గిరి నగర్‌లోని ఆయన నివాసం వద్ద కుమారులు, సంఘ సేవకులు గుంటోజు సంజీవచారి, ద్రోణాచారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి ఆయనతోపాటు ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు సిహెచ్. భాస్కర్‌రెడ్డి, రంగాపురం దయాసాగర్, కూరపాటి. శ్రీరామరాజు, తేరాల.శ్రీనివాస్‌గుప్త, రేగురి ప్రవీణ్‌కుమార్ గుప్త, వి.రామారావు, సరస్వతి, నరేందర్, రాజు, కూరపాటి కరుణాకర్ రాజు, ఇరగ దిండ్ల తమ్మయ్య, రేపన్ గిరిబాబు, బొగ్గుల సురేష్ ముదిరాజ్, పోలేపల్లి శేషారెడ్డి, పబ్బోజు వీరాచారి, జగన్మోహన్ ముదిరాజ్, బంటు ప్రవీణ్, బక్క లక్ష్మణ్, బక్క మల్లికార్జున్ సంతోష్‌లతోపాటు కుటుంబ సభ్యులు. శ్రేయోభిలాషులు సన్నిహితులు, స్థానికులు హాజరై చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

'కంటి వెలుగు'ను పజలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్‌రావులు అన్నారు. అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఈ నెల 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రెండో విడుత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానుందన్నారు. ఈ నెల 19 న మన హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని వలు సెంటర్లలో ప్రారంభిం చబడునని, ఈ చక్కటి సదవ కాశంను ప్రతి ఒక్కరు సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు క్యాంపులు నిర్వహణ ఉంటుందన్నారు. మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో 8 మంది వైద్య సిబ్బంది, ఒక అప్తో మెట్రిస్ట్, ఒక సూపర్ వైజర్, ఇద్దరు ఏఎన్ఎం, ముగ్గురు ఆశాలు, 1 డీఈవో టీంలో సభ్యులుగా ఉంటారన్నారు. రాష్ట్రంలో అవసరం ఉన్న అందరికీ కంప్యూటరైజ్డ్ పరీక్షలు నిర్వహించి, పరీక్షలతోపాటు ఉచితంగా మందులు, కళ్లద్దాలు ఉచితంగా ఇస్తున్నామన్నారు.



ప్రతి కండ్లద్దాల జోడులకు బార్ కోడ్ కూడా పెడుతున్నామన్నారు. హైదనగర్ డివిజన్ పరిధిలోని రాంనరేశ్ నగర్ కమ్యూనిటీ హాల్, హైదనగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ హిల్స్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించబడుతుందన్నారు. హైదర్‌నగర్ డివిజన్ ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు మెంబర్లు, ఏరియా కమిటి మెంబర్లు, బూత్ కమిటీ మెంబర్లు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు అందరూ పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

కంటి వెలుగును ప్రోత్సహించండి

సైకిల్ యాత్రతో 33 జిల్లాల్లో సీనియర్ జర్నలిస్టు పొన్నాల గౌరీశంకర్ అవగాహన

నవతెలంగాణ-బాలానగర్

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేయాలని జర్నలిస్ట్ పొన్నాల గౌరీ శంకర్ అన్నారు. కంటి వెలుగుపై అవగాహన కల్పించడానికి ఆయన సైకిల్ యాత్ర చేపట్టారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని మేధావులు, విద్యావంతులు ప్రతి ఒక్కరూ మానవత్వంతో కంటి వెలుగును ప్రోత్సహించాలని, కంటి వెలుగు కార్యక్రమంపై అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరుతూ సైకిల్ యాత్ర సాగుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పొన్నాల గౌరీశంకర్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టి కంటి సమస్యలు ఉన్న వారి కోసం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని, జిల్లాలోని పలు గ్రామాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు కంటి పరీక్షలు నేటి నుండి 100 రోజులపాటు నిర్వహించి మందులు, కంటి అద్దాలను అందజేయడం జరుగుతుందన్నారు. అవసరాన్ని బట్టి పని చేసి పెద్ద మొత్తంలో విజయవంతంగా సీఎం కేసీ ఆర్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చికిత్సలు చేపట్టడం జరుగుతుందని, ప్రజా హితం కోసం సైకిల్ యాత్ర నిర్వ హించ నున్నారు. ఎటువంటి అపో హాలు లేకుండా ప్రజా ప్రతినిధులు నిష్పత్తి చేస్తూ కంటి పరీక్షలకు ప్రోత్సహించాలని, సంక్షేమ పథకాలు, కంటి వెలుగుపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు సైకిల్ యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో విజయ వంతంగా సాగుతుందని పొన్నాల గౌరీ శంకర్ తెలిపారు.



ప్రముఖ కవి వాకిటి రామ్‌రెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి రంగారెడ్డినగర్ డివిజన్, రంగారెడ్డినగర్ ప్రాంతానికి చెందిన. పారిశ్రామికవేత్త, సంఘ సేవకులు, మానస టూల్ టెక్ అధినేత, ఆత్మీయ భారతి సాహిత్య సేవ సంస్థ అధ్యక్షులు, జీవన సాఫల్య పురస్కారగ్రహీత వాకిటి రామ్‌రెడ్డి ఘన సన్మానం అందుకున్నారు. హైద్రాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో జనవరి 17న తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో గంట జలంధర్‌రెడ్డి సంపాదకత్వంలో వెలువడిన "దారి దీపాలు" పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథి శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి హాజరై గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు, ప్రముఖ కవి తెలంగాణ సాహిత్య అకాడమి పూర్వ అధ్యక్షులు నందిని సిద్దారెడ్డి, కవి, విమర్శకులు, మేడ్చెల్ జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహ్మారెడ్డి, జిరసం అధ్యక్షులు పొరెడ్డి రంగయ్య తదితర మేధావులు వాకిటి రామ్‌రెడ్డి సాహిత్య, సామాజిక రంగంలో చేస్తున్న కృషిని గుర్తించి మెమెంటో, శాలువా, ప్రశంసా పత్రంతో పాటు దారి దీపాలు పుస్తకం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నందిని సిద్దారెడ్డి మాట్లాడుతూ కవి వాకిటి రామ్‌రెడ్డి జనచైతన్య పాటలు రాయడంలో పట్టుసాధించారని, తన గాత్రంతో సభికులను మంత్రముగ్దులు చేస్తారని కొనియాడారు. అనంతరం వాకిటి రామ్‌రెడ్డి మాట్లడుతూ భవిష్యత్‌లో మరిన్ని జనచైతన్య పాటలు రాసి ప్రజలను చైతన్యవంతులను చేస్తానని, మరింత పేరుతెచ్చుకుంటానని, సన్మానించిన సంస్థ అధ్యక్షులు గంట జలంధర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మీయ భారతి సాహిత్య సేవా సంస్థ కార్యవర్గం, బంధుమిత్రులు, సాహితీవేత్తలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రముఖ కవి సుంకిరెడ్డి నారాయణరెడ్డి, ప్రజాభారతి, కవులు ఎస్.ఎన్.చారి, ఉప్పలయ్య, రవీంద్రభారతి సేవకురాలు హేమలతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్‌కు నివాళ్ళర్పిస్తున్న శ్రీనివాస్ కుమార్

నవతెలంగాణ-ఓయూ

టీడీపీ తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ 27వ వర్ధంతిలో సికింద్రాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్‌కుమార్ తార్నాక చౌరస్తాలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళ్లర్పించి, పండ్లు పంపిణీ చేశారు. టీడీపీ తార్నాక డివిజన్ జీఎం.రమేష్, అలకుంట బుచ్చయ్య, బండి మురళి కృష్ణ, గండికోట గిరిబాబు, శంకర్ ముదిరాజ్, చిరంజీవి, సహదేవ, శ్యామ్, శంకర్, ప్రభాకర్, లక్ష్మణ ప్రకాష్, నవీన్, సతీష్, ముక్కు శ్రీను, కాసిం, యాదగిరి పాల్గొన్నారు.



ఉదయం కాలినడతో సమస్యలపై పర్యవేక్షణ

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బిస్తీవాడ ఏసీ గార్డ్స్‌లో ప్రజలతో మమేకం కావడానికి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఉదయం కాలినడకలో భాగంగా పర్యటించి అక్కడ ఉన్న సమస్య లను స్థానికులను అడిగి తెలుసు కున్న కార్పొరేటర్ పి.విజయారెడ్డి. స్ట్రీట్ లైట్స్ సమస్య వివిధ ప్రాంతాల్లో శివరేజీ ఓవర్ ఫ్లో సమస్యలు ఉన్నాయని స్థానికులు ఆమెతో తెలియజేయగా.. జీహెచ్ఎంసీ, విద్యుత్ అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎస్ఎఫ్ఎ శ్రీశైలంతో పాటు స్థానిక బస్తీవాసులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎన్ టీ.ఆర్ చరిత్ర పురుషుడు

నవతెలంగాణ-కల్చరల్

నందమూరి తారక రామారావు చరిత్ర పురుషులని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. శ్రీత్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో శ్రీభారతి మ్యూజిక్ అకాడమీ సంగీత సాహిత్య కళా వికాస వేదిక నిర్వహణలో ఎన్.టీ.ఆర్ శత జయంతి సందర్భంగా శ్రీ భారతి ఎన్.టీ.ఆర్ శతజయంతి పురస్కరాలు కవి డాక్టర్ ఎమ్.కె.రాముకు విశ్వ కళాచైతన్య భారతి బిరుదుతో వ్యాఖ్యాత్రి ఆశాలతను వ్యాఖ్యాన భారతి బిరుదుతో నటుడు సుమన్‌ను విశ్వనట చైతన్య భారతి బిరుదుతో సత్కరించారు.

ముఖ్య అతిథిగా జస్టిస్ చంద్ర కుమార్ పాల్గొని అవార్డ్ గ్రహీతలను అభినందించారు. కళాపోషకుడు నంగునూరి చంద్రశేఖర్ అధ్యక్షత వహించిన సభలో పొత్తూరి రంగారావు,మెడిది వెంకటేశ్వరరావు, డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. చింతలపాటి సురేష్, రాజేష్, కుమార్, అమని, ఇందు నయన తదితరులు పాడిన పాటలు రసానందం లో శ్రోతలను ముంచెత్తాయి.



కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ- కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ పరిధిలోని చెరుకుపల్లి కాలనీలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డివిజన్లో 49 బూత్‌లు స్థాయి కమిటీలు పూర్తిచేయాలని కోరారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు అవిజె జేమ్స్, సిద్ధనాల సంజీవరెడ్డి, పండరి రావు, గణేష్ ,వీరేష్ గుప్తా, శివ, గుల్ల జాన్, డివిజన్ నాయకులు ఏ బ్లాక్ సెక్రెటరీ ఎస్.బాలయ్య, మహిళా నాయకులు వనజ, సంగమ్మ పాల్గొన్నారు.

బాలుడు ఆత్మహత్య

నవతెలంగాణ-బేగంపేట్

బాలుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెస్ట్ బెంగాల్‌కు చెందిన నర్సింగం సతీష్ వ్యక్తి మెదక్‌తో పాటు రంగ్రేజీ బజార్‌లో బంగారు ఆభరణాలు తయారు చేసే షాపును నిర్వహిస్తున్నారు. గత 6 నెలల క్రితం వెస్ట్ బెంగాల్ హుగ్లీకి చెందిన కాశీనాథ్ కుమారుడు సుబ్రత సంత్ర (17) ను షాపులో పనిచేసేందుకు నగరానికి ఆయన తీసుకువచ్చారు. కండోజీ బజార్‌లో మరో 5 మందితో కలిసి బాలుడికి అక్కడే బస, పని చేసే ఏర్పాట్లు చేశారు. దాంతో అందరూ ఇక్కడే పనిచేస్తూ అదే గదిలో నివసిస్తుంటారు . మంగళవారం సుబ్రత సంత్ర బాత్‌రూమ్‌కు వెళ్లి ఎంతకూ తిరిగి రాలేదు. దాంతో గదలో ఉన్న మిగతా వాళ్ల తలుపులు తెరిచి చూడగా బాలుడు తాడుతో బాత్రూంలో ఉరివేసుకుని కనిపించాడు. వెంటనే వాళ్ల మహంకాళి పోలీసులకు సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న పోలీసులు వచ్చి 108కు సమాచారం అందించి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే చనిపోయినట్టు వైద్యులు చెప్పారు. కుటుంబ కలహాలే ఆత్మహత్యకు కారణం అయి ఉంటాయని పోలీసులు అనుమానిస్తున్నారు.



బడుగు బలహీన వర్గాలకు రాజకీయ జీవితం ఇచ్చిన నాయకుడు నందమూరి తారక రామారావు అని టీడీపీ నాయకులు సత్యనారాయణ, వెంకటేష్ చౌదరి అన్నారు. బుధవారం బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని నివాళులర్పించి, ఈ సందర్భంగా ఎన్టీఆర్ తెలుగుజాతికి చేసిన సేవలు గుర్తు చేస్తున్నారు.

-నవతెలంగాణ,అంబర్ పేట



తారకరామారావు 27వ వర్ధంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల పరిధిలోని బసవ తారకం, ఒమేగా, నిమ్స్ హాస్పిటల్స్ వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, శ్రీనివాస్ నాయుడు, బాలాజీ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

-నవతెలంగాణ,బంజారాహిల్స్

భాషా సంఘం స్థాయిలో వంశీ సంస్థ సాహితీ సేవ

అధికార భాషా సంఘం చైర్మెన్ మంత్రి శ్రీదేవి

నవతెలంగాణ-కల్చరల్

గత యాభై వత్సరాలుగా వంశీ ఆర్ట్స్ థియేటర్స్ స్థాపించి సామాజిక, కళా సేవలతో పాటు తెలుగు సాహిత్య వికాసానికి గ్రంథ ముద్రణ లతో అధికార భాషా సంఘం స్థాయిలో కృషి చేస్తున్న వంశీ రామ రాజు ఆధునిక సాహితీ సమారా గాణ చక్రవర్తి అని అధికార భాషా సంఘం చైర్మన్ మంత్రి శ్రీదేవి అభివర్ణించారు. రవీంద్రభారతి ప్రధాన వేదిక పై భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో వంశీ ఆర్ట్స్ ఇంటర్నేషనల్, శుభోదయం గ్రూప్ నిర్వహణలో వంశీ స్వర్ణోత్సవ ప్రచురణ లొ భాగంగా కొత్త కథలు 5 సంపుటి అవిస్కరణ సభ రవీంద్రభారతి ప్రధాన వేదికపై జరిగింది.ముఖ్య అతిథిగా మంత్రి శ్రీదేవి పాల్గొని గ్రంథం అవిస్కరించి మాట్లాడారు. పాత తరం కొత్త తరం రచయిత్రులు 66 మంది కథలను సేకరించి ప్రచురించిన రామ రాజు ను అధికార భాషా సంఘం నిర్వహణ లో పల్లకి లో ఊరేగింపు కు అర్హులని కొని యాడారు. అమెరికా లో ఉండి సాహితీ సేవ చేస్తున్న అల్ల శ్రీనివాస రెడ్డి ఇక్కడి తెలుగు ప్రముఖులకు ఆదర్శనీయులని అభినందిం చారు. సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం అధ్యక్షత వహించిన సభలో వైద్యులు డాక్టర్ గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.రచయిత్రులు అందరూ కలసి డాక్టర్ అల్ల శ్రీనివాస రెడ్డి కి గ్రంధాన్ని లాంఛనంగా అంకిత మిచ్చారు. రామ రాజు స్వాగతం పలుకుతూ వంశీ 13 వ ప్రచురణ కొత్త కథలు 5 వ భాగం అని తెలిపారు. రచయిత్రులు అందరూ కలసి గొలుసు నవల రాయాలని కోరారు. కార్యక్రమానికి తొలుత సుధామయి వ్యాఖ్యానం లో సుజా రమణ బృందం పాటలు అనంతరం రామా చారి శిష్య బృందం గీతా లాపన ఆకట్టుకున్నాయి



మానవ హక్కులు కమిషన్కు ఫిర్యాదు చేస్తాం

నర్సింగం సతీష్ పశ్చిమబెంగాల్‌కు చెందిన కొంత మంది వ్యాపారులు అక్కడి నుంచే కొద్దిపాటు డబ్బులు చెల్లిం చి చిన్న పిల్లలను తీసుకుని వచ్చి కట్టు బానిసలుగా మారుస్తున్నారని వీరిపై మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేస్తామని జన తెలంగాణ రైట్ సొసైటీ ఉపాధ్యక్షులు నర్సింగం సతీష్ తెలిపారు. వేలాది మంది పిల్లలు, యువతను ఇరుకైన గదుల్లో ఉంచి తెల్లవారు జాము నుంచి అర్థరాత్రి వరకు పనులు చేయిస్తున్నారని ఆయన తెలిపారు . వేల మంది ఇలాగే ఇక్కడ మగ్గిపోతున్నారని కార్మిక శాఖ , జీహెచ్ఎంసీ , పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.



అట్టహాసంగా సీఐటీయూ అఖిల భారత

మహాసభ ప్రారంభం

అరుణపతాకాన్ని ఎగురవేసిన అధ్యక్షులు కె.హేమలత

ప్రత్యేక ఆకర్షణగా రెడ్ షర్ట్ వాలంటీర్ల గార్డ్ ఆఫ్ ఆనర్

- అమరవీరుల స్థూపానికి డబ్ల్యూఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శితో సహా సీఐటీయూ నేతల నివాళి



బెంగుళూరు నుంచి నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్(సీఐటీయూ) అఖిల భారత 17వ మహాసభ బుధవారం కర్నాటక రాజధాని అయిన బెంగుళూరు పట్టణంలోని ప్యాలెస్ గ్రౌండ్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె.హేమలతకు కెప్టెన్ మునిరాజ్ నేతృత్వంలోని రెడ్ షర్ట్ వాలంటీర్ల బృందం గార్డ్ ఆఫ్ ఆనర్ ఇచ్చింది. ఆ బృందం నుంచి గౌరవవందాన్ని ఆమె స్వీకరించారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్ పోరాటంలో అసువులు బాసిన అమరులను స్మరించుకుంటూ అక్కడ నుంచి తీసుకొచ్చిన అమరవీరుల జ్యోతిని ఆనందరాజు నేతృత్వంలోని బృందం హేమలతకు అందజేసింది. అనంతరం సీఐటీయూ జెండాను ఆమె ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు 'వర్కర్స్ యూనిటీ జిందాబాద్.. మజ్దూర్-కిసాన్ ఏక్తా..అప్అప్ సోషలిజం..డౌన్‌డౌన్ క్యాప్టలిజం.. ఇంక్విలాబ్ జిందాబాద్.. సమాజివాద్ జిందాబాద్...సీఐటీయూ జిందాబాద్' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద డబ్ల్యూఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి పంబిస్ క్రిస్టిస్, సీఐటీయూ అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్, అధ్యక్షులు కె.హేమలత, మహాసభల ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు, సీనియర్ న్యాయవాది కె.సుబ్బారావు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, ఆలిండియా కిసాన్‌సభ ప్రధాన కార్యదర్శి విజ్జుకృష్ణన్, సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు, జాతీయ కార్యదర్శి చుక్కరాములు, ఉపాధ్యక్షులు ఏకే.పద్మనాభన్, బేబీరాణి, కార్యదర్శి దేబ్‌రాయ్, ఉమేశ్, ఏఆర్.సింధు, కరుమలయన్, జాతీయ కార్యదర్శి, ఎంపీ ఎ.కరీం, ఇతర ఆఫీస్‌బేరర్లు, ఏఐకేఎస్ సహాయకార్యదర్శి కృష్ణప్రసాద్, ఏఐఏడబ్ల్యూయూ సహాయ కార్యదర్శి విక్రమ్, సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఆంధ్రప్రదేశ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగేశ్వర్‌రావు, నర్సింగరావు, తదితరులు పుష్పగుచ్ఛాలనుంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాకారులు పాటలు పాడారు. నివాళులు అర్పించే క్రమంలో ప్రతినిధులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. మహాసభకు 1500 మంది ప్రతినిధులు హాజరయ్యారు.



మాట్లాడుతున్న తపన్‌సేన్

కార్మికుల్ని ఐక్యం చేద్దాం

(మొదటిపేజీ తరువాయి)

అంశాలపై ప్రజలకు విడమర్చి అర్థమయ్యేలా చైతన్యపర్చాలి. కార్మికుల సమస్యలతో పాటు వేతనాలు పెంచాలి, పిల్లలకు రక్షణ కల్పిస్తూ అందరికీ ఉచిత విద్య అందించాలి... వైద్యానికి బడ్జెట్‌లో నిధులు పెంచాలి అనే డిమాండ్లను కూడా తీసుకుని ముందుకు సాగాలి.

నెహ్రూ పరిశ్రమలను స్థాపిస్తే..మోడీ అమ్మేస్తున్నాడు..
ఆర్. చంద్రశేఖరన్, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు

సోషలిస్టు ఐడియాలజీతో దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపర్చేలా ఆనాడు ప్రభుత్వ రంగ సంస్థలను నెహ్రూ స్థాపించారు. మోడీ సర్కారు అవే పరిశ్రమలను ప్రయివేటీకరణ పేరుతో కార్పొరేట్లకు అప్పణంగా కట్టబెడుతున్నది. బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఫైనాన్స్, ఇలా అన్ని రంగాలను నిర్వీర్యం చేస్తున్నది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకే అత్యంత నష్టదాయకం. మరోవైపు దేశంలో కార్మికవర్గంపై దాడి కొనసాగుతున్నది. మతాల వారీగా ప్రజలను విభజించి పాలిస్తున్న వాతావరణం దేశంలో నెలకొంది. ఇండియా అంటే ఇది కాదు. ప్రజాస్వామ్యయుత దేశం. కార్మికులు, కర్షకులు ఒకే వేదికపైకి వచ్చి పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది.

కార్మిక చట్టాల రద్దు అన్యాయం
నాగనాథ్, హెచ్‌ఎంఎస్ కర్నాటక రాష్ట్ర అధ్యక్షులు

దేశంలోని కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం అన్యాయం. అవి ఇంకా అమల్లోకి రాలేదు. వస్తే మాత్రం కార్మికవర్గం తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. దేశంలో మోడీ వన్‌మ్యాన్ షో నడుస్తున్నది. దీన్ని తిప్పికొట్టాలి. దేశం అభివృద్ధి చెందాలంటే మోడీ సర్కారును గద్దె దింపాల్సిందే.

పది కేంద్ర కార్మిక సంఘాలు ఐక్య పోరాటాలను నిర్మించాలి
కె.సోమశేఖర్, ఏఐయూటీయూసీ అధ్యక్షులు

దేశంలోని కార్మికులందర్నీ ఐక్యపర్చి ఐక్య పోరాటాలను చేయాలని పది కేంద్ర కార్మిక సంఘాలను కోరుతున్నా. ఢిల్లీలో మూడు నల్లచట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఐక్యంగా నిలబడి కొట్లాడి వెనక్కి తీసుకునేలా చేశారు. కార్మికవర్గం కూడా లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అలాంటి పోరాట రూపాన్ని తీసుకోవాలి. మహారాష్ట్రలో విద్యుత్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా 72 గంటల పాటు విద్యుత్ ఉద్యోగులు ఆందోళన చేశారు.

అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో దేశం
రాజేంద్రన్ నాయర్, టీయూసీసీ జాతీయ కార్యదర్శి

నేడు మన దేశం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ప్రజల కష్టార్జితం కార్పొరేట్ల పాలవుతున్నది. కార్మికుల హక్కుల కోసం గతంలో త్రైపాక్షిక చర్చలకు అవకాశం ఉండేది. ప్రస్తుతం అలాంటిదేం లేదు. కార్మికులకు ఆయా సంస్థల్లో ఉద్యోగ, సామాజిక భద్రత లేకుండా పోయింది. ప్రయివేటీకరణతో దోపిడీ మరింత పెరిగింది. ఇలాంటి తరుణంలో కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా పోరాడాలి.

వర్గదృక్పథంలో ప్రభుత్వ విధానాలను చూడాలి అశోక్ ఘోష్, యూటీయూసీ ప్రధాన కార్యదర్శి

ఓ వైపు దేశాన్ని నాశనం చేస్తూ మరోవైపు 75 ఏండ్ల స్వాతంత్ర్యం పేరుతో ఆజాదీకా అమృత్ మహోత్సవాలను నిర్వహించడం విడ్డూరంగా ఉంది. పెద్దనోట్ల రద్దుతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. మరోవైపు దేశంలో ఇండ్లులేనివారి సంఖ్య, కనీసం తిండి కూడా తినలేని వారి సంఖ్య క్రమంగా పెరిగిపోతున్నది. ఇదేనా అభివృద్ధి? 30న జరిగే ఆల్ ట్రేడ్ యూనియన్స్ కన్వెన్షన్ భవిష్యత్ పోరాటాలకు తొలి అడుగుగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం.

మిలిటెంట్ పోరాటాలు చేయాలి
సోనియా జార్జి, సేవా ప్రధాన కార్యదర్శి

దేశంలో అసంఘటిత రంగంలోని మహిళా కార్మికుల సమస్యలపై మా సంఘం పనిచేస్తున్నది. కోవిడ్ తర్వాత ప్రజల ఉపాధి తీవ్రంగా దెబ్బతింది. ఉపాధి కోల్పోయిన వారిలో మహిళలే ఎక్కువ. ప్రజల నుంచి వసూలు చేసిన పన్నులు కార్పొరేట్లకు అందుతున్నాయి. రైతులు, ప్రజల నుంచి ముక్కుపిండి వసూలు చేసే బ్యాంకులు.. కార్పొరేట్ల విషయంలో ప్రేమ చూపుతున్నాయి. లక్షల కోట్ల రూపాయల బకాయిలను మాఫీ చేయడమే దీనికి కారణం. కార్మిక వర్గ సమస్యలపై మిలిటెంట్ తరహా పోరాటాలు చేయాలి.

వలస కార్మికుల బతుకులు దుర్భరం
క్లిఫ్టన్, ఏఐసీసీటీయూ జాతీయ కార్యదర్శి

కోవిడ్ కాలంలో వలస కార్మికుల బతుకులు దుర్భంగా మారాయి. వారి విషయంలో ఉన్న చట్టాలు కూడా అమలు చేయలేదు. పైగా కోవిడ్ కాలంలో సొంతూర్లకు వెళ్లే క్రమంలో వారి బాధలు అన్నీ ఇన్నీ కావు. వారిపై మోడీ సర్కారు లాఠీచార్జీలు కూడా చేయించింది. వలస కార్మికుల చట్టాలను మరింత పకడ్బందీగా అమలయ్యేలా పోరాటాలను ఉధృతం చేయాలి.

2 కోట్ల ఉద్యోగాలు రాకపాయే..కోట్ల ఉద్యోగాలు పాయే.. వేణుస్వామి, ఎల్‌పీఎఫ్ జాతీయ కార్యదర్శి

మోడీ ఏటా ఇస్తానన్న రెండు కోట్ల ఉద్యోగాలు రాలేదు. పైగా ఉన్న ఉద్యోగాలను కోల్పోతున్న పరిస్థితి. ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశాలు అస్సలు నిర్వహించడం లేదు. లేబర్ సంస్కరణల పేరుతో కార్మికుల హక్కులపై దాడి జరుగుతున్నది. 90శాతం కార్మికులు నేడు చట్టాల పరిధి నుంచి తప్పించబడిన దుస్థితి. సేలం, విశాఖ స్టీల్ ప్లాంట్లను నిర్వీర్యం చేసే యత్నాన్ని మోడీ సర్కారు చేస్తున్నది. రక్షణరంగాన్నీ నిర్వీర్యం చేయడం దారుణం. ఆర్థిక పోరాటాలకే పరిమితం కాకుండా ఎన్నికల్లోనూ ప్రభావితం చేసేలా కార్యాచరణ ఉండాలి.

పెట్టుబడిదారీ విధానం విఫల వ్యవస్థ

రాజకీయ లక్ష్యం లేకుండా పోరాటాలు సరిగాదు : సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత

- యాజమాన్య-కార్మికుల మధ్య సంబంధాలను గుర్తించి పోరాటాలు చేయాలి : అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్
- అమరవీరులకు సంతాపం ప్రకటించిన మహాసభ

బెంగుళూరు నుంచి నవతెలంగాణ ప్రతినిధి

ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ విధానం తీవ్ర సంక్షోభంలో ఉందనీ, అదొక విఫల వ్యవస్థ అని సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత అన్నారు. రాజకీయ లక్ష్యం లేకుండా పోరాటాలు సరిగాదన్నారు. బెంగుళూరులోని ప్యాలెస్‌గ్రౌండ్‌లోని కామ్రేడ్ రంజనా నిరులా, రఘునాథ్‌సింగ్ వేదికపై జరుగుతున్న సీఐటీయూ అఖిల భారత 17వ మహాసభలో ఆమె మాట్లాడారు. ఈ సంక్షోభం గతంలో లాగా ఒక విభాగానికి, ఒక ప్రాంతానిక పరిమితమై లేదని చెప్పారు. అమెరికా మొదలుకుని, యూరప్, శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ ఇలా అనేక దేశాల్లో తీవ్రమైన సంక్షోభం నెలకొందని గుర్తు చేశారు. దేశంలోనూ దీని ప్రభావం ఉందని చెప్పారు. ఈ క్రమంలో కార్మిక హక్కులు మరింత హరించబడుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు తగ్గట్టు వేతనాలు పెరగడం లేదని పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలూ తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానాలను సరైన పద్ధతిలో అర్థం చేసుకుని పోరాటాలను నిర్మించాల్సిన అవసరముందనీ, సైద్ధాంతిక పోరాటాలకు సన్నద్ధం కావాలని ప్రతినిధులకు పిలుపునిచ్చారు. సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ మాట్లాడుతూ మారుతున్న పాలకుల విధానాలకు అనుగుణంగా కార్మిక సమస్యల్లోనూ మార్పులు వస్తున్నాయన్నారు. యాజమాని, కార్మికుడి మధ్య సంబంధాల్లోనూ మార్పులు జరుగుతున్నాయన్నారు. వాటిని సరైన పద్ధతిలో గమనించి, అర్థం చేసుకుని పోరాటాలను రూపొందించాల్సిన అవసరం మనపై ఉందని సూచించారు. గతంలో లాగా సంఘటిత రంగంగా ఇప్పుడు కార్మికుల్లేరని అన్నారు. అలాగని అసంఘటితంగానూ కాకుండా అప్రెంటీస్, ట్రైనీ తదితర పేర్లతో మార్పులు వస్తునాయన్నారు. రెగ్యులర్ ఎంప్లాయిస్ అనే పద్ధతే భవిష్యత్‌లో కనుమరుగయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. వీటిని అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా పోరాటాలను రూపొందించాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా ఆర్థిక సంక్షోభం పెరిగే కొద్దీ పెట్టుబడీదారి విధానం మతాలు, రంగులు, జాతుల పేరుతో ప్రజల మధ్య చీలిక తీసుకొచ్చి దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఇది భారతదేశంలోనూ మతతత్వం పేరుతో ప్రజలను విడగొట్టే ప్రయత్నం సాగుతోందన్నారు. అందుకే వర్గ పోరాటంతోపాటు, సామాజిక పోరాటాలపైనా దృష్టి సారించాల్సి ఉందన్నారు. ప్రజల మధ్య ఐక్యత పెంచి పోరాటాల్లో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు.

తీర్మానాలు


సీఐటీయూ 17వ మహాసభలో మొదటి రోజు సంతాపతీర్మానాన్ని ప్రవేశపెట్టారు. గత మహాసభ నుంచి ఇప్పటి వరకు మృతి చెందిన సీఐటీయూ నాయకులతోపాటు, కోవిడ్‌తోనూ, ఇతర అనారోగ్య కారణాలతో మృతి చెందిన ప్రముఖులకు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లుస్వరాజ్యం, తదితరులకు నివాళులు అర్పిస్తూ అమిత్ గుహ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం కేజీఎఫ్ పోరాట అమరవీరులకు, మధ్యప్రదేశ్‌లో సిమెంటు కార్మికుల పోరాటంలో హత్యగావించబడిన సీఐటీయూ నేత మనీష్ శుక్లాకు నివాళులు అర్పిస్తూ మరో సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం మహాసభ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించింది.



అమరవీరుల స్థూపానికి నివాళ్లు అర్పిస్తున్న సాయిబాబా, చుక్క రాములు, పాలడుగు భాస్కర్, బి. వెంకట్, జె. వెంకటేష్, రెడ్‌షర్ట్ వాలంటీర్లకు సెల్యూట్ చేస్తున్న హేమలత

బీజేపీ విధానాలతో అంతరాలు తీవ్రం

- సీఐటీయూ 17వ మహాసభ ఆహ్వానసంఘం గౌరవాధ్యక్షులు కె.సుబ్బారావు



బెంగుళూరు నుంచి నవతెలంగాణ ప్రతినిధి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో దేశంలో అసమానతలు, ఆర్థిక అంతరాలు తీవ్రంగా పెరుగుతున్నాయని సీఐటీయూ 17వ మహాసభ ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు కె.సుబ్బారావు ఆందోళన వ్యక్తం చేశారు. బెంగుళూరులోని ప్యాలెస్‌గ్రౌండ్‌లోని కామ్రేడ్ రంజనా నిరులా, రఘునాథ్‌సింగ్ వేదికగా ప్రారంభమైన సీఐటీయూ మహాసభలో ఆయన ఆహ్వానసంఘం తరఫున ప్రసంగించారు. దేశం నేడు ఆర్థిక, పొలిటికల్, సామాజిక, సాంస్కృతిక రంగాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయని చెప్పారు. బీజేపీ మత, కుల విభజన రాజకీయాలతో కార్మికులను, ప్రజలను చీల్చి రాజకీయ లబ్ధి పొందుతున్నదని విమర్శించారు. ప్రభుత్వ రంగంలో ఒక్క కొత్త పరిశ్రమనూ తేకపోగా ఉన్నవాటిని ప్రయివేటుపరం చేస్తూ పోతున్నదని విమర్శించారు. దేశంలో ప్రధాన సమస్యలపై కార్యాచరణ రూపొందించుకుని సీఐటీయూ పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బెంగుళూరు నగరంలో స్వాతంత్ర్యానికి ముందు, నెహ్రూకాలంలో పారిశ్రామికంగా ఏవిధంగా అభివృద్ధి చెందిందో వివరించారు. ఇండియాలో పూర్తిస్థాయిలో విద్యుద్దీకరణ జరిగిన తొలి నగరం బెంగుళూరేనని చెప్పారు. బెంగుళూరు నగర చరిత్రను వివరించారు.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వెనుక

సామ్రాజ్యవాద విస్తరణ కాంక్ష

- అన్ని సంఘాల మధ్య ఐక్యత అవసరం: డబ్ల్యూఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి పంబిస్ క్రిస్టిస్



బెంగుళూరు నుంచి నవతెలంగాణ ప్రతినిధి

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వెనుక సామ్రాజ్యవాద విస్తరణ కాంక్ష ఉందని డబ్ల్యూఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి పంబిస్ క్రిస్టిస్ అన్నారు. ఆ రెండు దేశాల యుద్ధం ద్వారా రష్యాపై ప్రపంచదేశాలతో ఆంక్షలు విధించి యూఎస్ఏ లబ్ధి పొందాలని చూస్తున్నదని విమర్శించారు. బెంగుళూరులోని ప్యాలెస్ గ్రౌండ్‌లోని కామ్రేడ్ రంజనా నిరులా, రఘునాథ్ సింగ్ వేదికగా జరుగుతున్న సీఐటీయూ అఖిల భారత 17వ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. వర్గదృక్పథంతో పనిచేస్తున్న సీఐటీయూకి అభినందనలు తెలుపుతున్నానన్నారు. డబ్ల్యూఎఫ్‌టీయూ నిరంతరం ప్రపంచ శాంతి కోసం కృషి చేస్తున్నదని చెప్పారు. సామ్రాజ్యవాద విస్తరణ కాంక్షతో జరుగుతున్న యుద్ధాలను ఖండించాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికవర్గాన్ని దోపిడీచేసే పాలసీలు ఎక్కువయ్యాయనీ, దీంతో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయని వాపోయారు. సామ్రాజ్యవాదం వల్ల ఎక్కువగా నష్టపోతున్నది కార్మికవర్గమేనని చెప్పారు.

కార్మికుల హక్కులను కాపాడేందుకు డబ్ల్యూఎఫ్‌టీయూ, దాని అనుబంధ సంఘాలు పోరాటాలు చేస్తున్నాయన్నారు. అయితే, ఈ పోరాటాలపై పాలకవర్గాలు తీవ్ర అణచివేత చర్యలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. బ్యూరోక్రసీతో అవినీతి పెరిగిపోతున్నదన్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక హక్కులను కాపాడుకునేందుకు పోరాటాలే మార్గమని చెప్పారు. దీనికి అన్ని సంఘాల ఐక్యత అవసరమని నొక్కిచెప్పారు. ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి... సీఐటీయూ వర్ధిల్లాలి.. డబ్ల్యూఎఫ్‌టీయూ వర్ధిల్లాలి...అంటూ చివర్లో ఆయన నినాదాలు చేశారు. డబ్ల్యూఎఫ్‌టీయూ తరఫున సీఐటీయూ అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కె.హేమలత, తపన్‌సేన్‌లకు జ్ఞాపికలను అందజేశారు.

బీజేపీని ఓడించేందుకే బీఆర్‌ఎస్‌కు మద్దతు


ఫాసిస్టు సిద్ధాంతాన్ని అనుసరించే పార్టీ బీజేపీ

- ఎన్నికలప్పుడే సీట్లు, ఓట్లు, పోటీల గురించి..
- ఉమ్మడి ఖమ్మం జిల్లా సమస్యలను ముఖ్యమంత్రి పరిష్కరించాలి.. : బీఆర్‌ఎస్ ఆవిర్భావ సభలో సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని, కూనంనేని

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్‌ఎస్ లక్ష్యం వచ్చే ఎన్నికల్లో బీజేపీని మట్టి కరిపించి, గద్దె దించడమేనని ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ఇప్పటికే ప్రకటించడం వల్లనే ఆ పార్టీకి మద్దతు ఇచ్చామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. పార్టీ పేరు చూసో.. నాయకుని బొమ్మ చూసో సమర్థించడం, వ్యతిరేకించడం తమ పార్టీకి అలవాటు లేదని, ఆ పార్టీ ప్రకటించే విధానాన్ని బట్టి సీపీఐ(ఎం) నిర్ణయం ఉంటుందని తెలిపారు. ఖమ్మం నూతన కలెక్టరేట్ వెనుక బుధవారం ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ సభలో తమ్మినేని, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ.. బీజేపీ అనేది ఓ సాదాసీదా రాజకీయ పార్టీ కాదని.. దేశంలో బలహీనపడుతున్న చాతుర్వర్ణ, కులవ్యవస్థను పున:ప్రతిష్ఠించడంతో పాటు దేశంలో అమల్లో ఉన్న రాజ్యాంగం మౌలిక స్వరూపాన్ని మార్చడమే బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమని తెలిపారు. అలాంటి బీజేపీ అధికారంలో ఉండకూడదనే లక్ష్యం, రాజకీయ విధానాన్ని సీపీఐ(ఎం) కలిగి ఉందని స్పష్టంచేశారు. దానికనుగుణంగానే గతేడాది నుంచి రాష్ట్రంలో కేసీఆర్‌కు, బీజేపీకి వ్యతిరేక పోరాటం జరుగతుందన్నారు. రాష్ట్రాల హక్కులు, రాజ్యాంగం నిలపడం కోసం, విద్యుత్ చట్టానికి వ్యతిరేక పోరాటం వంటివాటిలో తెలంగాణ ప్రభుత్వం పటిమ హర్షనీయమన్నారు. అందుకే సీపీఐ(ఎం) బీఆర్‌ఎస్‌ను సమర్థిస్తోందన్నారు. ఎన్నికలు, పొత్తులు, సీట్లు, ఏ సీటు, ఎవరు పోటీ వంటివన్నీ ఎన్నికలు వచ్చినప్పుడు మాట్లాడుకోవచ్చని తెలిపారు. రాబోయే కాలంలో తెలంగాణలో బీజేపీ అడుగుపెట్టనీయబోమని, వాళ్ల అడుగు ఊడేంత వరకూ కమ్యూనిస్టులు నిద్రపోరన్నారు. జిల్లాలో అనేక ఏండ్లుగా నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి పరిష్కరించాలని కోరారు. దుమ్ముగూడెం సాధన కోసం రాజశేఖరరెడ్డి హయాంలో 2,600 కి.మీ పాదయాత్ర చేశానని, ప్రాజెక్టు వచ్చినా నిధులు మంజూరు కాలేదన్నారు. ఆ తర్వాత దాని పేరుమార్చి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పోడు భూముల సమస్యను పరిష్కరించాలని, సాగులో ఉన్న భూములకు ఫిబ్రవరిలోపు పట్టాలిస్తామన్న సీఎం హామీ నిలుపుకోవాలన్నారు. గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు, భద్రాచలం పట్టణ విభజన రద్దు చేసి ఒకే పంచాయతీగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. భద్రాచలం ముంపునకు గురికాకుండా కరకట్టల ఎత్తు, పొడవు విస్తరించాలన్నారు. ఖమ్మంలో యూనివర్శిటీ ఏర్పాటు చేయాలన్నారు. గ్రానైట్ పరిశ్రమను కాపాడాలన్నారు. బీఆర్‌ఎస్ ఆవిర్భావ సభకు హాజరైన లక్షలాది ప్రజానీకానికి, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ నాయకత్వం, కార్యకర్తలు, శ్రేయోభిలాషులకు సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తరఫున శుభాకాంక్షలు తెలిపారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. కమ్యూనిస్టు యోధులు జన్మించిన



తెలంగాణ గడ్డపై బీజేపీకి చోటులేదన్నారు. ప్రపంచంలో హిట్లర్ నియంతలా పేరొందారని.. ఇప్పుడు ప్రధాని మోడీ హిట్లర్‌నే మించిపోయారని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాలను మింగేస్తుందని, ఇప్పటికే 8 రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చివేసిందని తెలిపారు. మోడీ అబద్ధాలు పలకడంలో దిట్టగా మారారని, ఆయనకు నార్కో పరీక్షలు చేయాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీకి దేశం, రాజ్యంపై ప్రేమ లేదని, ఆయన ప్రేమ అంతా అంబానీ, అదానీలపై మాత్రమేనన్నారు. గాంధీ జపం చేస్తూనే గాడ్సేలకు గుడి కడతారని విమర్శించారు. భారతదేశ సమాజంలో నాల్గవ వంతు ముస్లింలు ఉన్నారని హిందూ, ముస్లిం సహా అన్ని మతాల వారు అన్నదమ్ముల్లా మెలుగుతున్న దేశం మనదన్నారు. రైల్వేలు, సింగరేణి, ఎల్ఐసీ సహా ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకునేందుకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు అనూహ్య స్పందన

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్



సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం మధ్య నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు ప్రయాణీకుల నుంచి సానుకూల స్పందన లభించిందని దక్షిణ మధ్య రైల్వే అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి మూడు రోజులకు గాను 100 శాతం కంటే ఎక్కువ సామర్థ్యంతో నడిచిందని పేర్కొన్నారు. విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ మధ్య ప్రయాణానికి, మొదటి మూడు రోజులు సగటు ఆక్యుపెన్సీ మొదటి రోజు 99శాతం, రెండో రోజు 144శాతం, మూడో రోజు 149శాతంగా ఉందని తెలిపారు.

సరుకు రవాణాలో దక్షిణ మధ్య రైల్వే రికార్డు : తొమ్మిది నెలల 16 రోజుల్లో రూ.10 వేల కోట్ల రాబడి

సరుకు రవాణాలో దక్షిణ మధ్య రైల్వే రికార్డు సాధించింది. కేవలం తొమ్మిది నెలల 16 రోజుల్లో రూ.10 వేల కోట్ల రాబడిని దాటింది. గతంలో 2019 మార్చి తొమ్మిది నాటికి 343 రోజుల్లో రూ.10 వేల కోట్ల రాబడి రికార్డును దీంతో అధిగమించినట్లైంది. 100 మిలియన్ టన్నుల లోడింగ్ మార్కును సైతం దాటడం విశేషం.

సరుకు రవాణాలో 50 శాతం బొగ్గు, సిమెంట్ 26 శాతం, దాదాపు 11 శాతం ఆహార ధాన్యాలు, ఎరువులుంటున్నాయి. రికార్డు స్థాయి రాబడి వచ్చేందుకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అభినందనలు తెలిపారు.

నరసింహుణ్ని దర్శించుకున్న సీఎంలు

సీఎం కేసీఆర్‌తో పాటు ఢిల్లీ, పంజాబ్ సీఎంల పూజలు

- ఘనస్వాగతం పలికిన అధికారులు
- పోలీసుల భారీ బందోబస్తు



నవతెలంగాణ– యాదగిరిగుట్ట

యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, భగవంత్ సింగ్, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్‌యాదవ్ దర్శించుకున్నారు. బేగంపేట విమానాశ్రయం నుంచి రెండు ప్రత్యేక హెలికాప్టర్లలో వారితోపాటు కేరళ సీఎం పినరయి విజయన్, సీపీఐ జాతీయ కార్యదర్శి డి.రాజా గుట్టకు వచ్చారు. పినరయి విజయన్, డి.రాజా ప్రెసిడెన్సీ షూట్‌లో ఉండి అక్కడి నుండే గుట్ట నిర్మాణాన్ని పరిశీలించారు. ఆలయం వద్ద సీఎంలు కేసీఆర్, కేజ్రీవాల్, భగవంత్ సింగ్, మాజీ సీఎం అఖిలేష్ యాదవ్‌కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేదమంత్రోచ్చరణల మధ్య అర్చకులు ఆశీర్వచనం చేశారు. స్వామి వారి ఫొటోలు, తీర్థప్రసాదాలు వారికి బహూకరించారు. యాదాద్రి విశేషాలను ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి వివరించారు. వీరి పర్యటన సందర్భంగా పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. సుమారు 1600మందితో బందోబస్తు చేపట్టారు. ఆర్జిత సేవలతోపాటు దర్శనాలకు సందర్శకులను అనుమతించలేదు. ఉదయం 11.10 నిమిషాలకు గుట్టకు వచ్చిన ముఖ్యమంత్రులు 12.50కి ఖమ్మం బయల్దేరారు. వారి వెంట మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎంపీ సంతోష్, కలెక్టర్ పమేలా సత్పతి ఉన్నారు.



బీమా కోసం వేరొకరిని హత్య చేసి.. తానే మరణించినట్టు ధ్రువీకరణ

- సచివాలయ ఉద్యోగి దుర్మార్గం : మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

నవతెలంగాణ–మెదక్ రూరల్

బీమా కోసం ఓ వ్యక్తిని హత్య చేసి.. కాల్చి వేసి.. తానే మరణించినట్టు నమ్మించిన ఓ సచివాలయ ఉద్యోగి దుర్మార్గాన్ని మెదక్ పోలీసులు ఛేదించారు. తాను మరణిస్తే వచ్చే కోట్ల రూపాయల బీమాతో ప్రయోజనం పొందాలనుకున్న ఉద్యోగి పాత్‌లోత్ ధర్మను బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని, చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని హెచ్చరించారు. ఈ నెల 9న మెదక్ జిల్లా టేక్మాల్ పోలీసుస్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామ శివారులో జరిగిన కారు దగ్ధం, వ్యక్తి దహనం కేసులో విస్తుపోయే వాస్తవాలను బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మీడియాకు వెల్లడించారు. ధర్మ కేసులో ప్రత్యేకంగా నాలుగు బృందాలను ఏర్పాటు చేసి ఛేదించామన్నారు.

టేక్మాల్ మండల్ వెంకటాపూర్, భీమ్లా తండాకు చెందిన పాత్‌లోత్ ధర్మ.. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదలశాఖలో సహాయ సెక్షన్ అధికారిగా (ఏఎస్‌వో) పనిచేస్తూ కూకట్‌పల్లిలో నివాసం ఉంటున్నాడు. తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే అత్యాశతో 2018లో షేర్ మార్కెట్లో, స్టాక్ మార్కెట్లో డబ్బులు ఇన్వెస్ట్ చేయడం మొదలుపెట్టాడు. మొదట్లో మంచి లాభాలు రావడంతో పెట్టుబడులు మరింత పెంచాడు. అనంతరం భారీ నష్టాలను చవిచూడాల్సి రావడంతో చిట్‌ఫండ్ కంపెనీలో చిట్టీలు వేస్తూ తద్వారా వచ్చిన సొమ్మును షేర్ మార్కెట్లో మళ్లీ పెట్టుబడులు పెట్టడం మొదలు పెట్టాడు. మళ్లీ నష్టాలు చవిచూడాల్సి వచ్చింది. ఇలా ఆన్‌లైన్ బెట్టింగులు, షేర్‌మార్కెట్, చిట్టీలకు అలవాటుపడటంతో అతని అప్పులు రూ.85 లక్షల వరకు చేరాయి. ఈ అప్పుల నుంచి ఏదో ఒక మార్గం ద్వారా బయట పడాలని నిర్ణయించుకొని ఆరు నెలల కిందట నుంచి అతని పేరుమీద దాదాపు 25 ఇన్సూరెన్స్‌లు కడుతున్నాడు. వాటి విలువ సుమారు రూ.7.40 కోట్లు ఉంటాయి. దాంతో తాను చనిపోతే వచ్చే బీమా డబ్బులతో అప్పులు తీర్చొచ్చనే ఆలోచన చేశాడు. ఈ క్రమంలో అతని కుటుంబ సభ్యులతో చర్చిస్తూ ఒక పథకాన్ని రూపొందించాడు. ఈ పథకం ప్రకారం అతని లాగే ఉన్న మరో వ్యక్తిని చంపి దాని ద్వారా వచ్చే ఇన్సూరెన్స్ డబ్బులతో అప్పుల నుంచి బయటపడొచ్చనే మార్గాన్ని ఆలోచించాడు. కాగా, అతని లాగే ఉండే అంజయ్యను నాంపల్లి మెట్రో స్టేషన్‌లో 2022 నవంబర్‌లో గుర్తించిన ధర్మ.. వారి తోటలో ఉద్యోగం ఉందని. రూ.15 వేల నుంచి రూ.20వేల వరకు జీతం ఇస్తామని అంజయ్యని నమ్మించి వారి వెంట తీసుకెళ్లారు. అంజయ్య మద్యం మత్తులో ఉన్నాడని గమనించిన ధర్మా, అతని అక్క కొడుకు శ్రీనివాస్.. అతన్ని చంపితే ఇన్సూరెన్స్ డబ్బులు రాకపోవచ్చని, పన్నాగాన్ని వాయిదా వేసి అంజయ్యను నిజామాబాద్‌లోని స్టార్‌లైట్ లాడ్జికి తీసుకెళ్లి ఆ రాత్రికి అక్కడే బస చేశారు. కాగా, భోజనం చేసేందుకు బయటకువెళ్లిన అంజయ్య తిరిగి రాకపోవడంతో వారి హత్యా పథకం బెడిసికొట్టింది. ఈ సారి మరో పథకం రచించి.. ఒక సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు చేశారు. అనం తరం జనవరి 8 ఉదయం ధర్మ. నిజామాబాద్ రైల్వేస్టేషన్ అడ్డాపై 40 నుంచి 45 ఏండ్ల వయస్సున్న బాబు అనే వ్యక్తిని సంప్రదించారు. రోజు కూలీ డబ్బులు ఇస్తామని చెప్పి బాబును బాసరకు తీసుకెళ్లి గుండు కొట్టిం చారు. అక్కడి కారులో ముగ్గురు కలిసి టెక్మాల్ మండలం వెంకటాపూర్ శివారుకు వచ్చే వరకు మత్తులో ఉండే విధంగా కల్లు తాగించారు. 8వ తేదీ రాత్రి 11.50 గంటలకు చేరుకున్న వారు.. కారులోపల, బయట ప్రధాన నిందితుడు పెట్రోల్ పోసి ఆ వ్యక్తిని ముందర కూర్చోవాలని చెప్పడంతో అనుమానించిన బాబు అందుకు ఒప్పుకోలేదు. దాంతో కారు లో ఉన్న గొడ్డలితో బాబుని హత్య చేసి కారు ముందు సీట్లో కూర్చో బెట్టి పెట్రోల్ పోసి తగులబెట్టి వారు పరారయ్యారు. ఉదయాన్నే ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు.. విచారణ చేపట్టగా.. ఈ హత్యోదంతం వెలుగులోకి వచ్చింది. దాంతో ఈనెల 17న నిందితులు మెదక్ వస్తు న్నారనే పక్కా సమాచారంతో వారిని అదుపులోకి తీసుకున్నామని ఎస్పీ తెలిపారు. ఈ హత్యకు కుటుంబీకుల సహకారం ఉండటంతో వారి పై కూడా పలు సెక్షన్ల కింద కేసులు నమోదుచేసినట్టు చెప్పారు. ఈ సంద ర్భంగా కేసును ఛేదించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ రోహిణి అభినందించారు.

'నేత్ర' పర్వం

రెండో విడత కంటి వెలుగు ప్రారంభం

- ప్రారంభించిన సీఎంలు, జాతీయ నేతలు
- లబ్దిదారులకు కండ్లద్దాలు పెట్టిన నేతలు



నవతెలంగాణ–ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమ ప్రారంభం నేత్రపర్వంగా సాగింది. తెలంగాణ ముఖ్యమంత్రితో పాటు కేరళ, ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులు పినరయి విజయన్, అరవింద్ కేజ్రీవాల్, భగవంత్ సింగ్‌మాన్‌తో పాటు యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా బుధవారం ఖమ్మంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడి నుంచే కంటి వెలుగుకూ శ్రీకారం చుట్టారు. ధరావత్ బిచ్చమ్మకు కేరళ సీఎం విజయన్ కండ్లద్దాలు పెట్టారు. మందా అన్నపూర్ణ, రామనాథం, కోలం జ్యోతి, వెంకటేశ్వర్లు, షేక్ గౌసియా బేగంకు ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, భగవంత్ సింగ్‌మాన్, కేసీఆర్, నేతలు అఖిలేశ్ యాదవ్, డి.రాజా కంటి అద్దాలను అందజేశారు. కంటి వెలుగు కార్యక్రమం గురించి జాతీయ నేతలకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వివరించారు. రాష్ట్రంలో అంధత్వాన్ని పూర్తి స్థాయిలో నిర్మూలించడంతో పాటు నేత్ర కాంతులు నింపాలనే లక్ష్యంతో ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. లక్షలాది మందికి కంటి పరీక్షలు నిర్వహించి అక్కడికక్కడే మందులు, కండ్లద్దాలు అందజేస్తున్నట్టు చెప్పారు. సమస్య తీవ్రత ఆధారంగా ఆపరేషన్ల నిమిత్తం మరికొందరిని ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్పత్రులకు పంపిస్తున్నారన్నారు. రెండో విడత కార్యక్రమం ప్రారంభం సందర్భంగా రాష్ట్ర వైద్యారోగ్యశాఖ యంత్రాంగం కొత్త కలెక్టరేట్‌లో ఏర్పాట్లు చేసింది. క్షేత్రస్థాయిలో కార్యక్రమ వివరాలు తెలిసేలా శిబిరాలను సిద్ధం చేశారు. రిజిస్ట్రేషన్, ఆన్‌లైన్, కంటి పరీక్షలు, మందులు, కండ్లద్దాల పంపిణీకి సంబంధించిన టేబుల్స్, స్టాల్స్ నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, డీజీపీ అంజనీకుమార్, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రిజ్వీ, కమిషనర్ శ్వేతా మహంతి, సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

సమర్థంగా ప్రవేశ పరీక్షల నిర్వహణ

- త్వరలో సెట్స్ తేదీల వెల్లడి
- కన్వీనర్ల సమావేశంలో ఉన్నత విద్యామండలి నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్



రాష్ట్రంలో ఇంజినీరింగ్ సహా వివిధ వృత్తి విద్యా, ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే వివిధ ప్రవేశ పరీక్షలను పారదర్శకంగా, సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా నిర్వహిస్తామని ఉన్నత విద్యామండలి ప్రకటించింది. బుధవారం హైదరాబాద్‌లో ఉన్నత విద్యామండలి ఛైర్మెన్ ఆర్ లింబాద్రి సెట్ల కన్వీనర్లతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రవేశ పరీక్షలను నిజాయితీగా, విజయవంతంగా నిర్వహించాలని కన్వీనర్లకు సూచించారు. విద్యార్థులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సెట్ల కమిటీలను నియమించి త్వరలోనే సమావేశాలను నిర్వహించి ప్రవేశ పరీక్షల తేదీలు, షెడ్యూల్‌ను విడుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్, ఈసెట్ కన్వీనర్ శ్రీరాం వెంకటేశ్, ఐసెట్ కన్వీనర్ పి వరలక్ష్మి, పీజీఈసెట్ కన్వీనర్ బి రవీంద్రరెడ్డి, లాసెట్ కన్వీనర్ బి విజయలక్ష్మి, ఎడ్‌సెట్ కన్వీనర్ ఎ రామకృష్ణ, పీఈసెట్ కన్వీనర్ రాజేష్‌కుమార్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రఘునందన్ రావు తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

- బీఆర్‌ఎస్ ఏపీ అధ్యక్షులు తోట చంద్రశేఖర్

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారనీ, వాటిని మానుకోవాలని ఆంధ్రప్రదేశ్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. చిల్లర రాజకీయాల కోసమే నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. బీఆర్‌ఎస్ బహిరంగ సభ నుంచి మీడియా దృష్టి మళ్లించేందుకు ఇలాంటి చిల్లర ఎత్తుగడలని పేర్కొన్నారు. రఘునందన్ రావు ఆరోపణల్లో నిజముంటే.. ఆ సర్వే నెంబర్ భూమిలో 90 శాతం ఎమ్మెల్యే తీసుకోవచ్చని తెలిపారు. బీఆర్‌ఎస్ పట్ల అక్కసుతోనే ఇలాంటి పనికి మాలిన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.దేశ రాజకీయాల్లో బీఆర్‌ఎస్ పాత్ర కీలకం కానుందని తెలిపారు. త్వరలో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో కేసీఆర్ భారీ బహిరంగ సభకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

జవాన్‌కు 20ఏండ్ల జైలు శిక్ష

- ప్రేమ జంటలే టార్గెట్
- బెదిరించి లైంగిక దాడులు చేసిన నిందితుడు

నవతెలంగాణ–సిటీబ్యూరో

ఒంటరిగా కనిపించిన ప్రేమ జంటలను, స్నేహితులను టార్గెట్ చేసుకుని, వారిని బెదిరించి యువతులపై లైంగిక దాడి చేసిన జవాన్‌కు స్పెషల్ కోర్టు శిక్ష విధించింది. నిందితుడికి 20 ఏండ్ల జైలు శిక్షతోపాటు రూ.2లక్షల జరిమానాను స్పెషల్‌కోర్టు న్యాయమూర్తి విధించారు. బుధవారం జాయింట్ సీపీ ఘజారావు భూపాల్ తెలిపిన వివరాల ప్రకారం.. బ్రిజేస్ కుమార్ యాదవ్ సింగల్ రెజిమెంటరీ వద్ద జవాన్‌గా విధులు నిర్వహించేవాడు. హైదరాబాద్‌లోని అమ్ముగూడ రైల్వేస్టేషన్, కంటోన్మెంట్‌లోని నిర్మానుష్య ప్రాంతాల్లో ఒంటరిగా కనిపించే ప్రేమ జంటలను, స్నేహితులను(అమ్మాయి, అబ్బాయి) టార్గెట్ చేసేవాడు. వారిపై దాడిచేసేవాడు. యువకున్ని చితకబాది, యువతులపై లైంగిక దాడి చేసేవాడు. ఇదే తరహాలో డిసెంబర్ 21, 2017లో ఓ బాలికపై లైంగిక దాడి చేశాడు. బాధితుల ఫిర్యాదులో నిందితుడిపై కేసు నమోదైంది. బాధితులను భరోసా సెంటర్‌కు తరలించిన పోలీసులు అన్ని వివరాలు సేకరించి.. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. అనంతరం బెయిల్‌పై వచ్చిన నిందితుడు 2018లో మరో బాలికపై లైంగిక దాడికి ఒడిగట్టాడు బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. అన్ని కోణాల్లో విచారించిన పోలీసులు వివరాలను కోర్టుకు సమర్పించారు. సాక్ష్యాలను పరిశీలించిన కోర్టు.. నిందితుడికి 20ఏండ్ల జైలు శిక్షతోపాటు రూ.2లక్షల జరిమానా విధించింది.

జీఎస్ఐలో 14వ అంతర్జాతీయ కోర్సు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

భూ విజ్ఞాన శాస్త్రవేత్తల కోసం భౌగోళిక సమాచార వ్యవస్థపై 14వ అంతర్జాతీయ కోర్సును హైదరాబాద్ లోని భూవైజ్ఞానిక సర్వే శిక్షణా సంస్థ (జీఎస్ఐటీఐ) ప్రారంభించింది. మంగళవారం హైదరాబాద్ లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో హెడ్ మిషన్ 5 డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సీహెచ్.వెంకటేశ్వరరావు, డీడీజీ డాక్టర్ మాథ్యూ జోసెఫ్, కోర్స్ కో ఆర్డినేటర్ డాక్టర్ బిభాస్ సేన్ తదితరులు పాల్గొన్నారు. ఫిబ్రవరి ఒకటి వరకు శిక్షణ కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇచ్చిపుచ్చుకునేందుకు ఉద్దేశించిన ఈ కోర్సులో 10 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారు.

తెలంగాణకు మరో భారీ పెట్టుబడి

- రూ.2,000 కోట్లతో హైపర్ స్కేల్ డేటా సెంటర్ల ఏర్పాటు
- భారతి ఏయిర్ టెల్

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

డేటా స్టోరేజ్, విశ్లేషణలో అత్యాధునిక సాంకేతికత అయిన హైపర్ స్కేల్ డేటా సెంటర్ హైదరాబాద్‌లో ఏర్పాటు కానుంది. తన అనుబంధ సంస్థ అయిన నెక్స్ ట్రా ద్వారా భారతీ ఎయిర్‌టెల్ ఈ డేటా సెంటర్‌ను నెలకొల్పుతుంది. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయల కల్పన కోసం రూ.2,000 కోట్లు పెట్టుబడిగా పెడుతామని ఏయిర్ టెల్ ప్రకటించింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావుతో భారతి ఏయిర్ టెల్ వ్యవస్థాపకులు, ఛైర్మెన్ సునీల్ భారతి మిట్టల్, వైస్ ఛైర్మెన్, ఎండీ రాజన్ భారతీ మిట్టల్ సమావేశం తరువాత ఆ సంస్థ ఈ ప్రకటన చేసింది. 60 మెగావాట్ల సామర్థ్యంతో ఈ హైపర్ స్కేల్ డేటా సెంటర్ రాబోతుంది. డేటా భద్రతలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే ఈ డేటా సెంటర్ రాబోయే ఐదు నుంచి ఏడు సంవత్సరాల కాలంలో పూర్తి స్థాయిలో తన కార్యకలాపాలు కొనసాగించనున్నది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ "ఏయిర్‌టెల్–నెక్స్‌ట్రా తెలంగాణలో పెట్టుబడి పెట్టడం చాలా ఆనందంగా ఉంది. భారతదేశంలో హైపర్ స్కేల్ డేటా సెంటర్‌లకు హైదరాబాద్ హబ్‌గా మారిందనీ, ఎయిర్‌టెల్ తాజా పెట్టుబడితో తాము ఆశిస్తున్న మరిన్ని ఫలితాలు వస్తాయని నమ్ముతున్నాను. ఏయిర్ టెల్, తెలంగాణ మధ్య ఈ సంబంధం ఇలానే కొనసాగాలని ఆశిస్తున్నాను. రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా డిజిటల్ మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఏయిర్ టెల్– నెక్స్ట్రాతో తెలంగాణ ప్రభుత్వం కలిసి పనిచేస్తుంది...."అని తెలిపారు.సునీల్ భారతి మిట్టల్ మాట్లాడుతూ:– "హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోయే హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఇండియాలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ డేటా సెంటర్ ప్రాజెక్ట్‌లలో ఒకటి. తెలంగాణతో కలిసి పని చేయడం సంతోషంగా ఉంది. 2022 మేలో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశాల్లో ప్రారంభమైన డేటా సెంటర్ ఏర్పాటు చర్చలు నెలల వ్యవధిలోనే కార్యరూపం దాల్చడానికి తెలంగాణ ప్రభుత్వం చాలా వేగంగా పని చేసింది. ఇతర రంగాల్లోనూ మా ఉనికి, ముద్రను చాటుకోవడానికి తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం......" అని ప్రకటించారు. ఈ సమావేశంలో ఐటీ,పరిశ్రమలు, వాణిజ్య శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ట్రస్ట్ భవన్‌లో ఎన్టీఆర్ వర్ధంతి

నవతెలంగాణ – హైదరాబాద్


(ఫైల్)

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్థంతి సందర్భంగా లెజండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యక్రమం బుధవారం జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలోనేగాక దేశవ్యాప్తంగా తెలుగువారికి గుర్తింపు తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌దేనని చెప్పారు. ప్రజలకు సేవ చేసేందుకే తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ స్థాపించారని తెలిపారు. తెలంగాణ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ 27వ వర్థంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు. బుధవారం నుంచి 30 రోజులపాటు వివిధ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు జరుగుతాయన్నారు. ఎన్టీఆర్ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఎంతో క్రమశిక్షణ కలిగిన పార్టీ అని బడుగు, బలహీన వర్గాలకు ఎప్పుడూ అండగా ఉంటుందని కాసాని జ్ఞానేశ్వర్ స్పష్టం చేశారు.

మార్చి కల్లా 27 కొత్త శాఖలు

- ఉజ్జీవన్ ఎస్ఎఫ్‌బీ వెల్లడి
- ఏడాదిలో ఆంధ్రాకు విస్తరణ

హైదరాబాద్ : ఈ ఏడాది మార్చి ముగింపు నాటికి కొత్తగా 27 శాఖలను ఏర్పాటు చేయడం ద్వారా.. మొత్తం 625 బ్రాంచీలకు చేరనున్నామని ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఎస్ఎఫ్‌బీ) వెల్లడించింది. ప్రస్తుతం ఈ బ్యాంక్‌కు 598 శాఖలున్నాయి. తెలంగాణలోని తొలి శాఖను మాదాపూర్‌లో ఏర్పాటు చేయగా.. దీన్ని బుధవారం హోంశాఖ మంత్రి మహమూద్ అలీ లాంచనంగా ప్రారంభించారు. ఆ బ్యాంక్ సీఈఓ, ఎండీ ఇట్టిర డవిస్, ఛైర్మెన్ బీఏ ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో నాలుగు శాఖలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్, విజయవాడలో శాఖలను ఏర్పాటు చేయనున్నామన్నారు. ప్రస్తుతం 25 రాష్ట్రాల్లో 71 లక్షల మంది ఖాతాదారులున్నారన్నారు. 17వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారని.. కొత్త శాఖల ఏర్పాటుతో నూతన నియామకాలు చేపట్టనున్నామన్నారు. బ్యాంక్ రుణ పుస్తకం ఏడాదికేడాదితో పోల్చితే 33 శాతం పెరిగి రూ.4,800 కోట్లకు చేరిందన్నారు. త్వరలోనే ట్రాక్టర్, పసిడి రుణాల సౌలభ్యాన్ని అందుబాటులోకి తేనున్నామన్నారు.

ఆయిల్ పామ్ సాగుచేసే రైతులకు మంచి భవిష్యత్

- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ–కొణిజర్ల

తెలంగాణలో ఉన్న భూములు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా ఉన్నాయని, వాటిని సాగు చేసే రైతులకు మంచి భవిష్యత్ ఉంటుందని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో దొడ్డపనేని వెంకటేశ్వరరావు తన 12 ఎకరాల భూమిలో సాగుచేస్తున్న పామాయిల్ పంటను పరిశీలించి అభినందించారు. సీఎం కేసీఆర్ ముందుచూపుతో పామాయిల్ రైతులకు ప్రోత్సాహకాలు అందజేస్తు న్నారని చెప్పారు. ఏడాదికి 22 మిలియన్ టన్నుల నూనె దేశానికి అవసరం కాగా కేవలం ఏడు మిలియన్ టన్నులు మాత్రమే ఉత్పత్తి జరుగుతుందని చెప్పారు. ప్రతియేటా 90 వేల కోట్ల పామాయిల్ దిగుమతి అవుతుందని, పామాయిల్ సాగుతో పాటు నువ్వులు, కుసుమ, వేరుశనగ తదితర నూనె గింజల సాగుకు ప్రోత్సాహకాలు, ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్లులు ఏర్పాటు కోసం 458 ఎకరాల భూసేకరణ కార్య క్రమాన్ని చేపట్టామన్నారు.

అదే విధంగా రాబోయే ఏడాదికి కోటి ఆయిల్ పామ్ మొక్కలు సరఫరా చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

తెలంగాణ హైకోర్టు నియామకాల్లో పారదర్శకత లేదు

- సీజేఐ డివై చంద్రచూడ్ కు తెలంగాణ బార్ అసోసియేషన్ వినతి

న్యూఢిల్లీ . తెలంగాణ హైకోర్టు నియామకాల్లో పారదర్శకత లేదని తెలంగాణ బార్ అసోసియేషన్ విమర్శించింది. ఈ మేరకు బుధవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, ఇతర కొలీజియం సభ్యులను తెలంగాణ బార్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి వినతి అందజేశారు. తెలంగాణ డంపింగ్ యార్డ్ కాదనీ, తెలంగాణ హైకోర్టులో న్యాయమూర్తుల నియామకం కోసం కొలీజియానికి పంపిన పేర్లను రీకాల్ చేయాలని కోరారు. హైకోర్టు బార్ అసోసియేషన్ తీర్మానం చేసిందని తెలిపారు. తెలంగాణ హైకోర్టు బార్ అండ్ అడ్వకేట్ అసోసియేషన్ నేత రఘునాథ్ మాట్లాడుతూ హైకోర్టు న్యాయమూర్తుల నియామకం కోసం ఐదుగురు పేర్లను కొలీజియంకు పంపిందనీ, వారంతా హైకోర్టులో అసలు ప్రాక్టీస్ చేయని వాళ్లని అన్నారు. తెలంగాణ కోసం పోరాటం చేసి, రాష్ట్ర సాధన జరిగినప్పటికీ నియామకాల్లో అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. కొలీజియం నిష్పక్షపాతగా వ్యవహరిస్తోందా? అని ప్రశ్నించారు. నియామకాలలో సామజిక న్యాయం లేదనీ, అగ్ర వర్ణాల నుంచే నియమాకాలు జరుగుతున్నాయని అన్నారు. హైకోర్టు బార్ అసోసియేషన్ ను పరిగణనలోకి తీసుకోవాలని కోరామని తెలిపారు.

నేడు జెఎన్ఏఎఫ్‌ఏయూ నాలుగో స్నాతకోత్సవం

- వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్. కవితా దర్యాణి రావు

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ (జేఎన్ఏఎఫ్ఏయూ) నాలుగో స్నాతకోత్సవం గురువారం ఉదయం 11 గంటల కు మాసాబ్ ట్యాంక్‌లోని యూనివర్సిటీ ప్రాంగణంలో జరగనున్నదని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్ కవితా దర్యాణిరావు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ బీఎస్.మూర్తి పాల్గొంటారని తెలిపారు. వారితో పాటు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, యూనివర్సిటీ ఛాన్సలర్ హోదాలో ఆన్‌లైన్‌లో పాల్గొంటారని చెప్పారు. కాన్వొకేషన్ సందర్భంగా, ఆరు పీహెచ్‌డీలు, 114 బంగారు పతకాలు, ఇతర డిగ్రీలకు 612 పతకాలు ప్రదానం చేస్తారని చెప్పారు. 331 పీజీ డిగ్రీలు,4,456 అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు, మొత్తం 4,793 డిగ్రీలు ఇవ్వనున్నట్టు తెలిపారు. డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ, హానరిస్ కాసా, ఆర్కిటెక్ట్ బృందా సోమయకు, ప్రముఖ ఆర్కిటెక్ట్, కన్సర్వేషన్ స్పెషలిస్ట్ ప్రదానం చేస్తారన్నారు. ఆమె 2004లో ముంబైలోని సెయింట్ థామస్ కేథడ్రల్ పునరుద్ధరణకు యునెస్కో ఆసియా–పసిఫిక్ హెరిటేజ్ అవార్డు గ్రహీతని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా డిజైన్, సేవల కూడలిలో పనిచేస్తున్న "100 గ్లోబల్ పబ్లిక్ ఇంట్రెస్ట్ డిజైన్" వ్యక్తులలో ఒకరిగా ఎంపికైందని గుర్తుచేశారు. 2013లో ఆర్కిటెక్చర్ ఫ్యాకల్టీలో రెండు, ప్లానింగ్ ఫ్యాకల్టీలో నాలుగు డాక్టరేట్లను సాధించారని తెలిపారు. సమావేశంలో జేఎన్ఏఎఫ్ఏయూ ఎవాల్యు యేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్ కుమార్, డైరెక్టర్ అకడమిక్ అండ్ ప్లానింగ్ ప్రొఫెసర్ ఎం వినోద్ గణేష్ పాల్గొన్నారు.

రూ.225 కోట్లతో కర్నూల్‌లో వైద్య సేవలు

- కామినేని హాస్పిటల్స్ వెల్లడి



హైదరాబాద్ : వైద్య సేవల రంగంలో ఉన్న కామినేని హాస్పిటల్స్ తాజాగా కర్నూలులో ఆసుపత్రిని ప్రారంభించింది. జెమ్‌కేర్ కామినేని హాస్పిటల్స్ పేరుతో రూ.150 కోట్లతో 150 పడకలతో దీన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ఈ ఏడాదే రూ.75 కోట్లతో 75 పడకల సామర్థ్యంతో క్యాన్సర్ చికిత్స కేంద్రం సైతం స్థాపించనున్నట్లు ప్రకటించింది. దీంతో ఈ నగరంలో వైద్య సేవల కోసం మొత్తంగా రూ.225 కోట్ల పెట్టుబడులను పెట్టనుంది. మెరుగైన సౌకర్యాలు, మౌలిక సదుపాయాలతో వైద్య సేవలను ఈ కేంద్రం తదుపరి స్థాయికి మారుస్తుందని సంస్థ తెలిపింది. అందుబాటు ధరలో ప్రపంచస్థాయి వైద్య సేవలను అందించడం లక్ష్యంగా ఈ కేంద్రాన్ని నెలకొల్పినట్టు కామినేని హాస్పిటల్స్ తెలిపింది. జెమ్‌కేర్‌లో కార్డియాక్, న్యూరో, అనస్తీషియా, క్రిటికల్ కేర్, జనరల్ మెడిసిన్, మెడికల్, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, ఈఎన్‌టీ, జనరల్, మినిమల్ యాక్సెస్ సర్జరీ, ప్లాస్టిక్, కాస్మెటిక్ సర్జరీ, రెనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్, యూరాలజీ, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీస్ తదితర వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపింది. నాణ్యమైన వైద్య సేవలతో కోట్లాది మందికి చేరువైన కామినేని హాస్పిటల్స్ మొత్తం 3,000లకు పైగా పడకలతో హైదరాబాద్, నార్కట్‌పల్లి, విజయవాడలో ఆస్పత్రులను నిర్వహిస్తోంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్, డెంటల్ కళాశాలలు ఉన్నాయి.